


# దేవుని ప్రేమ నన్ను బలవంతపెట్టుచున్నది.



## హైడి బేకర్

స్వేచ్ఛానువాదం
శ్రీమతి గ్రేస్ విజయ Ts.



Compelled by Love
(Telugu)

Heidi Baker

Translated by:
Mrs. Grace Vijaya Ts

First Edition : 2010

Printed & Published by



# దేవుని ప్రేమ నన్ను తొందర పెడుతున్నది

ఈ పుస్తకము ధన్యతలపై వ్రాయబడింది. ఈ పుస్తకంలో ఐడా బేకర్ స్వరం వినిపిస్తుంది. ఉజ్జీవ జ్వాలలలోని మమతను చూపిస్తుంది. అపొస్తలుల కార్యములు 2 వ పరిశుద్ధాత్మ అనుభవాన్ని చూచి త్రాగినవారని భ్రమపడ్డారు. ఐడా అనుభవం సరిగ్గా అట్లే ఉంటుంది. ఇంగ్లాండులో గణనీయమైన పేరెన్నిక గల విశ్వ విద్యాలయంలో డాక్టరేటు డిగ్రీ పొందిన స్త్రీ. పరిశుద్ధత్మ సహాయంతో ప్రతి చదువరినీ హృదయ పరిశీలన చేసుకొనురీతిగా, సూచికగా లేక ఇతివృత్తము కలిగి గొప్పగా జీవితాల్ని ప్రభావితం చేస్తుంది.

ప్రతి వ్యక్తి క్రీస్తులో మార్పుగల జీవితాన్ని పొందాలంటే ఈ పుస్తకం చదవాలి. ప్రేమను తాకుటకు లోతైన ఒప్పుదల కావాలన్నా ఈ ఐడా భావాలు తప్పక తెలిసి కోవాల్సిందే. ఐడా ఆమె భర్త అనుభవాలన్నీ క్రీస్తు కోరిన అపొస్తలుల చర్యలే. ఈ సాక్ష్యాలు చదవరుల కళ్ళల్లో నీళ్ళు తెప్పిస్తాయి. జీవితాలలో చైతన్యాన్నిస్తాయి. గొప్ప మహిమకు, స్తుతికి కారకులవుతాయి. ఆధ్యాత్మిక విప్లవాన్ని కలిగించి చదవరుల కుటుంబాలకు, సేవకు, ప్రయోగాత్మకంగా క్రీస్తును పరిచయం చేయు కృపనిస్తాయి. అసమానాద్భుత జీవితానుభవాలు ప్రతి విశ్వాసికి గొప్ప స్ఫూర్తి. 2 కొరింథీ 5:14–15 ఐడా మూల వాక్యంగా తీసుకున్న బైబిలు భావము.

> "క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది ఏలాగనగా అందరికొరకు ఒకడు మృతిపొందెను గనుక అందరును మృతి పొందిరనియు, జీవించువారిక మీదట తమకొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగిలేచినవాని కొరకే జీవించుటకు ఆయన అందరి కొరకు మృతి పొందెననియు నిశ్చయించు కొనుచున్నాము"

# విషయసూచిక


కృతజ్ఞతలు ....................................................................5

పరిచయం .....................................................................10

1. ఆత్మ విషయమైన దీనులైనవారు ధన్యులు ...............................14

2. దుఃఖపడువారు ధన్యులు .....................................................28

3. సాత్వికులు ధన్యులు .........................................................36

4. నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు .............................44

5. కనికరము గలవారు ధన్యులు ................................................54

6. హృదయశుద్ధిగలవారు ధన్యులు ...........................................63

7. సమాధానపరచువారు ధన్యులు .............................................77

8. నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు .............................87

ముగింపు ......................................................................100




# కృతజ్ఞతలు

ఐడా భర్త రోలాండ్ గారికి కృతజ్ఞత తెలిపింది. 1980 నుండి భర్తతో కలసి ఈ ప్రేమ యాత్ర కొనసాగించింది. తన బిడ్డలైన ఎలీషా జేమ్స్, క్రిస్టలిన్ జాయ్, తనతోటి పేదపిల్లల పట్ల చూపు ప్రేమకై కృతజ్ఞత కలిగి ఉండేది. శారా ప్రధాన్ అనే ఆత్మీయబిడ్డ ఈ పుస్తక రచనకై సహకరించినందుకు కృతజ్ఞత తెలిపింది. క్రీస్తు విశ్వాసికి నిర్వచనమే శారా. సహకరించిన పాస్టర్లు, పేద బిడ్డలకు ఎంతో కృతజ్ఞతలు తెల్పింది.

ఐడా భర్త రోలాండ్ బెకర్ చైనాలో జన్మించారు. మాటలతో వ్యక్తం చేయలేని హింసలు, క్రైస్తవ సభ్యులు అనుభవాలన్నీ తెలిసి బాల్యంలో చాలా బాధపడేవాడు. వారి తాతగారి రచన 'విసికోన్స్ బియోన్డ్ ది వేయిల్' (ముసుకు మాటున దర్శనాలు) రోలాండ్ గారిని కదిలించాయి. పేదలైన బాలబాలికలు వీధులలో అడుక్కునేవారున్న ప్రాంతంలో అతని బాల్యం గడిచింది. అందరూ నిర్లక్ష్యం చేసే వీరిపట్ల అతని తాతగారి ప్రేమకు పరవశుడయ్యేవాడు. అదే ప్రేమలో వీరి కుటుంబం దయ అనే ఐశ్వర్యాన్ని అనేక అనాధలకు పంచే భాగ్యం లభించిందని దేవుని స్తుతిస్తాడు.

గుండెలోతుల్లో నిజ క్రైస్తవ్యం ఎట్టిది? అనే ప్రశ్నకు జవాబు వెతికే వేళల్లో 1970 లో అతనికి ప్రోత్సాహాన్నిచ్చే ఐడా పరిచయం అపూర్వానుభవం. కాలిఫోర్నియాలో డానా పాయింట్ ఐడాలోనున్న దేవుని ప్రేమ పట్ల ఆకలి, తపన ఆయనను ముచ్చట పడునట్లు చేసింది. ఆమె బాల్యంలో 6 వ తరగతిలో దైవ కార్యాలకు ప్రోత్సాహాన్నిచ్చిన ఆమె ఉపాధ్యాయుని గొప్ప దైవసేవకురాలు రోలాండ్ అమ్మగారే. వేర్వేరు సంస్కృతులలోనున్న అసహాయులకు చేయూతనివ్వాలన్న బలీయమైన వాంఛ ఆమెలో సదా రగిలే జ్వాలగా నిలచేది.

రోలాండ్, ఐడాను ప్రప్రథమంగా చూచినపుడు ఆమెలోని పవిత్రత, ఆదర్శంగా నిలచే స్వచ్ఛమైన తాజా గులాబీ వంటి పిపాప అందం కన్పించింది. ఆమె 16 వ యేట పరలోక దర్శనాన్ని పొంది దైవ సందేశాన్ని అందుకున్నది. ఆసియా, ఇంగ్లాండు, ఆఫ్రికా వెళ్ళి సేవ చేయాలన్న ప్రణాళికను దేవుని నుండి అందుకున్నది. ఆమె తన దృష్టిని వెనుకకు ఎన్నడూ తీసికోలేదు. ప్రతి పరిస్థితిలో

పరిపూర్ణమైన రక్షకుని నమ్మింది, ప్రకటించింది. రోలాండ్ నమ్మిక ధన్యతలకు అర్థమిచ్చింది అతని భార్య ఐడా క్రియాత్మక పరిచర్యయే. ప్రతి విషయానికి ఐడా క్రీస్తును నమ్మింది. దేవుడే నడిపిస్తాడని అవసరాలు తీర్చగలడని ప్రతి అనుభవంలో నమ్మకంతో సాగింది. దేవుని సన్నిధిలో ఆరాధిస్తూ తీయని గొంతెత్తి గంటల తరబడి ప్రార్థించే సమయాల్లో తనను మరిచిపోయినవేళల్లో క్రీస్తు స్వరాన్ని సందేశాన్ని అందుకొనేది ప్రేమకు నోచుకోని అనర్హులపట్ల ఆమె ప్రేమ నదివలె ప్రవహించేది. ఆమె ఎందరినో విమర్శించేవారిని నిరుత్సాహపర్చేవారిని ఉపేక్షిస్తూ సాగిపోయేది.

"దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునైయున్నది" (రోమా 14:17). దేవుని రాజ్యాన్ని వెదకాలి నీతి సమాధనము పరిశుద్ధాత్మ యందు ఆనందంగా భావించి, పసిపిల్లల విశ్వాసంతో భూమిపై పరలోకానందాన్ని అనేకులలో అనుభవానికి తేగల్గింది. ఆమె భర్త ఆమె నుండి ధన్యతల అర్థాన్ని నేర్చుకున్నానని సగర్వంగా సాక్ష్యమిస్తారు. పెండ్లయిన 2 వారాల్లో ఒక్క వైపు ప్రయాణానికి టికెట్లలో 30 డాలర్లతో సేవ ఆరంభించారు. నేటికి 28 సంవత్సరాల తర్వాత భూమిపై ధన్యతలకు పరిపూర్ణ అర్థాన్ని గ్రహించు రీతిగా జీవించారు.

వారిద్దరి జీవితంలో వీరు బోధకులు, ఉపాధ్యాయులుగా సేవ చేయలేదుగానీ దేవునిని ఉపాధ్యాయినిగా నిలిపారు. దీనులై వినయపాత్రలుగా దేవుని ఉద్దేశాల కొరకు వీరిని దేవుడే సిద్ధపరచి నడిపించారు. దేవుని రాజ్యం కొరకు తపించేవారికై ఐడా అనుభవ గాథలు దేవుని పరిపూర్ణత ఆయన జవాబులు విశ్రాంతి, ప్రేమ సన్నిహిత, సాహచర్యం తెలుపుతాయి.

ఇవన్నీ ఈ లోక తాపత్రాయాలన్నిటికి చాలా దూరమే. ఐడా రచనలన్నీ వింత గొప్పకాంతిపుంజమై సమృద్ధిగా కాంతిని విరజిమ్ముటయే. నేటి లోక శ్రమలు ఆ రాజ్య మహిమను పొందుటకు ఆ రాజ్య ప్రభావాన్ని ఈ లోకంలో అనుభవించుటకు ఆ దేవుని హృదాయన్ని, రాజ్యాన్ని వివరంగా అవగాహన చేసికొనే దర్పణాలే. ఐడా రచనానుభవాలు, విలువైన సంపదల నిధి.

మెజాంబిక్ ప్రాంతంలో ఐడా తన భర్త రోలాండ్ కలిసి చేసిన సేవా ఫలితాలు



గననీయమైనవి. వినయము ప్రేమ శక్తి నిలయాలు. వీరి అనుభవాల్ని వినుటకు జనులు తండోపతండాలుగా చేరుట వింతైన అనుభవం. ఏ రీతిగా ఇంత విభిన్న సేవను జయప్రదంగా చేస్తున్న వైనం తెలిసికొనగోరువారు ఎందరో ఉన్నారు. వీరు ప్రయోగాత్మకంగా క్రీస్తు ప్రేమకు ప్రతినిధులుగా ఉన్నారు. అమెరికా స్నేహితులు వీరి సేవ చూడానికి రెండు వారాలు వీరితో కలసి సేవచేయాలని తరలి వెళ్ళారు. వారు ఆ ప్రాంతంలో సేవ ముగించి తిరిగి వచ్చి చేరి దుఃఖంతో కృంగిపోయారు. ఎందుకనగా వారు యేసును దూరం చేసుకున్నామని బాధపడ్డారు. క్రీస్తు ఈ లోకంలో జీవించిన రోజులు వారి అనుభవంలోకి వచ్చాయన్నారు. దేవుని గొప్ప శక్తి గొప్ప పవిత్రతను ఐడా కుటుంబము వెలుగులోనికి తెచ్చారని ప్రముఖ పాస్టర్లు వెల్లడించారు.

## ఐదా క్లుప్త ప్రార్థన

**ప్రియమైన యేసూ, నీ కొరకు మాత్రమే కాదు, దేవుడవైన నీకే అర్పితం. మా జీవితాలు మావి కావు, నీవిచ్చినవే. ప్రతి రోజు కూడా నీ బహుమతియే. యేసుప్రభువా, మహిమ ఘనత అంతయు నీకే. ఈ రచన ఫలితంగా అనేకులు నిన్ను అతి సన్నిహితంగా అనుభవిస్తూ పేదలను ప్రేమించు అనుగ్రహాన్ని ప్రసాదించండి, ఆమెన్.**



## మూల వాక్యము

ఆయన ఆ జనసమూహములను చూచి కొండయెక్కి కూర్చుండగా ఆయన శిష్యులాయన యొద్దకు వచ్చిరి. అప్పుడాయన నోరు తెరచి యీలాగు బోధింపసాగెను :

ఆత్మ విషయమైన దీనులైనవారు ధన్యులు పరలోక రాజ్యము వారిది.

దుఃఖపడువారు ధన్యులు వారు ఓదార్చబడుదురు.

సాత్వికులు ధన్యులు వారు భూలోకమును స్వతంత్రించుకొందురు.

నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు వారు తృప్తిపరచబడుదురు.

కనికరము గలవారు ధన్యులు వారు కనికరము పొందుదురు.

హృదయశుద్ధిగలవారు ధన్యులు వారు దేవుని చూచెదరు.

సమాధానపరచువారు ధన్యులు వారు దేవుని కుమారులనబడుదురు.

నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు పరలోకరాజ్యము వారిది.

నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి''

– మత్తయి 5:1-12

# పరిచయం

ఐడా, ఆమె భర్త రోలాండ్ వారి సేవాకాలంలో మూడు భాగాలలో రెండు భాగాలు మెజాంబిక్ ప్రాంతంలో సేవలో గడుపుచు ఒక భాగము కాలాన్ని వివిధ దేశాలలో ప్రయాణం చేస్తూ గుంపులలో, సంఘాలలో వధువు సంఘాన్ని సిద్ధపర్చుట పరిపాటి. ప్రేమకై, గుర్తింపుకై అలమటిస్తూ తపించే అతిపేదవారి అవసరాలు తీర్చుట, ఆకలి దప్పిక గలవారిని తృప్తి పరచుట. వీరి అనుభవంలో గ్రహించిన సత్యమేమనగా వారంతా అతిపేదలు. తాము పేదవారమని స్పష్టంగా గ్రహించిన వారు. అందుకే సులభంగా వారి జీవితాలను క్రీస్తుకు అర్పించగల్గారు అగ్రదేశాలలో పేదవారుగానున్నను పేదవారని గ్రహించలేరు. జబ్బుగానున్నను చనిపోయే స్థితివరకు గ్రహించరు. అందుకే అట్టివారిని చేరుట క్లిష్టతరము. గతంలో ఒకసారి ఐడా భర్త రోలాండ్‌గారికి రాండీక్లార్క్ అనే ప్రవచనం చెప్పు భక్తునితో పరిచయమయింది. అది ఒక పెద్ద చర్చి ఆవరణము. ఐడా ఆ చర్చిలో వెనుక బెంచిలో కూర్చొని ప్రసంగం వినాలని ఆశించింది. ఆ గొప్ప ప్రసంగీకుడు దహించు అగ్నిని గూర్చి మాట్లాడుతున్నాడు.

దేవుని కొరకు ఆకలి దప్పులు కలిగియుండుట అనే అంశంపై శక్తివంతమైన ప్రసంగం విన్నది. ప్రసంగం పూర్తికాకుండగానే పరుగెత్తి వేదిక చేరి తాను క్రీస్తును అంగీకరించుచున్నట్లు దైవ పిలుపుకు ప్రత్యేక ప్రార్థన కొరకు ముందుకువచ్చింది. ప్రసంగికుడు అడ్డు చెప్పక ఆహ్వానించి, ఆమె తలపై చేతులుంచి ప్రవచించ సాగాడు. "అమ్మా, నీకు మెజాంబిక్ దేశం కావాలా? గ్రుడ్డివారు చూస్తారు. కుంటివారు నడుస్తారు, చెవిటివారు వింటారు, చనిపోయినవారు బ్రతుకుతారు. పేదలు సువార్త వింటారు." వెంటనే ఐడా గట్టిగా అరుస్తూ "ఔనండి" అంది.

బలమైన దేవుని హస్తం ఐడాపై ఉంది. గొప్ప ప్రభావాన్ని అనుభవించింది. పొంగిపొర్లిన ఆత్మాభిషేకంతో సరిగా నడవలేకపోయింది. కొందరు వ్యక్తుల సహాయంలో నడిచింది. ఆ తాకిడి ఆత్మీయానుభవం ఆమెలో నేటికి నిలచి ఉండి నడిపిస్తూంది. కొంతకాలానికి ప్రవక్త చెప్పిన మెజాంబిక్ దేశం వెళ్ళింది. ఆ దేశంలో కొందరి అనాధలతోనున్న హాస్టలు తుపాకీగుండ్ల ప్రభావంలో



కూలిపోయింది. వింత మలేరియా ఆమె భర్తకు, బిడ్డలకు సోకింది. ఐడాకు మూర్ఛరోగం వచ్చింది.

320 మంది బిడ్డలలో వారి కుటుంబము అష్టకష్టాల పాలయ్యారు. ఈ పరిస్థితిలలో దేవుని వాగ్దానం నమ్మింది. గ్రుడ్డివారి కొరకు ప్రార్థించగా ఏ మార్పు జరుగలేదు. అయిననూ విశ్వాసంతో ఒక సంవత్సరం ప్రార్థించింది. దేవుని రాజ్య స్థాపన కుటుంబాల్లో, సంఘాల్లో దేశంలో నెలకొనాలని పట్టుదలతో సేవ చేయసాగింది. ఐడా సేవ చేసే సంఘాలు మట్టితో కట్టబడినవే.

ఒకరోజు ఒక గ్రుడ్డి స్త్రీ ఎదురైంది. ఆమె అడుక్కునే స్త్రీ, పేదరాలు. ఐడా మాత్రం తనపట్ల ప్రవచనం దేవుడు నెరవేర్చగలడని నమ్మింది. రెండు చేతుల్లోకి ఆమెను ఆహ్వానిస్తూ హత్తుకొని మౌనంగా ప్రార్థించింది. గట్టిగా అరుస్తూ ఆ స్త్రీ క్రిందపడింది. ఆ స్త్రీ కండ్లు గమనించగా తెలుపురంగు నుండి బూడిదరంగుగా మారి ఆ తర్వాత మట్టిరంగుకు చేరాయి. అద్భుతం! ఆమె స్పష్టంగా చూడగల్గింది. "మామా ఐడా, ఆమె చూడగల్గుతుంది" అంటూ దగ్గర వ్యక్తులంతా అరిచారు. ఆ తరువాతరోజు దొండు అనే ప్రాంతంలో 8 సం॥ల నుండి గ్రుడ్డితనంతో నున్న స్త్రీ కలిసింది. ఆమె 30 సం॥ల వయస్సు గలది. అదే రీతిగా ఆమెను ఆప్యాయంగా హత్తుకొని క్రీస్తు ప్రేమ ప్రవహించగా మౌనంగా ప్రార్థించింది. గట్టిగా అరుస్తూ, "నీవు నల్లదుస్తులు ధరించావు" అంది. దగ్గరగా నున్న ఊరివారంతా చూచి ఆశ్చర్యపడి "మామా ఐడా చూడగల్గుతుంది" అంటూ అరిచారు. ఎంత గొప్ప అద్భుతములు అని ఆశ్చర్యపడిన ఐడాకు వింతైన అనుభవమేమనగా స్వస్థత పొందిన గుడ్డివారిద్దరి పేర్లు, తన పేరు చెప్పుట గొప్ప ఆశ్చర్యానుభవము.

మూడవరోజు చిమోయో అనే ప్రాంతానికి ఐడా వెళ్ళింది. చాలా పాత భవనమున్న ప్రాంతం చేరింది. నేలపైనున్న గుంటలన్నీ పూడ్చుటకు చాపలు పరిచారు. ఆ పాత స్థలం శిధిలావస్థలో రగ్గులు కప్పు వేదికగా మలిచారు. ఏదో ప్రమాదం ముంచుకొచ్చినట్లు ఐడాకు తోచింది. ఐడా పేదస్థితిలో ఉన్నవారికై సేవచేయాలని నిర్ణయించుకున్నందున ఈ పరిస్థితులేమీ బాధించలేదు. ఆ ప్రాంతంలో వారికి క్రీస్తు ప్రేమ అందించాలి గానీ పాత బిల్డింగులో ఆమెకు పనిలేదు. ప్రసంగం చేస్తున్న ఐడా తన తోటి పాస్టర్ల ముందు ఎవరినైనా గ్రుడ

్డివారిని తెండి అంటూ ఆహ్వానం పలికింది. అడుక్కునే పేద స్త్రీని, బక్కచిక్కిన స్త్రీని నడుస్తూ వేదిక చేరింది. ఐడా వెంటనే 'యేసు నామములో చూడు' అనగానే ఒక గ్రుడ్డి స్త్రీ క్రింద పడిపోయింది. ఐడా అనుభవంలో ఇది మూడవ అద్భుతం. కండ్ల రంగు తెలుపు నుండి బూడిదరంగు, ఆ తర్వాత మట్టిరంగుకు మారింది. వెంటనే చూపు లభించింది.

మూడవసారి 'మామా ఐడా, ఆమె చూడగల్గుతుంది' అనే మాట విన్పించింది. వరుసగా స్వస్థత పొందిన స్త్రీల పేర్లలో ఐడా పేరు ఉండుట చాలా ఆశ్చర్యము. అప్పుడు ఒక జర్మనీ స్నేహితురాలు ఐడాతోనే ఉంది. ఆమె ఆ కలలు నమ్మలేదు ఇదెలా సాధ్యం? ఐడా పేరు ఎందుకుంటుంది? అని ప్రశ్నించగా పుట్టుగ్రుడ్డి స్త్రీ పేరు ఐడా అని ఆ గ్రామస్తులు నొక్కి వక్కాణించారు. అంతలో స్వస్థత పొందిన స్త్రీ 'నా పేరు ఐడై, నేను అడుక్కోనక్కరలేదు. అడవికి వెళ్ళి కట్టెలు కొట్టి బ్రతుకుతాను' అని తెల్పింది.

ప్రసంగం చేయుటకు బదులుగా ఈ అద్భుతమే ప్రసంగాంశంగా మారింది. ఊరంతా కేకలు కేరింతలు ఉత్సాహాలతో క్రీస్తు శక్తితో పుట్టుగ్రుడ్డి చూచుటవల్ల క్రీస్తును విశ్వసించారు. అదే మట్టిలో ఐడా మోకరించి కన్నీటితో ప్రార్థించింది. "దేవా, దీని అర్థమేమి? తెలుపండి. నన్నూ కాథరిన్ కుల్‌మన్ వంటి అద్భుతాలు చేయు స్త్రీగా మార్చునున్నరా?" అని ప్రార్థించింది. దేవుని నుండి జవాబు వచ్చింది. "నీవు గ్రుడ్డి స్త్రీవే." "ప్రభువా నేను మిషనెరీగా ఉన్నాను కదా! నీకే తెలుసు" అంది. అంతేకాదు నీ నామంలో ముగ్గురు గ్రుడ్డివారు చూస్తున్న అద్భుతం పొందాను. నా 16వ యేట నుండి నీకే సేవ చేస్తున్నాను నీవు నన్ను గ్రుడ్డిదాన్న నంటున్నావా ప్రభువా? అంటూ ఐడా చెప్పగానే మూడుసార్లు ఔను అన్నారు. వెంటనే ఐడా తన చేతులతో కండ్లు కప్పుకొని "దేవా, నాకండ్లు తెరవండి" అంటూ మూడుసార్లు అరచి ప్రార్థించింది. వెంటనే ఐడా దర్శనాన్ని చూచింది.

పశ్చిమ దేశాలలో ప్రజల స్థితిని చూచింది. క్రీస్తు సంఘ సంభ్యులంతా బల్ల క్రింద పడిన రొట్టె ముక్కలను ఏరుకొనుట చూచింది. పరలోక విందుకు ఆహ్వానించబడి రుచికర భోజనం తినుటకు బదులు, పాలిపోయి ఆహార లోపంతో నీరసంగా నిలిచిన ప్రజలను చూచింది. వారి శరీరాల పై గొప్ప ఖరీదుగల వస్త్రాలుండుటకు బదులుగా దిగంబరులుగా కన్పించారు.



"దీని అర్థమేమి ప్రభువా?" ఎందరో ఆకలితో బట్టలులేక పేదలుగా బలహీన స్థితిలో నున్నారు. గ్రుడ్డివారిగా నున్నారు. నీవు వారిని ప్రేమించుటలేదా? నేను పరలోకపు మన్నాతో పోషించదలచాను నాకంటిలోనున్న శక్తిని వారికిస్తాను" మనమేస్థితిలో నున్నాము? దేవుడు గ్రుడ్డివారిని, రోగులను, చనిపోవువారిని, కుంటివారిని, అసహాయులను ఏ స్థలంలోనైనా చూపించగలరు. పచారీకొట్లు వద్ద గల పెద్దషాపుల్లో, పోస్టాఫీసుల్లో ఎక్కడైనా ఆకలిగొన్న వారిని పేదవారిని, దేవుని కార్యాలు చూడలేనివారిని దేవుడు చూపిస్తారు. ప్రతి ఒక్కరికీ ఆత్మీయ నేత్రాలిచ్చి వాస్తవాలు చూపిస్తారు. క్రీస్తు చూపిన కరుణ జ్వాలతో వారిని చూడాలని కోరుతున్నారు.

అమెరికా, ఇంగ్లాండు వంటి గొప్ప దేశాలలో ప్రజలు ఆత్మ విషయమై పేదలుగా నున్న వారిని చూడాలని కోరుతున్నారు. దేవుని ప్రేమతో నిన్ను బాగా పోషించి మంచి బట్టలు ధరింపచేసి, దేవుని ప్రేమ కొరకు ఆకలి దప్పులుకలిగి పూర్తిగా దేవుని ప్రేమ కొరకై ఆధారపడునట్లు నిలిపి నీ కండ్లు నీ చుట్టునున్నవారికి క్రొత్త ఆహారము పరలోక భోజనం కావాలని జ్ఞాపకం చేస్తారు.

ఎడారిలో దప్పికలోనున్నవారు చావసిద్ధమైనవారు, వీరికై దేవుని ఆత్మ నిన్ను, నన్ను బలవంతపెట్టి ఆయన ప్రేమలో సేవ చేయునట్లు స్థిరపరుస్తారు.

# ఒకటి

## ఆత్మ విషయమైన దీనులైనవారు ధన్యులు

ప్రార్థన విశ్వాసాన్ని కంటుంది. విశ్వాసము ప్రేమను కంటుంది. ప్రేమ పేదలకు దీనులకు సేవ చేయుటను కంటుంది. ఐడా విశ్వాస సేవాయాత్రలో మెజాంబిక్ ప్రజలు గత యుద్ధం తాలూకు శబ్దాలతో నున్న వాహనాలతో కాలం గడిపేవారు. ఆ ప్రాంతంలో వరదలు, కరువులు, చెప్పశక్యముగాని బాధతో నిండిన ప్రజలు ఉండేవారు. అదే దేవుని సేవకు తగిన ప్రాంతము అని ఐడా, ఆమె భర్త రోలాండ్ ఎంచుకున్నారు. 1995లో వారీప్రాంతం చేరారు. చీకట్లో దేవుని వెలుగు మహిమను చూపాలని వచ్చారు. రోగులకు స్వస్థత, చనిపోయిన వారు సజీవులగుట దురాత్మలను వెళ్ళగొట్టుట ఇవన్నీ పరిశుద్ధాత్మ శక్తిచే సాధ్యమని ప్రవచనాన్ని, వాగ్దానాన్ని, దర్శనాన్ని పొందారు.

డబ్బు సంపాదించే కోరిక వారిలో లేదు. ఎలా జీవించాలి అనే చింతకు మారుగా మా చేతులు దేవుని చేతులుగా మార్చి చేయూతనిచ్చుటకు పేదవారిని ప్రేమతో చూడడానికే వారు సేవార్థం తరలి వచ్చారు. ప్రపంచంలో అన్ని ప్రాంతాలలోకన్నా దీన స్థితిలో బాధితులైన శ్రమలో నున్నవారికి ఎన్నో సంవత్సరాలుగా యుద్ధం తర్వాత అలసిపోయినవారిని, వ్యాధులతో బాధితులుగానే కాక, మానసికంగా ఆశాభావం లేక కృంగిన వారినే వారు చూచారు.

వీరినుండి మాత్రమే దేవుని రాజ్యం ఇలాంటివారిదా! అని వారు గ్రహించారు. దేవుని సన్నిధి వారితో లేనిచో ఆ అపరిచిత ప్రాంతంలో నివసించడం చాలా అసాధ్యమయ్యేది. దీనికంటే గొప్పకార్యాలు మీరు చూస్తారు, చేస్తారన్న వాగ్దానం వారిపట్ల నెరవేరింది. వారిలో క్రీస్తు సదా నివసిస్తున్నాడు. వీరి అనుభవంలో అగ్రదేశాలలో వారికి చెప్పు సందేశం మేమనగా దేవుడు పరిస్థితులను తలక్రిందులు చేయగలరు.

దేవుని ప్రేమ అతి పేదవారిలోను అందరూ తృణీకరించిన వారిలోను అతి వినయముగల వారి మధ్య దేవుని రాజ్యం గ్రహించారు.



ఆత్మ విషయమై దీనులు పేదలు ధన్యులని క్రీస్తు ఎందుకు చెప్పారు? ధనికులు, సంస్కృతిగల వారు వీరిమధ్య అద్భుతాలు అసాధారాణ సంగతులు జరుగుట కష్టతరమని తెలుసును. ఆత్మ విషయమై దీనత అంటే ఏమి? దీనులు పేదవారిని గూర్చి ఆనందించు భావం క్రీస్తులో ఉంది. పేదలకు వారి అవసరతలన్నీ వారికి తెలుసు. వారు ఆకలితోను, అవసరలతతోను, నిరాదరణ లో నుండి ఇతరులపై ఆధారపడడం తప్పనిమార్గం లేనివారు.

### దీనులు దేవునిపై ఆధారపడువారు

ఒకసారి ఐడా 20 సంవత్సరాల వయస్సులో నుండగా దేవుడు పేదలతో కూర్చొమని చెప్పారు. పేదల పూరిండ్లలో నివసిస్తూ వారి కష్టసుఖాలు గ్రహించమని నేర్పించారు. వారితో కలసి వారి స్థితిగతులు గ్రహించిన తర్వాత పేదలకు సేవ చేయుట క్లిష్టమైన పనిగా లేదు. ఆత్మీయంగా వారే ఐడాకు ఆత్మీయ పాఠాలు చెప్పు ఆదర్శ వ్యక్తులుగా మారారు.

ఒక్కొక్కసారి ఏడంతస్తుల ఇళ్ళను లిఫ్టులు లేకుండా ఎక్కవలసి వచ్చేది. పోలీసులు వారి కుమార్తెను వెంటాడేవారు. వ్యభిచార గృహానికి అమ్ముతామని అవమానించేవారు. విదేశీయులను అంగీకరించేవారు కాదు. అట్టి పరిస్థితులలో దేవుడి ముఖాన్ని ఆ పేదవారిలో ప్రతి దినము చూచేవారు.

క్రీస్తు మనకు చాలిన దేవుడు క్రీస్తు చనిపోయి లేచి తండ్రికి వారసులను చేసాడు. స్వహిలి షికాబాబా అనగా తండ్రిని హత్తుకొని యుండుట. ప్రతి బోధలో, శ్రమలో దేవుని ప్రేమను హత్తుకొనుట చాలా అవసరము. క్రీస్తుపై సంపూర్ణంగా ఆధారపడినప్పుడు సమస్తము అయనే చూచుకుంటారు.

### వెనుతిరిగి చూడని ప్రణాళిక

వేరే ప్రణాళికలేమీ లేవు అమెరికాలో నున్నపుడు వేదికను అందంగా అలంకరించుట క్రొత్త పాటలు పాడుట రంగులతో లైట్లు అమర్చుట ఎంతో అనుకూలమైన కుర్చీలతో విలాస జీవితం జీవించేవారు. ఈ ప్రాంతంలో ఇవన్నీ లేవు దేవుని అద్భుత సన్నిదే పెన్నిధి. మెజాంబికన్ మట్టి ఇళ్ళల్లో చర్చిలో దేవుని మాత్రమే ఎత్తి పెట్టి చూపేవారు. కార్పెట్లలో కూర్చొని వారంతా ఆనందంగా

గడపడానికి కాదు. కేవలము దేవుని కలుసుకోవడానికి, స్వస్థత పొందడానికి, దయ్యాలనుండి విడుదల పొందడానికి పాటలు పాడి దేవుని మహిమ పర్చాడానికే. అలా పేదవారంతా చర్చిలోకి ప్రవేశించేవారు. పరిశుద్ధాత్మ శక్తిచే స్వస్థతలు లేనిచో వారు చచ్చినివారితో సమానమే. ఐడా కుటుంబానికి తగిన అవసరాలు దేవుడు చూచుకొనేవారు. అక్కడ పేదలను పోషించడానికి అనుదినము రొట్టెలతో పోషించే దేవుని స్తుతించేవారు. ప్రతి పేద వ్యక్తి దగ్గర వారు ఆగి నిలిచి వారి అవసరాలు కనుగొని ప్రార్థించేవారు.

శారీరక రోగాలు మానసిక వ్యాధులున్నవారిని పరామర్శించి, చనిపోవు స్థితిలోనున్నవారికి సువార్తనందించి తగిన రీతిగా అవసరాలు తీర్చేవారు. ఒక్కొక్కరోజు 10,000 మందికి ఆహారమిచ్చి పోషించు అద్భుతాలు జరిగేవి. కేవలము వరదల ద్వారా ఇళ్ళు కోల్పోయిన వారిని పోషించవలసి వచ్చేది. అన్ని చర్చి ఆవరణాలు అనాథలతో నిండి ఉండేవి.

ఒకరోజు పెంబాలో గ్రాడ్యుయేషన్ పండుగ జరిపారు. వచ్చిన వారందరికీ కోడిమాంసం పెట్టాలని ఆశించారు. పాస్టర్లు, విదేశీ విద్యార్థులు ఆకలితో కడుపునిండా తినాలి, ఆనందించాలని ఎదురుచూడసాగారు. వారంతా వంట గది హాలులోనికి ప్రవేశించారు. అంతా తినేసారు. కాస్త లేటుగా ఐడా లోనికి వచ్చింది. స్థానిక అనాథ పిల్లలు పరుగెత్తుకొని వచ్చి “అమ్మా ఐడా అతిథులుగా వచ్చిన వారు మాంసం కూరంతా తినేసారు. మనకేమీలేదండీ” అని చెప్పారు. వంటవారిద్దరూ తమకొరకై కొంత కూర గిన్నెలో దాచుకొని కాపాలా కాస్తున్నారు.

కొన్నిసార్లు పేదవారు చాలా స్వార్థంగా ప్రవర్తిస్తారు. కొన్నిసార్లు అన్నం లేకపోతే ఆ ప్రాంతపు రొట్టె ఉంటుంది. కాని ఆ రోజు ఐడా రొట్టెలు తీయమని చెప్పి ఆ పనివారు దాచిన కూరను వారినుండి లాక్కుంది. పిల్లలతో పాటు విధవరాళ్ళను కూర్చొనబెట్టి ఆహారం పంచింది. అద్భుతంగా ఆ కూరను ఆశీర్వదించి చివరి వ్యక్తికి కూడా అందేటట్లు దీవించి అద్భుతం చేసారు. పిల్లలంతా ఆనందించడమే కాదు, పనివారంతా అద్భుతానికి ఆశ్చర్యచకితులయ్యారు. పేదలకు దేవుని నమ్మటం ఒక్కొక్కసారి కష్టం విశ్వాసం లోపించే ఉంటుంది.

దయగల దేవుడు నమ్మకంతో ప్రార్థించే ప్రార్థనలను ఆలకించివారి మొర్రలను ఆలకించి ఆకలిని తృప్తిపర్చగలరు. పేద పిల్లల అవసరతను బట్టి



దేవునిపై ఆధారపడడం, వినయముతో మనసులన్నీ ఖాళీచేయుటవల్ల దేవుడు నింపుతాడని ఐడా గ్రహించేది. వారికే సంపదా లేదు. దేవునిపై నమ్మకమే వారి సంపూర్ణ సంపద. అపుడప్పుడు వచ్చే కరెంటుకై స్తుతిస్తూ విదేశీయుల సేవలు గొప్ప ఐశ్వర్యంగా భావించి వారి తలాంతులను బట్టి సంతోషిస్తూ దేవుని స్తుతించే వారు పేదబిడ్డల ఆక్రందన వినుటకు ఒక్కొక్కసారి పవిత్ర హృదయం లేకపోయిన వినగల చెవులను దేవుడిస్తాడు.

ఐడా మాటల్లో “మా హృదయాలు సున్నితంగా మార్చి వారికి ప్రేమతో సహాయం చేయాలనే తపననిస్తారు. పేదలకు వారికి ఎట్టి అవసరమైన తీర్చుటకు సంసిద్ధమైన మనసిచ్చి వారికి ఓదార్పు కల్గించగలిగేది వారిపై దేవుని అపారమైన ప్రేమ.”

## దేవుని ప్రేమ చాలినంతకంటె ఎక్కువ

కొన్నిసార్లు ఆ ప్రాంతానికి వచ్చే విదేశీయులతోపాటు మకువ, మాకొండె అనే ఇద్దరు అందంగా పాటలు పాడి నృత్యం చేస్తూ దేవుని ఆరాధించుట అందరినీ ఆనందపర్చేది.

> “మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును నమ్మనివానికి శిక్ష విధింపబడును. నమ్మినవారివలన ఈ సూచక క్రియలు కనబడును ఏవనగా, నా నామమున దయ్యములు వెళ్ళగొట్టుదురు క్రొత్త భాషలు మాటలాడుదురు, పాములను ఎత్తిపట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగులమీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను” (మార్కు 16:15-18).

ఈ దినాల్లో గొప్ప సేవకుల పరిచర్యలో స్పష్టంగా చూచే అనుభవాలివే. ఈ గొప్ప అనుభవాలు అగ్రదేశాలలో ఎందుకు కన్పించడంలేదు? ఐడా ఆమె భర్త ఉద్దేశంలో మారుమూల ప్రాంతంలో పేద వారిమధ్య సువార్తను విత్తి అవి చెట్లుగా పెరిగి ఫలించి, ఫలాలు పొందువరకు నిలిచి చూడాలని కోరిక కల్గి ఉన్నారు. ఐడా సేవ చేస్తున్న మెజాంబిక్ ప్రాంతంలో వారు రాజైన క్రీస్తు ఆయన

రాజ్యాన్ని పేదవారి మధ్య స్థిరపర్చుట రోజురోజు అభివృద్ధి కల్గుట చూడగలుగుతున్నారు. దానితో పాటుగా అనేక శ్రమ అనుభవాలు చవిచూస్తున్నారు. దేవుని వాగ్ధానాలు స్థిరమైనవి గనుక అన్ని బాధలలో నుండి దేవుడే విడిపించి సంరక్షించి నడిపిస్తున్నారు.

అనేక సాక్ష్యాలు ప్రోత్సాహాన్నిస్తున్నాయి. ఒక స్త్రీ ఆదివారం ఆరాధనా సమయంలో సాక్ష్యం చెప్పింది. మాంత్రికుల వలయంలో దయ్యాలు పట్టిన స్త్రీ అనుభవంతో ఆ దయ్యాలచే ఆమె కుటుంబం భయంకరంగా వ్యాధిగ్రస్తురాలయి నిద్రకు దూరమయ్యింది. చేయి కత్తితో నరికి ఆమె రక్తాన్ని ఆమె త్రాగేదట. ఆమె చర్చికి వచ్చినపుడు దైవప్రేమతో నిండిన ఐడా ఆప్యాయంగా ఆలింగనము చేసికోగా, ఆ స్త్రీ ఆశ్చర్యపడింది. మౌనంగా ఐడా క్రీస్తు నామంలో ప్రార్థించింది. క్రీస్తు ప్రేమను ఐడా కౌగిలిలో అనుభవించింది. ఆ తర్వాత ఒక పాస్టరుగారు ఆమె ఇంటికి వెళ్ళి చేతబడి వస్తువులను కనుగొని మారుమనస్సు పొంది క్రొత్త ఆనందంతో నున్న ఆ స్త్రీ ఇంటి నుండి ఆ చేతబడి వస్తువులను తీసివేసి కాల్చివేసారట. గొప్ప శాంతితో ఆ స్త్రీ దేవుని స్తుతించింది.

మరొక స్త్రీ సాక్ష్యం ఈ రీతిగా తెల్పింది. విపరీతమైన ఉబ్బసము వ్యాధితో 10 సంవత్సరాలుగా బాధపడింది. అది దయ్యం ప్రభావంగా గ్రహించారు. ఆమెను వ్యభిచారిగా ఎంచి ఆమె భర్త విడాకులు యివ్వడానికి పూర్తిగా సిద్ధపడ్డారు. మెజాంబిక్‌లోనుండి దెండా చర్చికి వేంచేసింది. దేవుని ప్రేమ బలవంతం చేయగా ఐడా ఆప్యాయంగా ఆమెను కౌగిలిలోకి తీసికొని మౌనంగా యేసు నామంలో ప్రార్థించింది. తక్షణం ఆమెలో నున్న బలహీనత మాయమయింది. దేవుని ప్రేమ ఆమె గుండెల్ని తాగింది. ఆమె భర్త ఈ మార్పును చూచి ఆశ్చర్యంతో నోరు తెరిచాడు. అతను మాత్రం త్రాగుడు, జోదము, ఇతర వ్యసనాలు వదలలేదు. ఆమె సాక్ష్యాన్ని ఐడా తర్జుమా చేసింది. అనేక చోట్ల ఆమె సాక్ష్యాన్ని విన్పించింది. ఆమె చెప్పిన వివరాలు ఐడాకు చాలా వింతగా తోచాయి.

ఆమె భర్త ఆమెను రోజూ కొట్టి హింసించేవాడట. అతను చనిపోతే ఇక ఈ బాధలు ఉండవని తలచిందట ఒకరోజు దయ్యము బలంతో మూర్ఛవచ్చినట్లు పడిపోయి చనిపోయాడట. తీరా చనిపోయేసరికి ఆమెకు కంగారు వచ్చింది. ఆస్పత్రిలో చనిపోయినట్లు నిరూపించాలని తలంచిందట. ఎందుకో దేవుని ఆత్మ



పనిచేయగా ఆమె తన భర్త కోసం ప్రార్థన చేయాలని నిర్ణయించుకొన్నదట. అంతలో ఒక గంట సమయంలో అకస్మాత్తుగా అతను లేచి కూర్చున్నాడట. అతను ఆనందంగా చర్చికి తిన్నగా చేరాడట.

ఆ రోజే క్రీస్తును రక్షకునిగా స్వీకరించాడట. సంవత్సరాలు తరబడి బాధించిన దయ్యాలన్నీ వదిలిపోయాయట. వాటినిండా నవ్వులతో బ్రతికిన ఆ రోజు మొదలు త్రాగుడు ముట్టలేదని సాక్షమిచ్చాడు. మరొక ఆదివారం రోజు ఉదయాన్నే ఇద్దరు గ్రుడ్డి బిక్షగాళ్ళు ఏదైనా బహుమతిగా ధర్మం దొరుకుతుందని వచ్చారు. ఐడా వెంటనే దేవుని ప్రేరణతో వ్రేళ్ళపై ఉమ్మి ఉంచి ఒకని కళ్ళపై వేసి తన చుట్టూ ఉన్న అనాధ బాలలతో కలసి ప్రార్థించింది. తక్షణమే అతను చూపు పొందాడు.

వెంటనే రెండవ వ్యక్తి ప్రార్థనకై ముందుకు వచ్చాడు. ఇద్దరు పిల్లలు, ఐడా అతనితో నడుస్తూ ఒక శుక్రవారం మధ్యాహ్నవేళ స్వస్థతకై ప్రార్థించారు. ఐడాకు దైవ నడిపింపుతో అతని తలను సూర్యుని వైపు త్రిప్పి వెలుగు కన్పిస్తుందా లేదా అని ప్రశ్నించింది. అతనికేమీ కన్పించలేదు. అతని కండ్లు తెల్లగా నున్నాయి. ఆ తర్వాత ఆదివారం రమ్మని ఐడా చెప్పి పంపింది. అతను తిరిగి వెళ్ళిపోకుండా ఆమె వైపు చూస్తూ నిలిచాడు. వెంటనే వ్రేళ్ళకు ఉమ్మి వ్రాసి కళ్ళపై పూసింది. సమీపంగా నిలిచిన పసిబిడ్డలతో కలసి ప్రార్థించింది. సృజనాత్మక అద్భుతం కావాలని యేసు నామములో విశ్వాసంతో అడిగింది. వెంటనే అతని కళ్ళు తెలుపు నుండి మట్టిరంగులోకి మారి చూపు వచ్చింది. హల్లెలూయా! అత్యానందభరితుడై తక్షణమే బాప్తీస్మం తీసికోవాలని నిర్ణయించుకున్నాడు. గంతులు వేస్తూ చర్చినుండి సముద్ర తీరానికి వెళ్ళాడు. అప్పటికే బారుల్వు బాప్తీస్మమునకై వేచిన దండులోనికి చేరిపోయాడు. ప్రభువులో అద్భుత క్రొత్త జీవితాన్ని ఆరంభించి క్రీస్తుకు మంచి అనుచరుడిగా విశ్వాసిగా గొప్పసాక్షాన్ని అనేకులకు పంచుతూ దేవుని మహిమపర్చుట ఆయన కృపయే.

## స్వాతంత్ర్యం: మాకు అందరూ సమానమే

ఎందుకీ ప్రాంతాలలో దేవుడు అద్భుతాలు చేస్తూ సంఘ సభ్యులలో అభివృద్ధినిస్తున్నారు? ఎందుకనగా ఈ పేదలు వారు ఇతరులపై ఆధారపడతారు.

ఒకరి పట్ల ఒకరు ప్రేమతో మెలుగుతారు, సంఘీభావంతో జీవిస్తారు. బ్రతకడానికి వారు ఇతరులతో పంచుకుంటారు. ఎక్కువగా నున్నవారు త్వరగా దాచుకుంటారు. అయితే నెమ్మదిగా ఇతరులకివ్వగలరు. కొంచెమె సంపద గలవారు అతి త్వరలో దానిని ఇతరులకిస్తారు. వారు ఇతరులకిచ్చింది పూర్తిగా మర్చిపోతారు. క్రీస్తు చెప్పిన మాటలో నెరవేర్పుఉంది. కుడిచేతితో ఇచ్చినది ఎడమచేతికి తెలియరాదు. పేదవారంతా నిజంగా ఆధ్యాత్మికంగా గొప్పవారు. వారి సామాన్య స్వల్ప జీవితంలో ఎవరైనా ఇచ్చినప్పుడు మర్చిపోలేరు. వారు ఇతరులకిచ్చిన సంగతి మర్చిపోతారు.

ఐడా తన అనుభావాల్ని, ఆశయాలను గూర్చి వివరిస్తూ, ఆమె మెజాంబిక్ ప్రాంతంలో సేవచేయు దృక్పథము, ఆ ప్రాంతాన్ని దేశాన్ని రక్షించడానికిగాని గొప్ప కార్యక్రమాలు నిర్వహించడానికి కాదు. ఉజ్జీవాన్ని ఆరంబించే గమ్యం కూడా కాదు ఎన్నో సంఘాలు స్థాపించాలనే కోరిక అసలే కాదు. కేవలము పేదవారి నుండి ప్రేమను గూర్చి నేర్చుకోవాలనే వచ్చానని సవినయముగా తెల్పుతుంది. ఇన్ని సంవత్సరాల సేవ తన ప్రేమను నేర్చుకొనుట ఆరంభించానని తెల్పింది.

ఎంతో ప్రేమను గూర్చి నేర్చుకోవాలనే ఆశతో ఆమె జీవిస్తుంది. అదే ఆమె జీవిత ధ్యేయం! తనలో ఊపిరి ఉన్నంత వరకు తనలో నున్న సమస్తముతో దేవుని ప్రేమించాలనే ఆమె తపన. అట్లే గొప్ప ఆజ్ఞానుసారము నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించాలి అనే రెండవ ఆజ్ఞ. ఇది ధర్మశాస్త్రమిచ్చిన ఆజ్ఞలను తూచ తప్పకుండా పాటించుటలో ఘన విజయాన్ని సాధిస్తుంది. ఆమె సేవ చేయుటకు ఆ ప్రాంతాన్ని చేరలేదు గానీ, సేవ చేయించుకొనుటకు ప్రేమ ఇవ్వడానికి బదులు ప్రేమ పొందుటకే వచ్చింది. ఒక భక్తుని మాటలో పేదవారిని గూర్చి మాట్లాడుట అధునిక జీవితంలో ఒక ఫ్యాషన్‌గా మారింది. దురదృష్టవశాత్తు అది పేదవారితో మాట్లాడడం ఫ్యాషన్ కాదు.

ఐడా కోరిక మేరకు పల్లెటూరిలో పేదవారి గుడిసెల మధ్య జీవించడం. మట్టి ఇండ్లలో మట్టి మనుష్యుల మధ్య జీవనంలో చాలా సాదాసీదా జీవితం ఉంది. రాత్రివేళ పాటలు పాడుతూ నృత్యాలు చేసేవారు. దేవుని ఘనంగా ఆరాధించుట ఐడాకు ఇష్టంగా ఉండేది. ప్లేయర్లు లేవు, కరెంటు లేదు, పూర్తిగా



ఆరాధించడమే ధ్యేయం. ఆ పేదవారి జీవితం ద్వారా పొందగల్గిన విలువలెన్నో ఉన్నాయి అని ఐడా తెల్పారు.

ఐడా తన దర్శనాన్ని ఆమె భర్త రోలాండ్‌కి తెల్పినప్పుడు ఆయన థియాలజీలో డాక్టరేటు విద్య అభ్యసిస్తున్నారు. ఆమె కోరికను మన్నించారు. "రోలాండ్, నేను పేదవారి మధ్య మెజాంబిక్ ప్రాంతంలో ఏమి సదుపాయాలు లేని ప్రాంతంలో వారితోపాటు జీవించాలని ఆశిస్తున్నాననగానే, సరే అన్నాడు. వారికున్న హాంకాంగ్‌లో ఇల్లు అమ్మి ఆ సొమ్ముతో అనాథాశ్రమము ఆరంభించదలచారు. కాని ఆ డబ్బు ఇచ్చేయమని దేవుడు తెల్పారు.

దేవునికి మరొక గొప్ప ప్లాన్ ఉంది. 30 డాలర్లతో ఒక్క వైపు టికెట్ కొనుక్కొని ఇండోనేషియా బయలుదేరారు. 17 సంవత్సరాల తర్వాత మెజాంబిక్ దేశాన్ని రిక్త హస్తాలతో చేరారు. వీధి చివర రోడ్డుపై నివసించే స్థలంలేక డబ్బులేక, తెలిసినవారు లేక ఒంటరిగా ప్రభువు కోసం నిలిచారు. వారికొక పాత ట్రక్ ఉండేది. అది ఆగిపోయి పనిచేస్తుందని "లాజరస్" అనే పేరు పెట్టారు. చనిపోయి బ్రతికిన లాజరస్ వలె ఆగిపోయి తిరిగి పనిచేసేది. ఒక్కొక్కసారి "ప్రభువా నేను థియాలజీలో డాక్టరెటు చదివాను. పిల్లల మధ్య ఎలా పనిచేయాలి?" అని అడిగినప్పుడు "ఇప్పుడు పిల్లల పరిచర్య కావాలి" అన్నారు.

## చిన్నపిల్లలవంటి విశ్వాసం

"ఆ కాలమున శిష్యులు యేసునొద్దకు వచ్చి, పరలోకరాజ్యములో ఎవడు గొప్పవాడని అడుగగా, ఆయన యొక చిన్నబిడ్డను తనయొద్దకు పిలిచి, వారి మధ్యను నిలువబెట్టి యిట్లనెను – మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనేగాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డవలె తన్నుతాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోకరాజములో గొప్పవాడు" (మత్తయి 18:2–4).

క్రీస్తు తన సందేశంలో చిన్న పిల్లలవంటి మంచి హృదయం కలిగి ఉంటే పరలోకం లభిస్తుందని వారిదే పరలోకరాజ్యం అని తెల్పారు. పిల్లల మనస్సు కలిగి ఉండుట వినయముగా ఉండుట, ప్రార్థనలో కృతజ్ఞతతో మెలగుట దేవుని శరీరంలో భాగంగా ఉన్నామని గ్రహించి ఎల్లప్పుడు ప్రార్థించుట అవసరము.

చిన్నారులే పరలోకరాజ్యానికి తాళము చెవులు. పెద్దవారికన్నా చిన్నవారే నమ్మదగినవారు. అక్కడ నాలుగు సంవత్సరాల వయస్సుగల బాలబాలికలు అద్భుతాలు నమ్ముట చూచి పెద్దవారు చాదస్తంగా కొట్టిపారేస్తారు. పేదలు, పిల్లలు నాకు ఆదర్శం అని తెల్పుతారు. ఐడా వేరే ప్రాంతాలకు వెళ్ళి విమానప్రయాణ ంలో సేవచేసి తిరిగి వచ్చేసరికి పేద పసివారు గుంపులుగా విమానాశ్రాయానికి వచ్చి ఐడాని ఆహ్వానించుట ఇతర ప్రయాణీకులకు వింతగా తోచింది.

ఐడా సేవలో తనతోటి పనివారు పిల్లలే స్వస్థతలు జరుగుటకు ఆధారం పిల్లల విశ్వాసమే. కాబో డెల్గాడో ప్రాంతంలో అనేక మంది దేవుని స్వంత రక్షకునిగా స్వీకరించారు. ఒకరోజు ప్రార్థనకు ఒక మిషనరీ చెవిటి పిల్లవాడిని తెచ్చారు. అంతా ప్రార్థించగా తక్షణం వినగల్గాడు. ఆ చెవిటివాడి తల్లి మరి కొందరి చెవిటివారిని ప్రోగుచేసి తెచ్చింది.

దాంతో ఒకామె చెవుడు మూగవల్ల మతిస్థిమితం లేనిది. పిల్లలతో ఐడా కలిసి చేసిన విశ్వాస ప్రార్థన వల్ల వెంటనే స్వస్థత దొరికింది. అపొ.కా. 7వ అధ్యాయంలో వలె ఆ గ్రామమంతా లోకాన్ని తల్లక్రిందులు చేసిన రీతిగా మారారు. ఆ తర్వాత ఆ ప్రాంతంలో సంఘం నిర్మించారు. ఐడా తలంపులో తన తపన క్రీస్తు ప్రేమ గూర్చిన ఆరాటము తగ్గాలంటే ఎక్కువ పసిపిల్లలను చేరదీయడంలోనూ వారి జీవితాలను బట్టి ఆమెకు క్రొత్త ప్రేమ పాఠాలు దేవుడైన తండ్రిని గూర్చి నేర్పిస్తున్నారని పూర్తిగా విశ్వసించింది.

ఐడా అనుభవంలో మరొక వ్యక్తి చిన్నారి పసిపాప లూర్దుకా, మరొక ఇద్దరు పాపలు తటస్థపడ్డారు. ఆ పసిపాప తల్లి చనిపోయింది. ఐడాతోనున్న మిషనరీ సభ్యులు ఆ పాప పాలన చూడడం ఆహ్లాదంగా భావించారు. ఆ పాప ఎంతో ఆకలితో అవసరంతో అమాయకతతో ఆధారపడేరీతిగా ఆమె అమ్మమ్మతో ఐడా నివాసం చేరింది. ఆమెను దేవుడిచ్చిన బహుమతిగా గ్రహించారు. ఆమెను ప్రేమించుటలో, జాగ్రత్త వహించుటలో దేవుడు ఏ రీతిగా ప్రతివారిని ప్రేమిస్తారో వారికి కొంతకాలం మాత్రమే నేర్పించి పరలోకంలోకి పిలిచారు. ఆ దినాలలో ఆ పసిపాప వారికి ప్రేమ పాఠాలు నేర్పింది.

పెంబాలో నున్న శరణాలయానికి ఎందరో పాస్టర్లు, సెమినార్‌కి విద్యార్థులు విచ్చేసేవారు. వారి పేదరికం పాత చిరిగిన బట్టలు చెప్పులు లేని స్థితికన్నా ప్రతి



దినం పరిశుద్ధాత్మతో నిండిన సన్నిధితో ఐశ్వర్యవంతులుగా దేవుని ప్రేమలో ఆనందించురీతి రూపాంతర అనుభవాలు అపురూపాలు. వారి ఆకలి వినయము దేవుని దృష్టిలో నున్నవి. పేద పాస్టర్లు గ్రాడ్యుయేషన్ జరుగు ఆరాధనలో ఐడా వీరు ఆ ప్రాంతంలో అతి పేద వారికి ప్రేమనందించుటకు సాగు ప్రియ యేసుని సైన్యవీరులుగా కన్పించేవారు. వీరు త్యాగం, ప్రేమ తెగింపు ఐడా మనస్సులో నిజమైన ఐశ్వర్యం అనగా ఏమిటో అర్థం కాసాగింది. ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు, పరలోకరాజ్యము వారిదే.

సేవకుల గ్రాడ్యుయేషన్ పండుగ తర్వాత పిల్లలను చర్చిలో ప్రతిష్టచేయు పండుగ, వివాహ కార్యక్రమాలు చేయవలసి వచ్చేది. ఐడా కుటుంబము ప్రత్యేక శ్రద్ధతో జరిపించేవారు. ఆ రాత్రి వారి గృహంలో కొందరి క్రొత్త బిడ్డలను నిద్రపోవుటకు అనుమతించేవారు. వీరే భావిజీవితంలో చీకట్లో వెలుగునిచ్చే దైవ సేవకులుగా మారగలరు.

## పవిత్ర పరిచర్య

శ్రమలయందును ఇబ్బందులయందును ఇరుకులయందును దెబ్బల యందును చెరసాలలలోను అల్లరులలోను ప్రయాసములోను జాగరముల లోను ఉపవాసములలోను మిగులు ఓర్పు గలవారమై, పవిత్రతతోను జ్ఞానముతోను దీర్ఘశాంతముతోను దయతోను పరిశుద్ధాత్మ వలనను నిష్కపటమైన ప్రేమతోను సత్యవాక్యమును చెప్పుటవలనను దేవుని బలము వలనను కుడియెడమల నీతి ఆయుధములను కలిగి, ఘనతా ఘనత వలనను సుకీర్తి దుష్కీర్తులవలనను దేవుని పరిచారకులమై యుండి అన్ని స్థితులలో మమ్మును మేమే మెప్పించుకొనుచున్నాము. మేము మోసగాండ్రమైనట్టుండియు సత్యవంతులము తెలియబడని వారమైన ట్లుండియు బాగుగ తెలియబడినవారము చనిపోవుచున్నవారమై నట్లుండియు ఇదిగో బ్రతుచున్నవారము శిక్షింపబడినవారమైనట్లుండ ియు చంపబడనివారము దుఃఖపడినవారమైనట్లుండియు ఎల్లప్పుడు సంతోషించువారము దరిద్రులమైనట్లుండియు అనేకులకు ఐశ్వర్యము కలిగించువారము ఏమియు లేనివారమైనట్లుండియు సమస్తమును కలిగినవారము" (2 కొరింథీ 6:4-10).

పౌలు తన సేవలో ఎన్ని శ్రమలు అనుభవించాడో వివరించాడు. ఉపవాసాలు, నిరాదరణ, హింస. . . ఇవన్నీ ప్రభువుపట్ల ప్రేమను కనపర్చుటకే. అంథోనియో అనే చిన్న బాలుడు శరీరమంతా వంకరలు తిరిగిన అంగ వైకల్యం గలవాడు. పెంబాలో ఒక వీధికి వ్యానులో శారా అనే సహకారితో విద్యార్థులతో వెళ్ళడం జరిగింది. ఆ రోడ్డు వీధులలో మురికిలో పాకుతూ ఆ కుర్రాడు వీరికి కన్పించాడు. వీరంతా పాటలు పాడుతూ వీధులలో ప్రయాణిస్తున్నారు. అతనికి కాళ్ళులేవు. చేతులే కాళ్ళు. శారా అతనిని ఆపింది. అతనిని అనాధ ఆశ్రమానికి ఆహ్వానించారు. అతనికి ఒక మట్టి ఇల్లు నిర్మించి అతను రోజూ బైబిలు స్కూలుకు చేరునట్లు అవకాశాలను అమర్చారు. ప్రతి దినము కాళ్ళు బదులు చేతులతో ప్రాకుతూ స్కూలుకు వచ్చి చదువు నేర్చుకుంటున్నాడు. పాస్టర్లు అతనికొరకు ప్రార్థించారు. క్రీస్తును నమ్మాడు. శారా వీపుపై మోసుకొని సముద్రతీరానికి చేర్చగా బాప్తీస్మం తీసుకొని నిజమైన క్రీస్తు విశ్వాసిగా మారాడు. నీటి నుండి బయటకు వస్తూ తన అందమైన విశాలమైన నవ్వుతో అందరినీ ఆనందపర్చాడు. చేతులతో నడుస్తూ ఆందరికీ సువార్త చెప్పుటలో ఆనందిస్తున్నాడు.

దేవుడు ప్రేమకొరకు నిన్ను చూస్తున్నాడు. దయ కొరకు దాహం గొంటూ నిన్ను అడుగుచున్నాడు. నమ్మకత్వానికి వస్త్రహీనుడై నీ నుండి ఆశను కోరుతున్నాడు. స్నేహానికి రోగియై బందీగా నిలచి నిన్ను కోరుకుంటున్నాడు. ఆశ్రయానికి ఇల్లు లేనివాడై నీ హృదయాన్ని కోరుకొని నివసింపకోరుచున్నాడు. ఈ అవసరాన్ని తీర్చడానికి నీవు నేను సంసిద్ధమా?

> "మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.... అందుకు వారును - ప్రభువా, మేమెప్పుడు నీవు ఆకలిగొనియుండుటయైనను, దప్పిగొనియుండుటయైనను, పరదేశివైయుండుటయైనను, దిగంబరివై యుండుటయైనను, రోగివైయుండుటయైనను, చెరసాలలో ఉండుట యైనను చూచి, నీకు ఉపచారము చేయలేకపోతిమని ఆయనను అడిగెదరు. అందుకాయన - మిక్కిలి అల్పులైన వీరిలో ఒకనికైనను మీరు ఈలాగు చేయలేదు గనుక నాకు చేయలేదని మీకు నిశ్చయముగా చెప్పుచున్నాను" (మత్తయి 25:40 44-45).



క్రీస్తులో క్రీస్తుద్వారా క్రీస్తుతో క్రీస్తు కొరకు మనము చేసే పరిచర్య ఆయనకు ప్రేమ చూపుటయే. ఆయన సేవలకు అందుబాటులో ఉంటున్నామా? ప్రేమతో మన జీవితాల్ని అంకితము చేయుట శ్రేయస్కరము.

## పేదలు, గొప్పవారు

కేవలము డబ్బు లేనివారు పేదవారా? పూర్తిగా దేవునిశక్తి పై ఆధారపడిన వారు, అసహాయులు, పూర్తిగా సమర్పించుకొన్నవారు హృదయాన్ని పూర్తిగా అంకితమిచ్చిన వారే. ఐడా దృక్పదంలో దేవుని ప్రేమకై సేవకై పూర్తిగా అంకితమైన వారు దేవుని మహిమ పర్చువారు భూదిగంతాలకు సాక్షులుగా ఉన్నారు. ఒక మంచి సేవ చేయు గుంపు, ఒక విద్యార్థి స్వచ్ఛంద సేవ చేయువాడు, స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు సువార్త పంచు సంస్థలు, ప్రతి జాతి భాష విచక్షణ లేకుండా సేవ చేయువారు దేవునికి కావాలి. ఆమెరికాలో హావర్డ్ విశ్వవిద్యాలయం గొప్ప ఉజ్జీవ జ్వాలలను రగిలించిన సంస్థలో ఐడాను విద్యావంతురాల్ని చేసి ఆత్మీయంగా తర్ఫీదునిచ్చి అతి పేదల దగ్గరకు నడిపించి ఆయన ప్రేమను కనపర్చుట అసమాన దైవ సంకల్పం.

గతంలో హావర్డ్ విశ్వవిద్యాలయంలో చాపెల్‌తో నున్నపుడు సరిగ్గా విద్యార్థులను ఆప్యాయంగా హత్తుకొని ప్రార్థనలోనికి నడిపించి వేదికకు రక్షణ పొందినవారిని పిలుపుకు ఆహ్వానించు దినాల్లో సరిగ్గా ఈ పేద ప్రాంతంలో జరిగిన స్వస్థతలు, రక్షణ ఇదే రీతిగా సాగుట ఆశ్చర్యపడేది. ఐడా అనుభవంలో ప్రపంచాలు భాగ్యవంతులుగానున్న ఆమెరికా విద్యార్థులు ఆత్మీయంగా పేదవారే అంటుంది. ఒక విద్యార్థి ఐడాను ఒక కోరిక అడిగాడు, "ఐడా నీవు చెప్పిన దేవుని నా మనస్సుతో అనుభవించాలని ఆశిస్తున్నాను." అందరూ కలిసి ప్రార్థించారు. వెంటనే గట్టిగా అరిచాడు. నేను అనుభవములో యేసును తాకగల్గుచున్నాను... హల్లెలూయా!

ఐడా హర్విడ్ విశ్వవిద్యాలయం మొదలుపెట్టి ఇంగ్లండులో గల మెజాంబిక్ ప్రాంతం వరకు ఎన్నో ఉజ్జీవసభలు నిర్వహిస్తూ రోగులను స్వస్థిపరుస్తూ, అతి పేదవారిని దర్శిస్తూ, అసాధ్యమైన గొప్ప అనుభవాలను క్రీస్తు పరిచర్యలో చవిచూచేది. పెద్ద సుడిగాలివలె పరిశుద్ధాత్మ ఉనికిని అనుభవించేది. ఆ శక్తిని

పొందినవారు క్రిందకు పడి దొర్లేవారు. ఆత్మీయ స్వస్థత, శారీరక స్వస్థత తక్షణమే పొందేవారు. ఎవరూ చేయిపెట్టి తాకకపోయిననూ ఈ అద్భుతాలు జరిగేవి. ఒకసారి సాయంత్రం మీటింగు సమయంలో, ఐడా తన ట్రక్కులో కూర్చుని తిరుగు ప్రయాణం చేయుచుండగా కొందరు బాలురు పరుగెత్తివచ్చి ట్రక్కును ఆపారు.

గ్రుడ్డివాడైన ఒక బాలుడు తమతో ఉన్నాడని, అతనికై ప్రార్థించమని వారు ప్రాధేయపడ్డారు. ఐడా ప్రార్థించిన వెంటనే ఆ బాలుడు చూపుపొందాడు. ఆ యవ్వన బాలురంతా అత్యానంద భరితులయ్యారు. గొప్ప శబ్దంలో అరుపులు కేరింతలతో దేవుని స్తుతించారు. "మాకు తెలుసు, దేవుడు గొప్ప దేవుడు. అద్భుతాలు చేస్తాడు" అంటూ దేవుని ఘనపరిచారు. నమ్మలేని రీతిగా విశ్వాసంలో వారంతా బలపడ్డాడు. విశ్వాస సహితమైన విజ్ఞాపన ప్రార్థనలకు గొప్ప జవాబు ఉంది.

## అందరికీ పిలుపు: ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే

జగత్తు పునాది వేయబడముందే దేవుడు ప్రతి ఒక్కరినీ పిలిచాడు. దేవుడు ప్రతి ఒక్కరి ఆలోచనల, కోరికల మేరకు మనకు విశ్వాస పరిమాణ ం చొప్పున జవాబునిస్తాడు. అవిశ్వాసులు కాక విశ్వాసంతో ఉండాలని దేవుని ఆకాంక్ష. దయ. ప్రేమ కలిగి ఉండాలని దేవుని అభిలాష. లోక సమస్యలతో నలిగి కృంగి యున్నావా? దేవుని గుణలక్షణాలను గ్రహించి అనుకరించడానికి ఆశిస్తున్నావా? యేసు చాలును, ఏ సమయమైనా ఏ స్థితికైనా. మరణం నుండి జీవమిచ్చి అసాధారణ అద్భుతాలను సాధారణ వ్యక్తుల సమక్షంలో చేయుటకు క్రీస్తు సమర్థుడని నమ్మాలి. ప్రతి వ్యక్తిలో సన్నిహితంగా మెలగాలని క్రీస్తు కోరుతున్నాడు.

పెంబా ప్రాంతంలో ప్రపంచంలో అన్ని దేశాలు ప్రాంతాల నుండి మిషనెరీలు నివసిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఐడాతో కలిసి మొజాంబికన్లు కూడా వారితో చేయి కలుపుతారు. ఇటీవల చాలా ప్రోత్సాహకరమైన సమాచారం అందింది. ఒకసారి రేడియో ద్వారా వార్తాలలో ఐరిష్ మిషనెరీ సేవకుల సందేశం ఈ రీతిగా ఉంది, "మేము ఐడా కొనసాగించే సేవతో పోటీ పడలేకపోతున్నాము. పేదలకు ఆహారం ఇస్తున్నారు, చనిపోయినవారు బ్రతుకుతున్నారు, గ్రుడ్డివారు



చూస్తున్నారు, కుంటివారు నడుస్తున్నారు, చెవిటివారు వింటున్నారు. ఈ సేవా యుద్ధంలో ఓడిపోతున్నాం."

వర్షధారవలె, క్రీస్తు ప్రేమ ఐడా సేవలో పొంగిపొర్లుతుంది. సంతోషానందాలు విరజిమ్ముతున్నాయి. పేదలకు, బాధితులకు తగిన గుర్తింపు ఆదరణ పుష్కలంగా లభిస్తుంది. ఆఫ్రికాలో సేవలు ముమ్మరంగా సాగిపోతున్నాయి. నీ పూర్ణ హృదయంతో, ఆత్మతో, మనస్సుతో బలంతో నిస్సాహాయులని ప్రేమించాలి. అందుకై క్రీస్తు మరణాన్ని పొందారు. పేదల అవసరతలు తీర్చాలని" హెచ్చరిస్తున్నారు.

దేవుని మహిమ భూమి అంతా నిండి పోవాలని అది ప్రతి వ్యక్తి కన్నులు చూడాలని ఐడా మనలను ప్రార్థించమని కోరుతుంది (హబక్కూకు 2:14). మనమంతా క్రీస్తు ప్రేమకు లోతైన భక్తితో అతి సన్నిహితులం కావాలని ఆశిస్తుంది. దేవుని హస్తాలకు మన జీవితాలు, ఆశయాలు, పనులు అన్నీ అప్పగించి నిశ్చింతగా జీవించాలని కోరుకుంటుంది. అలా నిశ్చింతగా ప్రార్థించిన వేళల్లో తిరిగి లేచిన సమయాల్లో ఉజ్జీవాన్ని తప్పక చూడగలమని తెలుపుతుంది. క్రీస్తుని ఒక్క చూపు మనలను సంపూర్ణులుగా మార్చగలదు. అంతేకాదు, క్రీస్తు హస్తాలలో సంపూర్ణ భద్రత కలిగినవారమై దేనికీ భయపడము.

# రెండు

## దుఃఖపడువారు ధన్యులు

గొప్పదేశాలలో వ్యక్తుల జీవితాల్లో బాధలు, లోటుపాట్లు వారి హృదయాల్లో వెలితి వల్ల కలుగుతుంది. కానీ పేదవారికి ఆప్యాయంగా చిన్న రొట్టెముక్కలో ఆనందాన్ని పంచుట చాలా సులభం. అందుకే దయకలిగి ఉండుటకు ప్రయాస పడాలి. దేవుని కనికరానికి దయను ప్రతిబింబించే వారిగా నిలవాలి. ముఖంలో ఆ దయగల భావం ప్రకాశించాలి. కళ్ళలో దయ, నవ్వులో కనికరం తొణికిసలాడాలి. దయగల మాటగా పలకరించాలి. మట్టి గృహాల్లో నిరుపేదలు నివసించే చీకటి ప్రాంతాల్లో క్రైస్తవ విశ్వాలమైన మనమే వెలుగై కాంతిని విరజిమ్మాలి. పసిపిల్లలకు, పేదవారికి, బాధితులకు ఒంటరితనంలో దుఃఖించే వారికి ఎల్లపుడూ ఆనందించే చిరునవ్వుతో నీ సహాయసహకారాలు మాత్రమే కాక నీ ప్రేమనందించే హృదయంలో స్థానమియ్యాలి.

మారుమూలల్లో మగ్గిపోయేవారిని, అంటరానివారిని మీ ప్రాంతాలకు అప్యాయంగా ఆహ్వానించాలి. అయితే సమృద్ధి సుఖజీవనాన్ని జీవించే సుఖాలను ఉన్నత వ్యక్తులు వారి స్థానాలను వదులుకోగలరా? ఎవరు పేదవారినుండి పాఠాలు నేర్చుకోవాలని ఆశిస్తారు? క్రీస్తుకొరకు వారి ఆనంద జీవితాన్ని వదలి, దుఃఖాన్ని, బాధను ఆహ్వానించగలరు? ఇదే అనుకూల సమయం. పేదవారికి చేయినందించే సమయం. దుఃఖితులకు ఓదార్పుగా కారుచీకటిలో కాంతిరేఖగా, భిన్న హృదయాలకు ఊరటగా, ఇల్లు లేనివారికి అండగా, మరణచ్ఛాయల్లో ఉన్నవారికి నిరీక్షణగా, వారందరికీ అండగా నిలిచే సమయమిదే. భూదిగంతాలవరకు సాక్షులుగా ఉండండి. యూదయలో, సమరయలో ప్రయాణించి సాక్ష్యమివ్వండి. సువార్త చాటండి. “రండి, రండి, యేసు వద్దకు, రమ్మనుచున్నాడు” అనే నినాదం మారుమ్రోగింది. అతి పేద స్థలాల్లో నివసించువారికి ఈ స్వరం వినిపించాలి. అందరూ గుర్తించలేని మర్చిపోయే అనాథలను పలుకరించి ఆహ్వానించాలి. వివాహ విందు సిద్ధంగా ఉంది. వీధిలోనివారిని పిలువమన్న క్రీస్తు హెచ్చరిక మర్చిపోరాదు. దుఃఖంలో మునిగిపోయినవారిని ఉద్ధరించి తమవలె తండ్రి ఇంటిలో సహవాసానికి వచ్చేందుకు చేయుతనివ్వాలి.



## వారు వస్తారు

“పైరు ముదిరినది, కొడవలి పెట్టి కోయుడి గానుగ నిండియున్నది. తొట్లు పొర్లిపారుచున్నవి” – యోవేలు 3:13

చాలామంది విశ్వాసులు చాలా నిరాశతో ఉంటారు. పంటను చూడలేరు. పాత వ్యక్తులనే చూస్తూ కొంచెం పంటనే చూస్తున్నారు (లూకా 14:15–24). గొప్పవారు వివాహ విందుకు రాలేదు డబ్బుతో ఆనందాలతో ఉన్నారు. ఎన్నో కారణాలు తెలిపారు. గొప్పవారికి సేవచేస్తున్నారు. వారి నుండి తగిన ప్రతిఫలం పొందలేకపోతున్నారు. అందుకే యేసు మనలను మేల్కొలుపుతున్నాడు. మనం వివాహమహోత్సవానికి వెళ్ళుటకు సిద్ధంగా లేము. అది ఇంకా ఖాళీగా ఉంది. అనర్హులకు అర్హతనిచ్చి ఆహ్వానించడానికి మనమే ముందుకు రావాలి. ఎలా ఆహ్వానించాలో నేర్చుకోవాలి. కోత విస్తారంగా ఉంది. సేవా పరిచర్య పట్ల నీ దృక్పదమేమిటి? ప్రభువు సేవకులకై ఎదుకు చూస్తున్నాడు. సేవను ప్రేమించేవారు కావాలి. క్రీస్తు రాకడకై ఆసక్తితో ఎదురుచూస్తూ ప్రేమించి త్వరపడి పని చేయువారు కావాలి. విందుకు మొదటి వరసలో కూర్చోడానికి పరిగెత్తిరాగల వ్యక్తులకై కనిపెడుతున్నాడు.

కోత విస్తారం – పనివారు కొద్దిమంది. నడుము కట్టుకొని దీపాలు వెలుగు చూడగా, సుఖజీవనాన్ని వదులుకొని పరుగెత్తి పేదలను, అంగవైకల్యం గలవారిని, గ్రుడ్డివారు, కుంటివారిని ప్రేమతో ఆహ్వానించాలి. వారికి దేవుని ప్రేమను తెలియజెయ్యాలి, స్వయంగా చూపాలి.

## దుఃఖించువారిని ఆదరించుట

ఐడా క్రైస్తవ అనుభవంలో “నేను ప్రేమకు బందీని. ప్రేమను, నా జీవితాన్ని అంకితం చేసాను. చెప్పశక్యముగాని సంతోషకరమైన అనుభవం. నా జీవిత యాత్రలో ప్రతి అడుగు ఆనందదాయకమే కొందరు పేదలు నా చేతుల్లో చని పోయినపుడు నా చేతుల కౌగిలి నుండి పరలోకంలో దేవుని కౌగిలిలోకి చేరునని నా నమ్మకం. ఈ లోకంలో మనం అందించే ప్రేమకన్నా దేవుడు అందించే ప్రేమ ఎన్నదగినది.” ఒక్కొక్కసారి ఒక వారంలో ఎనిమిదిమంది పసిబాలురు

ఐడా సమక్షంలో చనిపోవుట చూస్తూ అర్థం చేసుకోలేక బాధింపడేది. ఎంతో ప్రేమించిన పసిబిడ్డలు గనుక దేవుని ప్రశ్నించింది "మేమేమి చేశాము? మేమేమి చేయాలి?" "ఐడా, నీవు వారిని ప్రేమించావు నీ కర్తవ్యం ముగిసింది. వారు నా చేతుల్లో ఉన్నారు. నా ప్రేమ అందుకుంటున్నారు. ఆదరణ పొందమ్మా" అంటూ దర్శనంలో చూపించి గొప్ప నెమ్మదినిచ్చారు. ఇక మరణించే మానవులకు క్రీస్తు చేతులుగా, కాళ్ళుగా ఎలా పనిచేయగలం? వారికి ఆదరణ ఎలా ఇవ్వగలం?

దుఃఖించే ప్రజలకు క్రీస్తు ప్రేమను ఎట్లు ప్రదర్శించగలం? క్రీస్తు ప్రదర్శించే దయ, కనికరం ఈ సమాజానికి ఎలా చేరుతుంది? దీనులకు, పేదవారికి ఆశీర్వాదకరంగా ఎలా ఉండగలం? ప్రతి సంస్కృతికి సామాన్యంగా బాధ, శ్రమ తప్పదు. కొరియా నుండి మెజాంబిక్, బ్రిజిన్ నుండి అమెరికా ఈ సమాజానికి ఆదరణ కావాలి. సువార్త సేవకుని పరిచర్యలో వేదికపై ప్రసంగాలు చెప్పడం కాదు. గొప్ప సినిమా ప్రొడ్యూసర్లు వీడియో తీస్తుండగా ఫోజుపెట్టి కాలాన్ని విలాసంగా గడుపుట ఐడా సేవలో కర్తవ్యం కాదు గానీ ప్రతి వ్యక్తిని ప్రేమించుట, ఒక్కరిని వ్యక్తిగతంగా సమయమిచ్చి ప్రేమించుట ప్రతి వ్యక్తికి తగిన సహాయ సహకారాలను అందించుట ఇష్టతతో చేసేది.

"డబ్బులు లేకుండా ప్రేమించగలమా? జవాబు ఔను, చాలా సాధారణ రీతిగా సామాన్యంగా ప్రేమను కనుపర్చుటకు పద్ధతి ఏమనగా రెండు చేతుల్లోకి వ్యక్తిని కౌగలించుకొని వారి కన్నులలోనికి తేరిచూస్తూ, చిరునవ్వు అందించడమే. గొప్పవారికి, పేదవారికి శుభవార్తగా ఎలా ఉండగలవు? ప్రేమకు ప్రతిరూపంగా సువార్త వినికిడితో సంపూర్ణతను సార్థకము చేయుట ఎట్లు? మిషనరీగా దేవుని పిలుపు నీకున్నపుడు, దుఃఖించువారికి ఊరటనిచ్చుటకు పిలుపుగా గ్రహించాలి. భగ్నహృదయులకు ప్రేమనిచ్చు వ్యక్తిగా దేవుడు ప్రేమామయుడై యున్నాడని గ్రహించేంతవరకు నీ ద్వారా ఆ ప్రేమ ప్రవహించాలి. అది దేవుని ఆశయం అని ఐడా భావం.

దేవుడు సూచక క్రియలు మహాత్కార్యాలు చేయాలని కోరుచున్నాడు. ఆ ప్రేమ నీ ద్వారా ప్రత్యక్షపరచబడి అవసరాల్లో ఆదుకోవాలి. ఈ అనుభవం కావాలంటే దేవుని ముఖదర్శనం కావాలి. ఆయన హృదయానికి అతి సన్నిహితంగా ఆనుకొని క్రీస్తు పేదవారిపట్ల ఎట్టి భావాలు కలిగి ఉంటాడో సరిగ్గా అట్లే ఆలోచించునట్లు



నా క్రీస్తు స్వరూపంలోకి ఎదగాలి. ఆయన ఆలోచనలు మనవి కావాలి. ఆయన మార్గాలు మనము ఆదేశించగల పరిపక్వత చెందిన విశ్వాసులుగా జీవించాలి. విచారగ్రస్తురాలైన స్త్రీని ఆదరించుట, దుఃఖంలో స్త్రీని, చనిపోయే స్త్రీని ఆదరించుట తెలుసుకో.

## కంస్టాసియా

ఐడా తను మర్చిపోలేని అనుభవాన్ని తెలిపింది. నాలుగు, లేదా ఐదు సంవత్సరాలు వయస్సుగల పసిబాలిక కంస్టాసియా అతి దారుణంగా అత్యాచారం చేయిబడింది. అది బేకరీ షాపు మెట్లపై జరిగింది. ఆ పసిపాపను చూచిన ఐడా హృదయం ఆక్రందనతో "ప్రభూ, నేను ఈ స్థితి ఎదుర్కోడానికి నన్ను సృజించావా? ఇట్టి స్థితిలోని పాపకు చేయూత నివ్వడానికే నన్ను సేవకు పిలిచావా? ఆ అమాయకమైన పాప కాంస్టాసియా దుఃఖించుట తప్ప వేరే ఏమీ చేయలేదు. ఆ స్థితిలోని వారికి క్రీస్తును ఎలా చూపగలడు?

దుఃఖపడువారు ధన్యులు, వారు ఓదార్చబడుదురు (మత్తయి 5:4). ఐడా ఆ పాపను తన స్వంత బిడ్డగా భావిస్తూ కన్నీటితో కౌగిలిలో బంధించింది. అంత చిన్నపాప ఇంత ఘోర శ్రమను ఎదుర్కొందా? అని దుఃఖించింది. ఈ ఆదరించిన అనుభవంలో ఐడా చెప్పిన మాటలు అర్థవంతమైన సందేశము.

ఆ చిన్నారి 'దుఃఖపడువారు ధన్యులు వారు ఓదార్చబడతారు' అనే మాటకు అర్థం నాకు నేర్పించింది. ఆ దుఃఖపడేవారికి ఎంతటి ఆదరణ, ఆశీర్వాదము, ఆనందము, తృప్తి, భవిష్యత్తు ముందు ఉంటుందికదా అని భావించింది. అయినా ఆ పాపను చూస్తున్నకొద్దీ గుండె బ్రద్దలయ్యే బాధతో విలవిలలాడేది. ఐడా సేవా సంస్థలో చాలా కొద్దిమంది మాత్రమే పనిచేస్తున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్ నుండి మిషనెరీలు ఇద్దరున్నారు. అంతా కలిసి రెండు చేతుల్లోకి తీసికొని ఆదరణ పొందేవరకు పట్టుకొనే ఉండేవారు. రేప్ చేయబడిన పాపకు మాటలు లేవు. అవిరామంగా కన్నీరు ధారలుగా కళ్ళనుండి కారుట బాధకు చిహ్నం అని గ్రహించారు. క్రీస్తు  తెలిపిన ధన్యతలు దేవుని రాజ్యానికి కీలకభావాలని ఇది భూమిపై నెరవేరుట ఐడా ఈ ఓదార్పునిచ్చుట ద్వారా స్పష్టంగా గ్రహించింది. ఓదార్పు ఎలా ఇవ్వాలని పుస్తకాల్లో నేర్చుకోగలిగిందికాదు గానీ అనుభవం వల్లనే పొందలగలము.

## బీట్రిస్

బీట్రిస్ అనే 8 లేక 9 సంవత్సరాల వయస్సుగల బాలిక ఒక చెట్టుక్రింద చనిపోయే స్థితిలో నిరాదరణ స్థితిలో పడిఉంది. తలనిండా పేలతో ఎర్రని కండ్లతో, ఉబ్బిపోయిన కడుపు కలిగి చాలా బలహీన స్థితిలో చావసిద్ధంగా ఉండుట ఐడా చూచింది. ఆ పసివాపను అందరూ వదిలి వెళ్ళిపోగా తలలో పేలు కారుతూ ముఖాన్ని పాకుతున్నాయి. పచ్చిపుండ్లు ముఖంపై బాధకలిగిస్తూ ఉండగా డాక్టర్లు ఆమెను చూచి "లాభంలేదు ఈ పాప చనిపోవుటకు సిద్ధంగా ఉందని" తెలిపారు. ఐడా ఎంతో ఆశతో డాక్టర్ల సహాయం కోరింది. వీరి మాటలు నిరుత్సాహాన్ని కలిగించగా తేరిచూచి ఆ పాప ముఖం పరిశీలిస్తున్నప్పుడు ఐడాకు ఆ పాప కండ్లలో క్రీస్తు కనిపించాడు. వెంటనే రెండు చేతులతో ఆ మురికి పాపను ఆలింగనము చేసుకుంది. బైబిలులో మాట అక్షరసత్యమే "ఈ స్థితిలో వారిని ప్రేమిస్తే నన్ను ప్రేమించినట్లే" క్రీస్తు మాటలకు అర్థం తెలిసింది.

సేవ అంటే అది ఒక సాహసం మాత్రంగా కొందరు తలంచవచ్చు. నీకు అందుబాటులో ఉన్న వ్యక్తులను ప్రేమించడమే. దైవ పరిచర్యా, మిషనరీ సేవ నశించిపోయే ఆత్మల భారం వహించుటకై క్రీస్తు సువాసనను వెదజల్లు పద్ధతి. ఐడా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆరంభదిశలో ఉన్నట్లు భావిస్తుంది. "ఐడా, నీ పని ప్రేమించడమే. ఈ చిన్నవారిని ప్రేమించడం అంటే నీవు నన్ను ప్రేమిస్తునావు" ఆ అసహాయ స్థితిలో అతిమురికి స్థితిలో ఉన్న పాపను ఎత్తుకొన్నపుడు ఆ వాసనతోపాటు పేలు కూడా ఆమెను తాకాయి. కాని దేవుని ప్రేమ ముందు అవి ఎన్నదగినవి కావు.

మిషనరీ సేవ అనగా క్రీస్తు ప్రేమించినట్లు ప్రేమించడమే. అప్పుడే ధన్యతలు అర్థవంతంగా మన జీవితాలు సార్థకమవుతాయి. క్రీస్తు అసలు సిసలైన వ్యక్తిత్వాన్ని ఇతరులకు స్పష్టంగా చూపుడం అదే. మిషనరీలనగా కొండమీద ప్రసంగ సారాంశాన్ని ఇతరులకు క్రియాత్మకంగా తెలియజేయడమే. ఐడా కుమార్తె క్రిస్టరిన్ మొదటిసారిగా బీట్రిస్‌ను చూచినపుడు "అమ్మా ఈ పాప కండ్లలో యేసు కనిపించాడు నా మంచి డ్రస్ ఆమెకిస్తాను" అంది. ఆమెకు మొత్తం మూడు డ్రెస్‌లు మాత్రమే ఉన్నాయి. ఐడా ఎప్పుడూ ఆనందపడే విషయమేమనగా తన



పిల్లలు ఇతరులకు వస్తువుల రూపంలో ప్రేమను పంచుట ద్వారా ఆత్మీయంగా ప్రేమించడం. ఇవ్వడంలో ఆనందం వారికి బాగా తెలుసు. మీలో ఎవరికైనా ఆకలి, దాహం, వస్త్రహీనత, ప్రేమలోపంతో అలమటిస్తుంటే వారిని ప్రేమించుట ప్రథమ కర్తవ్యం. గతంలో రేప్ చేయబడిన కంస్టాసియాకు మాటలు రావు. చనిపోవుట సైగలుగా చూపించి బాప్తీస్మం గూర్చి తెలిపారు. కన్నీరు ఆమెకు హక్కుగా భావిస్తూ సరేనని సైగచేసింది. ఆమె వయస్సు తెలియదు. ఆమెకు ఎవరూ లేరు. యేసు నామంలో ఆమెను పట్టుకొని పచ్చని నీళ్ళలో బాప్తీస్మము ఇవ్వగా ఎంతో ఆనందంతో నీటినుండి లేచింది. అద్భుతంగా మొదటిగా ఆమె ఐడాతో మాట్లాడింది. ఆమె స్వరాన్ని ఐడా వినసాగింది, "అమ్మా ఐడా, నేను క్వయిర్‌లో పాల్గొని పాటలు పాడతాను." అది విన్న ఐడా ఆనందబాష్పాలతో దేవుని స్తుతించిది. ఐడాలో ఉన్న క్రీస్తు ప్రేమ, శక్తిని ఆశ్రయించి వచ్చిన ఎందరో గ్రుడ్డివారు చూపు పొందారు. కుంటివారు నడిచారు, చెవిటివారు వినగలిగారు. ఈసారి మాటలురాని పాప మాట్లాడుట ఐడాకు ఆనందానిచ్చింది.

కొన్నిసార్లు మిషనరీ సేవనగా జన సమూహాలు పోగవుట, అందరి దృష్టిలో గుర్తింపు పొందుట అని తలస్తారు. దేవుని రాజ్యమనగా ఒక పేద బాలిక బాధనుండి విముక్తి పొంది నవ్వగలుగుటయే. ఈ రీతిగా దేశప్రజలు దేవుని పట్ల అత్యధిక ప్రేమ కలిగనవారై యుండుట అత్యవసరము. గతంలో చెట్టుక్రింద చనిపోవడానికి సిద్ధమైన బాలిక, రేప్‌చేయబడి కోలుకున్న బాలిక ఇద్దరూ ఒకరినొకరు ఆదరించుకొనురీతి అభినందనీయం. అదే పునరుత్థాన శక్తి. ఒకరినొకరు2 లెవనెత్తుకొని పునరుజ్జీవాన్ని పొందుటయే. చాలాకాలం తర్వాత ఆ అమ్మాయికి వివాహమైయింది. ఒక బిడ్డతల్లి అయింది. పసిపాప పాలకోసం ప్రార్థిస్తే ఆమె అద్భుతంగా పొందింది. 14 సంవత్సరాల తర్వాత ఐడా రేప్ చేయబడిన బాలికను పెద్దయిన తర్వాత ఒక వివాహంలో కలుసుకొన్నపుడు కౌగలించుకొని మౌనంగా దుఃఖించారు. ఆ తర్వాత ఆనందించారు.

## బాధ: అందరికీ తప్పని స్థితి

గొప్ప దేశాలలో శ్రమపడుట అంటే ఒంటరితనం అనుభవించుట,

మానసికంగా బాధపడుట. ఎట్లనగా, ఉబ్బిపోయిన కడుపు, ఆకలితో బాధపడుట, వ్యాధి గ్రస్తులగుటతో సమానమని ఐడా భావిస్తుంది. క్రీస్తు అవయవాలుగా ఉండాలంటే ఇతరుల అవసరాల్లో పాల్గొనుట అవసరము. బాహ్యంగా, అంతరంగికంగా వారిలో విలీనం కావాలి. అగ్ర దేశాలలో డబ్బు కాగితాలు కాదు డబ్బుకన్నా విలువైన ప్రేమ లోపం ప్రేమించుటకు ప్రేమించబడుటకు సమయం, కనికరం లోపించడమే.

ఆఫ్రికాలో మెజాంబిక్ మారుమూల ప్రాంతంలో అనాధను ప్రేమించాలంటే చాలా ప్రేమ కావాలి, ఇల్లు కావాలి, దయ కావాలి, పడక కావాలి. కోక్, కోడి మాంసం విందుకు అవసరమే. అమెరికాలో ఒక అనాధను ఆదరించాలంటే ఎంతో ప్రేమ, దయ, సమయము, ఏకాగ్రత గల ప్రేమ ఇవన్నీ సహజంగా విలువైన సేవచేయుట అత్యవసరము.

ప్రపంచమంతా బాధలతో నిండి ఉన్నది. మన బాధలన్నీ క్రీస్తును పోలి జీవించుటకు ఉపయోగపడాలి. ప్రతి అనుభవాలను దేవునికి అనుకూలంగా, మంచిగా మార్చుకొనుటకు క్రీస్తు మనకు సహాయం చేస్తాడు. మనకు దాహము, ఆకలి, బాధ, ఒంటరితనము అనుభవంలోకి వచ్చినపుడు ఇతరుల అవసరాలను గుర్తించగలము. ఏ పరిస్థితి అయినా ప్రభువు మంచిగా మార్చగల సమర్థుడు అని నమ్మాలి.

“కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు
స్తుతింపబడునుగాక. దేవుడు మమ్మును ఏ ఆదరణతో ఆదరించుచున్నాడో,
ఆ ఆదరణతో ఎట్టి శ్రమలలో ఉన్నవారినైనను ఆదరించుటకు శక్తి
గలవారగునట్లు, ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును ఆదరించుచున్నాడు”
(2 కొరింథీ 1:3-4).

క్రీస్తు శ్రమలో ఉన్న వారిని ఆదరించగలడని పౌలు గ్రహించాడు. చెట్ల క్రింద చనిపోవుటకు సిద్ధమయిన పాప బీట్రిస్ ఐడా ద్వారా రక్షింపబడి నేడు యవ్వనంలో వివాహానికి సిద్ధపడింది. తనకు ప్రియమైన వారందరిమధ్య అందమైన దుస్తులతో ఠీవిగా వేదికమీద నిలిచింది. తన స్నేహితురాలు చిన్నతనంలో రేప్



చేయబడిన కాస్టాసియా కూడా ఉంది. భర్త తోడుగా ఉన్నాడు. క్రీస్తు ఆహ్వానించిన అనర్హులందరికీ ఆ రోజు విందు ఏర్పాటు చేశారు.

ఇదే నిజమైన సువార్త. ఈ బిడ్డలకు ఆశీర్వాదం అనగా దుఃఖం నుండి ఆదరణ పొందు సోపానాలు తెలుసు. క్రీస్తు చేసిన ప్రసంగంలో ‘దుఃఖపడు వారు ధన్యులు వారు ఓదార్పు పొందుతారు’ అనే మాట నెరవేర్పు అక్షరాలా చూడగలము. ఆ పేదవారికి క్రీస్తు అందించిన ప్రేమనంతటినీ తాము సమీపస్తులందరికీ ఎలా అందించాలో తెలుసు. మిషనరీ అనగా పంపబడిన వ్యక్తి అని అర్థం. అది దేవాలయ ప్రాంతంలో పరిచర్యగానీ, వీధిలో పరిచర్యగానీ ఏదైనా అది దేవునికొరకు చేయుసేవ.

# మూడు

## సాత్వికులు ధన్యులు

పేదవారు ఆకలితో చనిపోతున్నారు. ఆకలితో కొందరు అలమటిస్తున్నారు. చలిలో బట్టలు లేక బాధపడుతున్నారు. ఇవన్నీ జరుగుతున్నాయి. ఎందుకనగా క్రీస్తును వారిలో గుర్తించలేకపోవుట వలననే. క్రీస్తు ఉద్వేగాలను గ్రహించగలిగిన వారమైతే వారిని కనుగొనగలము. ఎవరైతే అనాథలకు సహాయం చేయాలనే తపనతో అసహాయులుగా ఉండి ఏదో చెయ్యాలి అని తపించేవారికి దేవుని కృప ఉంటుంది. దేవుడు వారిని వాడుకుంటాడు. రోజుకు 24 గంటలు కాక ఇంకా ఎక్కువ కాలమున్ననూ అదంతా అవసరంలోని వారికి సహాయం చేయాలని తపించే మదర్ థెరిస్సాలాంటి వారున్నారుకదా!

ఒక్కొక్కసారి ఐడా సహసేవకురాలు శారా ప్రార్థిస్తూ "ప్రభువా, ఐడాను చిన్న బ్రెష్‌గా నీ చేతిలో ఉంచి అందమైన చిత్రంగా తన జీవితంను చిత్రించండి" అని ప్రార్థించేది. లోకాన్ని తల్లక్రిందులు చేయగల వ్యక్తులు తల్లిక్రిందులుగల ప్రపంచాన్ని సరిచేసి చూపగలరు. దేవుని స్వరం వారికుంది మీరంతా ఇంకా తగ్గి ఉండాలి.

### గొప్పతనమంతా సాత్వీకంలోనే ఉంది

ఐడాతో కలిసి పనిచేసే పాస్టర్లలో కొందరు జింపుటో చర్చిలో కలిసి సేవ చేసారు. ఆ రోజుల్లో పాస్టరు జోష్ కొన్ని వేల సంఘాలకు అధినేతగా ఉన్నారు. గతంలో ఒకసారి ముఖాన్ని నేలకు వంచి ఐడా చూస్తుండగా ఆ చర్చి ముందు జోష్ ఏడుస్తూ కనిపించాడు. పరిశుద్ధ సీమోను దృక్పధంలో కన్నీరు పరిశుద్ధాత్మ ఉనికికి గుర్తు. ఆయన కన్నీటి ప్రవాహంలో నేలంతా తడిచిపోసాగింది. ఐడా వ్యగ్గా అడిగింది "అయ్యా, మీరు ఎందుకని ఎక్కువగా ఏడ్చారు?" "నేను ఆనందంతో మైమరచిపోయాను దేవుని సన్నిధి నన్ను తాకింది. నా దగ్గర ఉన్నదంతా ఇచ్చేయమని దేవుడు నాతో మాట్లాడాడు" అని తెలిపాడు. ఐడాకు చాలా ఆశ్చర్యం



కలిగింది.

"మీదగ్గర ఏముందని? మీరు ఒక పేదయింటిలో నివసిస్తున్నారే" రాత్రిపూట ఎలుకలు పరుగెత్తుట, చివరకు మీ కాళ్లు మీ భార్య కాళ్ళు ఎలుకలు కొరకుట మీకు తెలుసు." ఐడా మాత్రం వారు ఎప్పుడూ వారి పేదరికాన్ని గూర్చి విసుక్కున్న మాట వినలేదు. అంత దీనస్థితిలో సేవచేసిన ఆ భక్తుడు నేడు అంతర్జాతీయంగా ఐరిష్ మిషనరీగా కొందరి ప్రముఖులతో గణనీయమైన సేవ అందిస్తున్నారు. దేవునికే స్తుతి మహిమ.

ఆ రోజుల్లో పాస్టరుగారు ఏడ్చిన సంఘటన తర్వాత మూడు రోజుల్లో తనకున్న కొద్ది వస్తువులన్నీ తనకన్నా పేదవారికి ఇచ్చేశారట. అతి వినయమైన, సాత్వీకమైన మనస్సుతో క్రీస్తు మాటను పాటించారు. ఆ రోజుల్లో ఆస్ట్రేలియా నుండి ఒక బృందము సేవార్థమై వచ్చింది. వారు జోష్‌గారి సాత్వీకమైన సేవను కళ్ళారా చూశారు. ఎన్నో మైళ్ళు కాలినడకన నడుస్తూ ప్రతి రోజూ పేదల మధ్య సేవచేసేవారు. వీరి దీన స్థితిచూచి "మీకొక ఇల్లు కట్టించదలచామని" వాగ్దాన మిచ్చారు. వెంటనే ఎందరో దిక్కులేనివారిని చేరదీసి పేదవారికి తండ్రిగా నిలిచి ఆ ఇంటిలోనే పోషించాడు. పరలోకంలో నిధులకై ప్రయాసపడువారికి భూలోకంలో బాధ్యతలనిస్తారు. మరొక పాస్టరుగారు నీటి బావిని నిర్మించారు.

ఈ అనుభవాలన్నీ పాస్టరు జోష్ తన తల్లికి తెలియజేసారు. అతని తల్లి గొప్ప విశ్వాసి. పసితనంలో ఆ తల్లి కన్నీటి ప్రవాహంలో కొట్టుకొనివచ్చిన భక్తుడు గనుక ఆమె కోరిక ఏదనగా గొప్ప ఉజ్జీవం వచ్చునట్లు తన కుమారుడు సేవచేయాలి. మంచి బిడ్డను భార్యగా పొందాలి. చివరకు ఆ తల్లి జోష్, లిండాతో వివాహం జరిగినప్పుడు ఎంతో ఆనందిస్తూ తెలిపిన మాట "ఇక నేను పరలోకము ఆనందంగా చేరుకోగలను. నా కోరిక క్రీస్తు తీర్చాడు" అని ఆనందంగా తెలిపిన తర్వాత సరిగ్గా ఒక వారం రోజుల్లో ఆమె కోరినట్లు ప్రభువునందు నిద్రించింది.

### పాపా సర్‌ప్రైసా

ఐడా సేవలో ప్రముఖ వ్యక్తిగా మరొక దీన మనస్సుగల వినయమనస్కుడు పాపా సర్‌ప్రైసా. ఇతడు మంచి భక్తుడు. ఎల్లపుడు ఎంతో సంతోషంగా నవ్వుతూ

కనిపిస్తాడు. అతని సేవలో గొప్ప సూచక క్రియలు, చివరకు చనిపోయినవారు తిరిగి బ్రతుకుట చూచాడు. అతని సేవలో గర్వం కనిపించదు. ఒకరోజు కారులో ప్రయాణం చేయుచుండగా కారు చెడిపోయింది. ఆ తర్వాత వర్షంలో 8 గంటలు నడిచివెళ్ళాడు ఆ పాడైన టైరు మోస్తూ పాటలు పాడుతూ, క్రీస్తును స్తుతించేవాడు. ఒక ఊరు చేరగానే దేవునికి స్తోత్రం! మీతో చేరినందుకై ఆనందిస్తున్నానన్నాడు. ఈ అనుభవం తర్వాత దేవుడే క్రొత్త కారు బహుమతిగా ఇచ్చాడు. అతనికి ఇహలోక సంపదకన్నా పరలోక సంపద అధికంగా ఉంది.

ఒకసారి వీరిలో ఒక ధనికుడైన అతిథి ఉన్నాడు. ఎప్పుడూ ఖరీదైన హోటల్లో నివసించేవాడు, వీరంతా సేవలో ఒక పల్లెటూరిలో ఆఫ్రికాలో సేవలో ఉండగా ఆరుబయట పండుకోవలసి వచ్చింది.

అయ్యా, తమరెప్పుడూ వేరే ప్రాంతంలో "హాలిడే ఇన్"లో ఉండేవారు. మేమెప్పుడూ హాలిడే అవుట్‌లో ఉంటాము. మీరు ఫైవ్ స్టార్ హోటల్‌లో ఉంటే, మేము మిలియన్ స్టార్ హోటల్ నివసిస్తాము" అని సరదాగా అన్నాడు. ఏ స్థితిలో ఉన్నా ఆనందంగా ఉండుట క్రీస్తు అనుచరుల ఆధిక్యత. 'సాత్వీకులు ధన్యులు, వారు భూమిని స్వతంత్రించుకుంటారు.' దేవుని హృదయానుసారంగా క్రీస్తుకు దగ్గరగా జీవించుటయే ఐశ్వర్యము.

"నన్ను అడుగుము జనములను నీకు స్వాస్థ్యముగాను
భూమిని దిగంతములవరకు సొత్తుగాను ఇచ్చెను." – కీర్తన 2:8

భూమిని హక్కుగా ఇచ్చుట అంటే భూలోక సంపదా? క్రీస్తు దృష్టిలో కొత్త భూమి, స్నేహితులు, కుటుంబము, పిల్లలు అదే గొప్ప ఆస్తి సంపదలు, ఐశ్వర్యము ఐడా దృష్టిలో మెజాంమ్‌బికన్ ప్రాంతాన్ని ఆమె కుటుంబానికి స్వాస్థ్యముగా ఇచ్చారని దేవుని స్తుతించింది.

## మకువా పెండ్లి కుమార్తె

మకువా జాతిప్రజలు ఐడా సేవచేసే ప్రాంతంలో నివసిస్తారు. వీరు కోబో డెల్‌గాడో అనే స్థలములో ఉంటారు. సహారా ఆఫ్రికాలో అతి మూలగా అందుబాటులో లేని ప్రాంతాలు. ఐడాకు ప్రభువు సూచనగా తెలిపారు. దక్షిణ



ప్రాంతంనుండి ఉత్తరంగా తరలి సేవ చేయడానికి వెళ్ళాలని సూచించగానే ఐడా చాలా దుఃఖపడింది. కానీ ఆ ప్రాంతం చేరుటకు 50 మంది అనాథలతో క్రొత్త ప్రాంతం చేరారు. దేవుని రాజ్యానికి వధువు సంఘం మకువా జాతి వారని క్రీస్తు స్పష్టంగా తెలిపారు.

ఐడా అనాద బిడ్డలతో ఆరంభించిన సేవ గణనీయమైన ఫలితాలతో ఆనందాన్ని ఇచ్చింది. వీరి సంగీతాలు సువార్త ఆ చీకటి రాజ్యంలో సైతాను శక్తులను పారద్రోలింది. కొత్త అద్భుతాలు చవిచూచారు. నేడు కొన్ని వందల సంఘాలు స్థాపించారు. ఎన్నో వేలమంది విశ్వాసులు చేరారు. సాత్వీకుల మధ్య దేవుని ప్రేమ ఘనంగా ప్రబలింది. ఇదే ప్రభువు ఐడాకిచ్చిన వాగ్దానము – "జనములను నీకు స్వాస్థ్యముగా ఇస్తాను."

ఎందరో ఈ గొప్ప చైతన్యాన్ని గుర్తించి "దీనికేదైనా ఆధునిక పద్ధతులు అవలంబిస్తారా? అని ప్రశ్నించేవారు. 'మాకేమీ ప్రణాళికలు లేవు. ప్రభువు పరిశుద్ధాత్మ నడిపింపు మాత్రమే గొప్ప కార్యాలు చేయిస్తుంది' అంటూ ఐడా వినయంగా సాక్ష్యమిస్తుంది. ఐడా తెలిపిన సత్యమేమనగా మేము చేస్తున్న కార్యక్రమాలన్నీ ఆపేస్తాము. ప్రేమగా పేదలమధ్య కూర్చుంటాము. వారిని ఎలా ప్రేమించాలో నేర్చుకుంటాము. సంఘాలు స్థాపించాలనే పేరాశ వారికేనాడూ లేదు. ఐడా ఆమె భర్త రోలాండ్ మురికి వీధుల్లో అసహ్యంగా కనిపించే పేదలను గుండెలకు హత్తుకొని దేవుని రాజ్యం ఈ పేదవారిదేనని గుర్తించటము వలన గ్రుడ్డివారు చూశారు, చెవిటివారు వినగలిగారు, కుంటివారు నడిచారు. కొందరి పేదపాస్టర్ల పరిచర్యలో చనిపోయినవారిని సహితం ముట్టగా వారు సజీవులయ్యారు.

కనీసం ఐడా పనిచేసిన ప్రాంతంలో 100 మందికిపైగా చనిపోయినవారు బ్రతికారు. సమాధిపెట్టెలో వారిని వీరి ముందుంచేవారు. పసిపాపలు చనిపోగా ప్రార్థించిన వెంటనే సజీవులయ్యారు. ఈ అనుభవాలు ప్రజలలో క్రీస్తు పట్ల విశ్వాసాన్ని పెంచుటను బట్టి అనేకులు సంఘంలో చేరేవారు, ప్రప్రథమంగా 15 మంది క్రీస్తును నమ్మారు. ఆఫ్రికా మొదలు యెరూషలేము వరకు సంఘాలు స్థాపించాలనే ఆశయంతో ఐడా బృందం సేవలందిస్తుంది. సముద్రాన్ని నీరు

ముంచునట్లు దేవుని మహిమ ఆ ప్రాంతాన్ని కమ్మునట్లు దేవుని పరిశుద్ధాత్మకు పూర్తిగా వినయంతో లోబడుచున్నామని ఐడా సాక్షమిస్తుంది.

## నదీజలాలు దిగువ ప్రాంతాన్ని చేరతాయి

రాజుల హృదయము దేవుని చేతిలో ఉంటుంది. ఎందరో ఐడాకు బహుమతిగా బంగారు ఉంగరాలు ఇచ్చేవారు. కుష్టువారు చేతులు వంకర్లతో ఉన్న పేదవారు వివాహం చేసికొనే సమయంలో ఈ ఉంగరాలను వారికి వివాహ బహుమతిగా అందించేది. ఎందుకంటే ఈ పేదవారే తల్లక్రిందులు చేయగల దేవుని రాజ్య వారసులని ఐడాకు తెలుసు. క్రీస్తు ఐడాకు బోధించిన గొప్ప సత్యము ఒక్కటే "ప్రభువా నా హృదయాన్ని మరింత విశాలం చేయి."

ఒకరోజు దేవుడు ఐడాకు దర్శనాన్ని చూపాడు. ఎత్తైన పర్వత స్థలాలు, లోతైన స్థలంలో నదీ ప్రవాహం చేరు స్థలములు నీవు చూడాలి. "గర్విష్టులను పడగొట్టి దీనులను సింహాసనాసీనులను చేస్తాను" (1 పేతురు 5:5). గొప్పవారిని గర్విష్టులను పడగొట్టి పేదవారిని, వినయముగల వారిని పైకెక్కించువాడు దేవుడే (లూకా 1:52). దీనంగా వినయంగా ఉన్నప్పుడే ఫలబరిత సేవ అవుతుంది.

నీటి ఓరన నాటబడిన చెట్టు పన్నెండు కాపులు కాస్తుంది. ఏడాది పొడవునా ఫలాలుంటాయి (యెహెజ్కేలు 47). నిజసేవకుల సేవా ఫలితాలు ఇట్లే ఫలిస్తాయి. దేవుని సన్నిధి అనే నీటికాపుదల నిరంతం ఉంటుంది. అసాధారణ అద్భుతాలు ఫలముగా దేవుడు అందిస్తారు. ప్రప్రథమంగా రాండీగారు ప్రార్థించగా ఐడా ఆత్మతో నింపబడుట, ప్రవచనంగా సేవ చూపుట ఆ రోజు వంచిన తల నేటివరకు తగ్గించుకొన్న స్థితిలో క్రీస్తు బలిష్టమైన రెక్కల నీడలో దీన మనస్కురాలై మనుష్యుల దృష్టికి దూరంగా నమ్మకంగా సేవ చేస్తుంది. వేలమంది మధ్య వేదికపై ప్రసంగాలు చేయుట ఆమె పనికాదు, క్రీస్తును అనుసరించుట అనగా తలవంచి అనామకంగా నమ్మకంగా గుర్తింపు కోరక సేవ చేయడమే.

అపోస్తలుల సేవగా ఐడా నమ్ముతుంది. క్రీస్తు బాధించువారి ముందు నోరు తెరువలేదు. సాత్వీకుడై నిలిచాడు. వినయమైన మనస్సు ఇతరులు తనకంటే ఆధిక్యతలో ఉండాలి వాళ్ళు హెచ్చాలి మనము తగ్గాలని కోరుకుంటుంది. వినయమనగా ఇతరుల ఇష్టాలను కోరుకుంటుంది చూచుట, వినుట, స్పర్శ ఇవన్నీ ఇతరుల పట్ల ఆసక్తి కనపర్చాలి. క్రీస్తు దేవుని ప్రియకుమారుడైన రీతిగా



మనము ఆయనకు ప్రియకుమారులై ఉండాలి. ఎవరి పరిచర్య వారు చేసేదికాక అంతా దేవుని రాజ్యం భూమిపై స్థాపించేది కావాలి.

## స్వార్థపూరిత కోరిక కలిగియుండుట

సంఘ అభివృద్ధికి శత్రువు ఆత్మ విషయం దీనత కలిగి యుండుట దేవునిపై ఆధారపడుటకే. ఈ ప్రత్యక్షత ద్వారా మాత్రమే ఆశీర్వాదం ప్రవహిస్తుంది. ఐడా 20 సంవత్సరాల వయస్సున్నపుడు పెద్ద మీటింగులకు హాజరు కావాలన్న ఆశ ఉండేది. క్రీస్తు అట్టి ఆశకు ఆటంకం కలిగించాడు. ఆసియా అంతా వేలకొలది వెనువెంటనే క్రీస్తును అంగీకరించుట గమనించింది.

అంతలో దేవుని స్వరం వినిపించింది. "ఆగు" అనే స్వరం ప్రభుని స్వరంగా గ్రహించలేదు. సైతాను స్వరమని తలచి దానిని అడ్డగించింది. మూడవసారి దేవుని స్వరం పలిగింది. అప్పుడు దేవుని స్వరంగా గుర్తించంది. "నీకు దేవుని రాజ్యం గూర్చి అర్థం కావడంలేదు, జనసమూహాలను గుర్తిస్తున్నావు." ఆ మాట లు ఐడాకి నచ్చలేదు. అయితే క్రీస్తు మరలా బోధించాడు, "నీవు పేదవారితో కలిసి నిలిచి వారినుండి దైవరాజ్యం గురించి నేర్చుకోవాలని" ప్రోత్సహించాడు. స్వార్థమైన, ఆడరంబరమైన జీవితాన్ని దేవుడు కోరడు. నిర్మలమైన మనస్సాక్షితో పేదలను ప్రేమించడం శ్రేష్టమని నేర్పాడు.

ఒక్కొక్కసారి ఐడా మట్టిలో జనాల మధ్యలో నేలపై కూర్చుని బహిరంగ సభలలో పాల్గొని దీనత్వం కలిగి ఉండేది. ఆ పాస్టర్లను అపోస్తలులు, రెవరెండు అనుటకు బదులుగా పోప్ అని పిలుస్తారు (అపో.కా. 17:6). వీరే లోకాన్ని తల్లక్రిందులు చేయు విశ్వాసులు. ఐడా దృష్టిలో ఆదర్శంగా ఉండే విశ్వాసి మామ తన్‌వికి ఆమె ముగ్గురు వ్యక్తులను చనిపోయిన వారిని బ్రతికించింది. ఆమె పాప తన్‌వికితో కలిసి చేస్తున్న సేవలో గొప్ప సూచక క్రియలు అద్భుతాలు కొనసాగాయి.

కానీ ఆమె బైబిలు కాలేజీ చదువులో 3వ సంవత్సరం ఫెయిల్ అయింది. దేవునికి విద్యా జ్ఞానము అవసరతకన్నా విశ్వాసము చాలా ప్రధానం. అద్భుతాలు చేయు శక్తి ఆమెలో నిండుగా ఉంది.

## క్రీస్తు ప్రతిఒక్కరి కన్నీటిని తుడిచేవాడు

బాధ, నిట్టూర్పు ఎగిరిపోతుంది. క్రీస్తును ఎదుర్కొనే పెండ్లికుమార్తె సంఘములో ఉండుటకు క్రీస్తు అడుగుజాడలలో నిలవాలి. మనలను మనము ఖాళీ చేసికోవాలి. మనము దేవుని సంఘమైనపుడు పరలోక దీవెనలన్నీ మనమే స్వంతంత్రించుకో గలము. దేవుని ప్రేమించుట మాత్రమే కాదు, దేవుని ప్రేమను పొందుకోవాలి. మన ఇష్టాలు కాక ఇతరుల ఇష్టాలను గౌరవించాలి. పరలోక ఐశ్వర్యంతో నింపబడాలంటే ధన్యతల అర్థం గ్రహించాలి.

## ఐడా దర్శనం

ఒకసారి ఐడాకు క్రీస్తు దర్శనమిచ్చాడు. ఆమె సంరక్షించే ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులైన పిల్లలకు పొంగు సోకింది. దేవునికి మొర్రపెట్టింది. దేవుడు దర్శనంలో రెండు వస్త్రాలు, పెండ్లి వస్త్రాలు పట్టుకొని కనిపించారు. ఒక వస్త్రము కుడిచేతిపై ఉంది. మహిమకరంగా వెలిగిపోతుంది. సజీవంగా ఉన్నట్లు ఆ వస్త్రముంది, తెల్లని వస్త్రంపై బంగారు రంగు, నీలం రంగు, ఊదా రంగు పనితనంతో ఉంది. రెప్పమూయలేనంత అందం సౌందర్యం ఇమిడి ఉన్నాయి.

“నేనింత అందమైన వస్త్రాన్ని చూడలేదండి” అని తెలిపింది. రెండవ వస్త్రం మట్టిరంగులో ఉంది, శుభ్రంగా లేదు. క్రీస్తు ప్రశ్నించారు, “ఏది కావాలో కోరుకో ఐడా” అని పిలిచారు. సహజంగా తెల్లని వస్త్రాన్ని కోరుకున్న మనస్సు ఉన్నప్పటికీ మట్టిరంగే కావాలని అడిగింది ఐడా. “నేను ఈ లోకంలో వాడినది ఇదే. సరిగ్గా కోరావు నీవిది తీసికో” అని ఆ మట్టి వస్త్రాన్ని ఆమెపై ధరింపజేసారు.

“ప్రియమైన ఐడా, నీ కోరిక సరియైనదే. రెండవ తెల్లని వస్త్రము నీదే. నేను పెండ్లి కుమారునిగా వచ్చినపుడు నీవు ధరించవలసిన వస్త్రము నీకు ఉంచాను. నీవు ఎప్పుడు తగ్గించుకుంటావో అప్పుడు హెచ్చింబడతావు అనే అర్థం దాగి ఉంది.” క్రీస్తు నడిచినట్లు నడవాలి. వస్త్రాధారణలో ఆయనవలె ఉండాలి. ఆయన ప్రేమించినట్లు ప్రేమించాలి. అప్పుడే భూమిని స్వతంత్రించుకోగలము. సాత్వీకులు ధన్యులు వారు భూమిని స్వతంత్రించుకుంటారు.



1946 సెప్టెంబర్ 10 మదర్ థెరిస్సా జీవితంలో మరపురాని రోజు. ఆమె కలకత్తానుండి డార్జిలింగ్ రైలులో ప్రయాణం చేస్తుంది. ఆధ్యాత్మిక కార్యక్రమం కొరకు వెళుతుంది. మత్తయి 25:31 చదువుకుంటుంది. గొర్రెలు, మేకలు వేరు చేయు వాక్యభాగం ధ్యానిస్తుంది. సౌలు పౌలుగా మారినపుడు క్రిందపడినవేళ క్రీస్తు స్వరాన్ని విన్నట్లు ఆమె దేవుని మెల్లని స్వరాన్ని వినసాగింది. అసహాయస్థితిలో ఉన్న అడుక్కుంటున్న పేదవారిలో క్రీస్తును చూడాలి. వారిని ప్రేమించు, సేవించు. వారికి చేసే సేవ క్రీస్తుకు చేసిన ప్రతిఫలమిస్తుంది. ఇదే ఆమె స్ఫూర్తి.

ప్రభువు అందమైన ముఖాన్ని పేదవారిలో చూచునట్లు ప్రతి వ్యక్తిని దీవించాలని ఐడా ప్రార్థించగలదు. అందరూ క్రీస్తు స్వరూపంలో సృజింపబడ్డారు. ప్రతి వ్యక్తి అమూల్యమైన వరం. మన దృష్టి స్పష్టంగా ఉంటే మన దర్శనం స్పష్టమైనదైతే దేవుని ముందు దీనులుగా నిలుస్తాము. కృంగిన వారికి, భగ్న హృదయులకు ఊరటనిస్తాము. వారికి ఆదరణనిచ్చి ప్రేమతో ఆశ్రయమిస్తాము. క్రీస్తుతో నివసించుటకు వారికి రక్షణానుభవానికి మార్గం చూపిస్తాము.

# నాలుగు

# నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు

"కాబట్టి యేసు – పరలోకమునుండి వచ్చు ఆహారము మోషే
మీకియ్యలేదు, నా తండ్రియే పరలోకము నుండి వచ్చు నిజమైన
ఆహారము మీకనుగ్రహించుచున్నాడు. పరలోకమునుండి
దిగివచ్చి, లోకమునకు జీవమునిచ్చునని దేవుడనుగ్రహించు
ఆహారమై యున్నదని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని
వారితో చెప్పెను .... జీవాహారము నేనే  నా యొద్దకు వచ్చువాడు
ఏమాత్రమును ఆకలిగొనడు, నాయందు విశ్వాసముంచువాడు
ఎప్పుడును దప్పిగొనడు"
– యోహాను 6:32–33, 35

పేదవారు ఎప్పుడూ ఏదో తినాలని ఆకలిగా ఉంటారు. శారీరక ఆకలిని గుర్తిస్తే ఆత్మీయ ఆకలి అర్థం కాగలదు. పేదవారివలె దాహంగొని ఆకలిగా ఉండాలని, ఆత్మీయ అవసరత గుర్తించాలని దేవుని ఆశ. ఆకలితో అలమటించేవారి ప్రక్కన కూర్చొని దాహానికి నీరు దొరకనివారి దగ్గర నిలిచి వారి తపనను అర్థం చేసుకోవాలి.

ఒకసారి పెంచాలో మెజామింబికన్ పాస్టర్లను కలిసి ఐడా క్రొత్త అనుభవాన్ని పొందింది. వాస్తవం కొరకు ఆకలిగొన్నవారైన పాస్టర్లు దేవుని కొరకు తపించుట గుర్తించింది. అతి పేద పాస్టర్లు కానీ ఆత్మీయస్థితిలో గొప్ప ఐశ్వర్యవంతులు. దేవుడ ేమిటో వారు గుర్తించారు. వారిలో దేవుని తెలియని వారికి సువార్త తెలుపుటకు తర్ఫీదులో ఉన్నారు. ఆ దేశప్రజలు దేవుని తెలుసుకోవాలి. అదే ఐడా ఆకాంక్ష.

ఆ పాస్టర్లు ధరించుటకు సరియైన వస్త్రాలుండేవి కావు. కాళ్ళకు సరియైన జోళ్ళు లేవు. వట్టికాళ్ళతో మట్టిలో నడచేవారు. పాస్టర్ల మీటింగులో ఒక్కొక్కసారి ఐడా ప్రశ్నించినపుడు మీలో ఎంత మంది కుటుంబాల్లో ఆకలితో చనిపోయిన



సభ్యులున్నారు? అని అడిగినప్పుడు ప్రతి ఒక్కరి చేయి పైకి లేచి ఉండేది. ఇటీవల ఒక పాస్టరు చనిపోయాడు. వారి కుటుంబాన్ని పోషించుటకు మొసళ్ళు ఉన్న సరస్సులోనికి ఈదుకొని వెళ్ళి పిల్లిమొగ్గలు కోసుకొని అవి తిని ఆకలి తీర్చుకొనేవారు. అమెరికా, ఇంగ్లాండు మొదలగు దేశాలలో ఆకలితో చావులు చాలా తక్కువ. అందుకే ఐడా ఆ పేదవారితో కలసి తరుచుగా అగ్రదేశాలవారికి ఆకలి రెండు రకాలు, ఆకలి కొరకు గ్రహింపు కొరకు ప్రార్థించేవారు. నిజంగా ఈ పేద పాస్టర్లు వారి జీవితం ద్వారా ఐడా చాలా అనుభవాలు అవగాహన చేసుకోగలిగింది.

## పరలోకం నుండి ప్రశస్థ ఆహారం

కొన్ని సంవత్సరాల క్రితము ఆకలిగూర్చి తెలిసికోవాలని తలంచిన ఐడాకు ఒకసారి ఒక కల వచ్చింది. యేసు చుట్టూ పసిపిల్లలంతా కూడి కళ్ళతో ప్రేమ నిండగా ఆకలితో నిలిచారు. "ఐడా, ఈ పిల్లలను పోషించు" అన్నాడు. "ప్రభూ, ఈ ప్రజలు చాలామంది ఉన్నారు. ఎట్లు చేయగలను?"

"నా కళ్లలోకి చూడు, వీరితని పోషించడానికే నేను మరణించాను" అని చెప్పి క్రీస్తు తన శరీరములో కుడి భాగంలో తన మాంసాన్ని తీసి ఉంచారు. ఆ మాంసపు ముక్క చేతిలోకి తీసికోగానే తాజా రొట్టెగా మారింది. బిడ్డలందరికీ తాజా రొట్టె పంచారు. అందరూ తిని తృప్తిపడ్డారు. యేసు వెంటనే తన గాయాలనుండి పేదవాని కప్పు తీసి తన రక్తము నీరు కలిసిన ద్రవంతో నింపారు. ఇది శ్రమ, ఆనందం కలబోసిన పానీయమన్నారు.

"దీనిని త్రాగు" అన్నారు. అది ఆమె త్రాగి బిడ్డలందరికీ ఇచ్చి త్రాగించింది. "అందరికి సరిపోవునట్లుగా ఈ ద్రావకం మీ కొరకు ఉంచాను." ఆ తర్వాత ఆమె, అనుచరులు అనాధబిడ్డల పోషణలో ఏమాత్రం కొరత లేకుండా అందరినీ పోషించగలిగారు. ప్రభువు చేతికి రొట్టె అందించుట, రక్తము త్రాగనిచ్చుట అనే అనుభవం ఆ వింత కల ద్వారా పొందిన ఐడా తన వద్దఉన్న అనాధలందరినీ పోషించింది.

ఐరిష్ మినిస్ట్రీస్ 320 బాలబాలికలతో ఆరంభించిన ఈ పరిచర్య నేడు 7000

మంది బాలబాలికలతో పోషింపబడుట విశేషము. 2007 సంవత్సరం ఆ తర్వాత నెలల తరబడి బాంబేజి నది వరదల్లో రోజుకి 50,000 మందిని పోషించుటకు ప్రభువే కృప చూపించారు. ఐడా హృదయం నిండైన స్తుతి, కృతజ్ఞతతో దేవుడు దీవించిన రీతినిబట్టి అందమైన పసిబిడ్డలు పోషించబడుట అద్భుత ఆశీర్వాదంగా సంతోషించింది. కొన్ని చిన్న సంఘాలుగా ఏర్పడిన అనుభవం అదేరకంగా 10 సంవత్సరాలలో అభివృద్ధి పొందుట ఆశ్చర్యకరమైన అనుభవంగా మరింది.

దేవుని అద్భుత ప్రేమను కుమ్మరించి ఆశ్చర్యరీతిగా అందరిని పోషించాడు. దేవుని పవిత్ర సన్నిధి నిరంతరము ఐడా అనుభవించేది. తప్పిపోయిన అనాథలైన పసివారిని చేర్చుకొని ప్రేమించి ఆదరించేది.

## గొప్ప విందు అందరి కొరకై ఉంది

గొప్ప విందుకై పేదలను, కుంటి వారిని, అంగవైకల్యం గలవారిని, గ్రుడ్డివారిని ఆహ్వానించుట ద్వారా ఆశీర్వాదాన్ని పొందగలరని నమ్మారు. వారు తిరిగి ఏమాత్రము ప్రతిఫలంగా బదులుగా ఏమీ ఇవ్వలేనివారు. మనం చేసిన మంచి పునరుద్ధానంతో నీతిమంతులకై దాచి ఉంచు దేవుని వాగ్దానముంది.

క్రీస్తు సుబోధలో ప్రాముఖ్యమైన తలంపును నిత్యసత్యాల కథల రూపంలో తెలిపేవారు. ఒకసారి ఒక విందుకు చాలా మంది ఆహ్వానించబడ్డారు వారిలో కొందరు రాలేమని కుంటిసాకులు చెప్పసాగారు,

1. మొదటివాడు పొలం కొన్నాను అది వెళ్ళి చూడాలన్నాడు

2. అయిదు అరకలు ఎద్దులు కొన్నాను పని చేస్తాయోలేదో చూడాలి అన్నాడు

3. ఇప్పుడే పెండ్లి చేసికున్నాను రాలేను అన్నాడు

వీధులన్నీ తిరిగి పేదవారిని ప్రోగుచేయండి, అంగవైకల్యం గలవారిని గ్రుడ్డి కుంటివారిని తెండి. మీరు ఆహ్వానించవలసిన వారందరినీ ఆహ్వానించాను. ఇంకా ఖాళీ స్థలముంది అన్నాడు. రోడ్డుపైనున్న వారిని పిలవండి, తొందరగా నింపాలి



అన్నాడు (లూకా 14:13-24).

ఆహారము అన్ని సంస్కృతుల వారికి ప్రాధాన్యత వహించేది. యేసు చాలా సౌందర్యంగా ఉపమానాన్ని, వివాహ విందును గూర్చి తెలిపాడు. అది ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందో సవివరంగా తెలిపాడు. మనమంతా బాగా తినుటకు, జీవించుటకు సృష్టింపబడ్డాము. ఆనందించడానికి దేవుడు నిర్ధేశించాడు. ఆహారము, పానము ఈ సంబరాల్లో తప్పక సమకూర్చబడతాయి. ఆహారం లేకపోతే చనిపోతాము. క్రీస్తు మనము తినాలని, ఆనందించాలని తన జీవితాన్ని త్యాగం చేసాడు. ఆయన యేమైయున్నాడో అదేరీతిగా సంతోషించాలి. మనము దినదినము ఆయనతో విందుచేయాలి.

దినదినమూ యే రీతిగా క్రీస్తుతో విందులో పాల్గొనగలము? వాక్యం, ప్రార్థన సహవాసము, రొట్టె విరచుటద్వారా ఆయనలో ఆనందించగలమని అర్థము (అపొ. కా. 2:42). ఐడా పనిచేస్తున్న మెజాంబిక్ ప్రాంతంలో పేదవారికి ఏది అవసరమో వారికి తెలుసు. వారికి వ్యక్తిగతంగా దేవుడంటే గుర్తించగల నేర్పు ఉంది. ఐడా ప్రపంచంలో అన్ని దేశాలకు ఆహ్వానాన్ని అందించగా పేదలు, అంగవైకల్యం గలవారు, గ్రుడ్డివారు, కుంటివారు ఎందరో ప్రతివారము వందలకొలది ప్రజలు పరుగెత్తి వచ్చి చేరేవారు.

## పేదలను పోషించుట

మనలో చాలామంది ఆత్మీయంగా ఆకలితో ఉన్నాము. అంతేకాదు చాలాకాలంగా ఆకలితో అలమటిస్తూనే ఉన్నాము. ఎలా తినాలో తెలియడంలేదు. ఈ పేదవారే ఐడాకు నాగరికులకు ఎలా విందు అనుభవించాలో నేర్పుతున్నారు.

ఒకరోజు ఐడా స్నేహితులు కొంత సొమ్మునిచ్చి కోడిమాంసం కొనమన్నారు. పేదవారైన ఆ ప్రాంతం వారికి కోడి కూర ఖరీదు వల్ల తినుటకు చాలా ఆనందపడేవారు. అరుదుగా దొరికే ఆనందమైన అనుభవంగల ఆహారము ఒక్కొక్కసారి వారికి కోడికూరతో భోజనాలున్నాయని తెలుసుకున్నరోజు ఐడా ప్రసంగం వినుటకన్నా భోజన సమయం కోసం కనిపెట్టుటకు ఇష్టపడేవారు.

పసిపిల్లలు చాలా ఆనందంగా ఉండేవారు. ఆ ఊరిలో ఉన్న దొంగలను

కూడా ఐడా ఆహ్వానించేది. ఆ ప్రాంతంలో ఉన్న పేదవారిని, వ్యభిచారులను, మత్తు మందులకు బానిసలైన వారిని. ముసలివారు వంటచేసేవారు. వారు చాలా ఇష్టతతో కష్టమైన పనులు 17 గంటలు వ్యయపరుస్తూ పాటలు పాడుతూ పనిచేసేవారు.

ఐడాతో ఉన్న విదేశీయ మిషనరీ ఆత్రంగా అడిగింది. "ఐడా, నేడు ఎంతమందికి ఆహ్వానాన్ని పంపావు?" ఐడా జవాబు "ఎంతమంది దొరికితే అంతమందీ వస్తారండి." పరలోక దేవుడు ఆ పరలోక విందుకై అందరికీ ఆహ్వానం పంపాడు. అదే రీతిగా భూలోకంలో మేము కూడా అలాగే ఆహ్వానిస్తున్నాము. ఆయన చెప్పిన ఉపమానంతో అతిధులకు ఆతిధ్యాన్నివ్వాలన్నారు. ఐడా కాస్త జంకింది. ఎందుకనగా అక్కడ 1,138 కోడి ముక్కలే ఉన్నాయి.

అరుదుగా దొరికే రుచికరమైన కోడికూర విందు ఎంత ఆనందాన్నిచ్చిందో అదే రీతిగా పరలోక విందు క్రీస్తుతో అనుభవించుటకు వారి హృదయాలు సంసిద్ధపరచుకొనేవారు. దేవునితో ప్రతి క్షణం సహవాసం చేయుట ఆయనను తెలుసుకోవాలనే తపన. ఆకలిగొనుట, దేవునిలో ఆనందించుట వారికి పూర్తిగా అవగాహన అయింది. ఈ అనుభవాలను ఐడా కూడా క్రీస్తుతో పరలోక సహవాసానికి ముందుగా సిద్ధపరచిన అనుభవాలని గ్రహించి, దేవుని రాజ్యాన్ని, నీతిని వెదకుట ప్రప్రధమ కర్తవ్యమని పూర్తిగా నమ్మింది. అది భూలోకంలో అనుభవపూర్వకంగా ఎలా నీతిని వెదకాలో అర్థము చేసుకోగలిగింది. అప్పుడే అన్నీ అనుగ్రహింపడతాయి కదా!

## పేదవారు విందుకు ఆహ్వానించబడితే వారెన్నడూ నిరాకరించరు

వారు ఆత్మీయ విందుతోపాటు శారీరక విందు ఇష్టంగా స్వీకరిస్తారు. పాశ్చాత్య దేశాల వారికి కూడా ఈ విందు నిర్దేశించబడింది. అసలు విషయమేమనగా వీరంతా కడుపులు నిండినవారే. వీరికి ప్రతి మూల విందులు రెస్టారెంట్లు ఉంటాయి. అందుకే ఆకలి విలువ తెలియదు. ఐడా అమెరికా మొదలగు గొప్ప దేశాలలో గమనించినది ఏమనగా బల్లక్రింద పడిన రొట్టెముక్కలను తినడానికే ఆశిస్తున్నారు.



ఆఫ్రికా జనాల కడుపులు జబ్బుతో ఉబ్బిఉంటాయి. కొన్ని దేశాలలో గొప్పవారికి భోజనం ఎక్కువై కడుపులు ఉబ్బేఉంటాయి. గొప్ప పేదవారి ఆకలిని తీర్చువాడు క్రీస్తేనని వీరందరికీ తెలియాలి. దేవుడు చెప్పు సందేశమేమనగా ఆకలిగొన్న వారిని రమ్మంటున్నాడు. ఎవరైతే తిరిగి ప్రతిఫలంగా ఏమీ ఇవ్వలేని పేదవారికే ప్రాధాన్యత ఇమ్మంటున్నాడు. చాలా మందిని ఆహ్వానిస్తే వారికి ఆకలిలేదు గనుక రాలేదు. అంతేకాదు క్రీస్తును వారంతా చూడలేదు క్రీస్తును ఎరుగని వారిగానే ఉన్నారు. మనమంతా దేవుని సన్నిధి అనే ఆహారాన్ని వారికి అందించాలి.

క్రీస్తును ఎరిగిన మనవద్ద రుచిగల పరలోకపు తాజా రొట్టె ఉందని తెలిసికూడా ఇష్టంగా మనమందిస్తామని గ్రహించి బాగా భుజించని వారిగా ఉన్నారు. ఐడా సేవ చేస్తున్న మెజాంబిక్ జీవిత విధానము వేరు. భోజనాన్ని ఎప్పుడూ ఎన్నడూ నిరాకరించరు. ఎంతో ఆశతో, ఆపేక్షతో ఆత్రంగా పిలువగానే "వచ్చేస్తానండి" అంటారు. కాని గొప్పవారిని ఆహ్వానించినపుడు ఎన్నో సాకులు చెబుతారు. వారికి ఆసక్తిగల విషయాలు వారి స్వీయ విలాసాల సందడి, వారి వ్యాపార విషయాలు దేవుని విషయాలపై గానీ, దేవుని ఆహ్వానంపై గానీ ఆకలి తపన ఉండదు.

మనకు దేవుని నుండి పిలుపును బట్టి మనము ఆవేశపూరితమైన రీతిగా పేదవారిగా కృంగిన వారిగా మెలగాలి. దేవుని పిలుపు ఆకలిగొన్న వారికి వ్యాధి బాధలు, అవసరములో ఉన్నవారి కోసమే, అంతేకాదు వృద్ధులు మనుషులు నిర్లక్ష్యంచేసి మర్చిపోయినవారు దేవునికి కావాలి. అసహాయులైనవారు తండ్రి పోషణ లేని అనాధలు కూడా దేవునికి కావాలి. ఐడా బృందాలను దేవుడు మెల్లని స్వరంతో సందేశాలతో జైలులోని వారికొరకు, ఇల్లులేని వారికొరకు, యాత్రికులు, మత్తు పానీయాలకు బలైన వారికోసం, ఎక్కువ బాధలతో ఉన్నవారి కొరకు అవసరాల్లో సహాయం కోసం దేవుని కోరేవారు తృప్తి పరచబడతారు.

## నిద్రించు సౌందర్యం మేల్కోవాలి

ఐడాకు తన జీవితంలో గొప్ప దర్శనాలిచ్చి ఆత్మీయంగా బలపర్చుట దేవుని

ఇష్టము. వివాహ విందును గూర్చిన కలలో ప్రతి కోణంలో ఎంతో విలువైన రుచిగల పదార్థాలతో విందు సిద్ధమయింది. ఆహ్వానితులంటే మౌనంగా నిద్రిస్తున్నారు. యేసు చెబుతున్నాడు. క్రీస్తు చెబుతున్నాడు, "నా సుందరమగు సంఘమా, నిద్ర మేల్కొనుము ఆ క్రీస్తు సంఘము అనే పెండ్లికుమార్తె నుదుటిపై ముద్దుపెట్టుకొని లేపుట ఐడా కలలో చూచింది. ఆ తర్వాత చెత్తకుప్పపై ఐడా క్రీస్తుతో నృత్యం చేయసాగింది.

పెద్ద పొట్టలతో సంఘం కూడా నృత్యం చేయసాగారు. ఎత్తైన కడుపునుండి, గాయపడిన శరీరాలనుండి పురుగులు బయటకు రావడము కలలో ఐడా చూస్తుంది. ముఖ్యంగా కడుపు, కాలి బొటన వ్రేలినుండి పురుగులు రావడం చూచింది. ఐడా క్రీస్తుతో కలసి ఒక్కొక్కరినీ స్పర్శించసాగింది. అద్భుతంగా ఊదర కడుపుతో వికారంగా ఉన్నవారు స్వస్థత పొంది సరియైన ఆకృతి చేరారు. కాళ్ళ గాయలని తాకగానే స్వస్థత పొందారు. వారి శరీరం పై కనిపించే పేలికలవంటి వస్త్రాలకు బదులుగా బంగారు వెండి ఊదారంగు, ఎరుపు నీలిరంగుగల వస్త్రాలు ధరించి అద్భుతాన్ని పొందారు.

స్వస్థపడిన వారంతా క్రీస్తుతో పాటు వివాహ విందుకు చేరుట చూచింది. ఎన్నో రకాలతో చేసిన పంచపక్ష పరమాన్నము అన్నట్లు విందులో ప్రథమ స్థానంలో కూర్చుని సంతోషించవలసినది క్రీస్తు ఆహ్వానించారు. ఎవరూ కూడా చెత్తకుప్పలో ఏరుకొని తినే అవసరంలేదు గానీ, లేదా తిండి తక్కువై బాధపడనవసరములేదని, మరణించు స్థితి రాకూడదని క్రీస్తు హెచ్చరించాడు. ఈ విందులో పాల్గొనుటకు ముందుగా మనమేమైయున్నామో గ్రహించాలి. ఆఫ్రికాలో పేదపిల్లలవలె, ఆహ్వానం అందుకొని ప్రేమతో ఇంటికి ఆహ్వానించే క్రీస్తుతో పాలుపొందాలి. గొప్పదేశాలలో గొప్పవారంతా దేవుని నుండి పొందే శ్రేష్టమైనవన్నీ పొందాలని గ్రహించాలి. వారిలో ఉండే అహంభావం తగ్గాలి. పేదవారికి కూడా వారివలె అవసరాలు ఆకలి ఉంటుందని అవగాహన కావాలి.

## రండి, నా రక్తము, శరీరము భుజించండి

"వారు భోజనము చేయుచుండగా యేసు ఒక రొట్టె పట్టుకొని, దాని నాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి – మీరు తీసికొని తినుడి ఇది నా



శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి – దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము" – మత్తయి 26:26–28

ఆత్మీయంగా ఆకలి ఏమిటో, ఆయన శరీరాన్ని ఎలా పుచ్చుకోవాలో పేదలే ఐడాకు నేర్పించారు. ప్రతి దినము శరీర అవసరతలకు భోజనం వలె ఆత్మీయాహారాన్ని తినాలి. ఆత్మలు పుష్టికరంగా పోషింపబడాలంటే దేవుని వైపు చూడాలి. తాజా భోజనము క్రీస్తునుండి దినదినము పొందినపుడు శరీర ఆత్మీయ బలాన్ని పొందగలము.

మదర్ థెరిస్సాగారి మాటల్లో – దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించారు. ఆయన జీవితం అర్పించారు. మనకుగల దేవుని పట్ల ఆకలిని తీర్చాడు. యేసు ఏం చేసారు? ఆయనే ఆహారమయ్యాడు. అదే జీవాహారం. ఆయన ఖిన్నుడై దీనుడయ్యాడు. చిన్న రొట్టెముక్కగా మారారంటే పసిపిల్లలు కూడా తినగల్గేలా మారారు. మనము ప్రేమ అనే ఆహారం కొరకు ఆకలిగొంటాము. అదే ఆహారమై ప్రేమను మనకు అందించారు. దివ్యమన్నా ప్రతిదినము తాజాగా కావాలి. నిన్నటి ఆహారం సరిపోదు. చాలా మతసంబంధమైన బోధల్లో పాత రొట్టె వాసనలే కనిపిస్తాయి. అది చాలా మందికి అవసరంలేదు. వాస్తవంగా ఆయన సన్నిధి అనే రొట్టెను తీసుకోగలిగితే మనము తాజా శక్తి పొందగలము. లేనిచో మనము కూడా మురిగిపోతాము. చెడు వాసనగా మారి హానికరంగా మారతాము. 'నీతి కొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు వారు తృప్తిపరచబడతారు' అని ప్రభువే తెలిపారు.

క్రీస్తు అందించే ఆహారము బల్ల క్రింద రొట్టెముక్కలు కాదు, కుళ్ళిన రొట్టె కాదు, చెత్తలో ఉన్న ఆహారం కాదు, ఆయనే మనలని ఆదుకోవాలి, ప్రేమించాలి, మనలనుబట్టి హర్షించాలి. మొజాంబిక్ ప్రాంతంలో ఐడా తల్లిదండ్రులు లేని అనాధలను ఆశ్రమములో చేర్చుకొనేది. అయిననూ వారు పారిపోయి చీకటిలో జీవించాలని ఆశించేవారు. అలా తప్పిపోయిన వారిని వెదకి చేర్చుకొనేది. క్రీస్తు

సరిగ్గా అలానే చేసారు. 99 గొర్రెలను వదలి ఒక్కదానికై పరుగెత్తారు. పోయిన దానిని దొరుకు వరకు వెదికారు. చిన్న కుమారుడి కోసం తండ్రి కనిపెట్టునట్లు వేచియుండి రాగానే విందుచేసి ఆదరించారు.

## దేశం కోసం ఆహారం

మన స్వాస్థ్యమంతా క్రీస్తు నుండి లభిస్తుంది. ఆయన సమృద్ధి మనకొరకే దానినుండి దేశాలను సంరక్షించవచ్చు. దేవుని నుండి సమృద్ధియైన ఆత్మీయాహారాన్ని సహవాస కూడికలు నిర్వహించుట ద్వారా పొంది ఇతరులను ఆత్మీయంగా పోషించుటకు సంసిద్ధమవుట ఐడాతోపాటు అనుచరుల దినచర్య రోజూ దేవునితో సన్నిహిత సాహచర్యము విధిగా చేయాలి. క్రీస్తు హృదయాన్ని హత్తుకొని దాగెడు రహస్య స్థలంగా కొంత కాలం గడుపుట ఐడా దినచర్యలో భాగం క్రీస్తు కండ్లలోకి చూస్తూ ఆయన సన్నిధి అనుభవించుట నేర్చుకుంటే ఆ తపన సజీవమై ఆత్మను మండిస్తుంది.

ఐడా దేవుని సన్నిధిలో శక్తిని పొంది ఆమె రహస్య స్థలంనుండి వెలుపలికి రాగానే గ్రుడ్డివాని కండ్లు తెలుపు నుండి బూడిద రంగుకు, ఆ తర్వాత మట్టిరంగుకు మారుట మామూలుగా జరుగు ప్రక్రియ రాజైన క్రీస్తు స్వస్థతనిస్తారు. అందుబాటులో లేని వేలాది జనములు క్రీస్తు ముందు మోకరిల్లుట ఐడా చూచేది. గతంలో భయంకర బాధల్లో వివిధ పరిస్థితుల్లో ఉన్న అనాథ బాలికలు ఉల్లాసంగా పాటలు పాడుట చూచి ఐడా పరవశంతో దేవుని స్తుతించి ఘనపర్చేది.

ఐడా తన జీవితంలో జరిగే అనుభవములలో ఏదీ తన ప్రగతిగా భావించదు. గానీ ప్రతి విషయంలో దేవుని కృపతో సంపూర్ణ పరిపూర్ణ సమృద్ధిగల విజయాలన్నీ దేవుని నుండే కలిగాయని సాక్షమిస్తుంది. దేవుని వాక్యం నుండి మాత్రమే తినుటకు త్రాగుటకు నేర్చుకోవాలని ఐడా భావం. క్రీస్తే వాక్యమైయున్నారు. జీవాహారమై యున్నారు. వాక్యంలో క్రీస్తును చూడాలి. పేదలలో దేవుని చూడాలి. రోడ్డుమీద ఆకలిగా ఉన్నవారిలో క్రీస్తును చూడాలి.

"దప్పిగొనినవారలారా, నీళ్ళయొద్దకు రండి. రూకలు లేనివారలారా,



మీరు వచ్చి కొని భోజనము చేయుడి. రండి, రూకలు లేకపోయినను ఏమియు నియ్యకయే ద్రాక్షారసమును పాలను కొనుడి. ఆహారముకాని దానికొరకు మీ కష్టార్జితమును ఎందుకు వ్యయపరచెదరు? నా మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థము భుజించుడి. మీ ప్రాణము సారమైన దానియందు సుఖింపనియ్యుడి" – యెషయా 55:1-2

దప్పిగొన్న వారలారా మీ ఆత్మలను ఆనంద పర్చుకోండి అనే ఆహ్వానం అందుకోవాలి. విశ్వాసంలో దేవుని చేరాలి. ఆయన కండ్లలోకి చూస్తూ ఆయనను ప్రేమించాలి. ఆయనను తెలిసికోడానికి తపించాలి క్రీస్తు ఎట్టి సంపద కలిగి ఉన్నారో అది మనము స్వతంత్రించుకోవాలి. ఆయన శరీరము రక్తం స్వీకరించి తరించవచ్చు దేవుని కృపను గూర్చి ఎడతెగక సాక్షమివ్వాలి. అప్పుడే గొప్ప ఉజ్జీవం ఉద్భవిస్తుంది. జగత్తు పునాదిముందే క్రీస్తు కంటె గొప్ప కార్యాలు మనము క్రీస్తుని నమ్మితే అద్భుతాలు చేయగలము.

నేటి సమాజము ఆహారము కొరకు ఆకలిగా లేరుగానీ కేవలము ప్రేమకొరకై ఆకలితో ఉన్నారు. దేవుని సన్నిధి కొరకై ఆకలి కలిగిఉన్నారు. నేటి ప్రజలకు దేవుని సన్నిధి విలువ అర్థము కావడంలేదు. అది తప్ప సర్వసమృద్ధి కలిగి యున్నారు. అందుకే ప్రార్థన, త్యాగము మాత్రమే ప్రేమనివ్వగలదు. ప్రతి వ్యక్తి దేవుని ప్రతినిధిగా ఆయన సన్నిధిని రుచి చూపించు వారిగా విరిగినవారై ప్రేమతో నింపబడి ఉండాలి.

# అయిదు

## కనికరము గలవారు ధన్యులు

సాధారణంగా ప్రతి జీవి మరణ సమయంలో మనం చేసిన మంచి క్రియలను బట్టి మనకు డిగ్రీలు, ఘనత జీవితంలో లభించదుగానీ, ఎంత ప్రేమను మన పనులలో, క్రియలలో పెట్టగలుగుతున్నామో అదే ఘనత అదే గణనలోకి తేబడుతుంది. ఇటీవల ఒక కాన్ఫరెన్సు జరిగిన తర్వాత, నూతన క్రైస్తవులు కొందరు ఉద్రేక పూరితులై కోపంతో మండిపడసాగారు. ఆకలితో కూడా ఉన్నారు. తీవ్రంగా అరుస్తున్నారు. కూరలు చాలలేదని వంటగది తీగలను తెంపడానికి ప్రయత్నించారు. వెంటనే కన్నీటితో ఐడా మౌనంగా దేవునికి ప్రార్థన చేసింది. దేవుడే ఉన్నవాడు అనువాడు గనుక మాటతో శూన్యంలో నుండి సర్వం సృష్టించగలవాడు గనుక ఆ క్లిష్ట పరిస్థితుల్లో దేవుడే సహాయం చేయాలి. ప్రభువు వాగ్దానం సరిగ్గా సరి పోతుంది. నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు వారు తృప్తిపర్చబడతారు. "అమ్మా ఐడా, సరిగ్గా ఆ అరుస్తున్న జనాల మధ్యలో జొరబడి నిలబడు" అనే మెల్లని దేవుని స్వరాన్ని విన్నది.

మౌనంగా నడిచి వారందరి మధ్య నిలిచింది "ఇదిగో చూడు, మేము మా పిల్లలము మీ మీటింగుకు వచ్చాము మాకు తిండిపెట్టలేక మమ్ములను ఆకలితో బాధిస్తున్నారు" అని నింద వేయసాగారు. కేకలు వేస్తున్న జనాలను చూస్తు బిగ్గరగా ఏడ్పు అందుకున్న ఐడాను ఆశ్చర్యంగా చూడసాగారు. ఇదేమిటి? అని వారంతా అరుపులన్నీ మానేసి మౌనంగా కూర్చున్నారు. నిదానంగా పరిస్థితులన్నీ సవివరంగా వివరించింది. "మమ్ములను క్షమించు ఐడా" అని క్షమాపణ కోరారు. అలా వారంతా నిమ్మళించుట ఆనందదాయకంగా ఐడా గ్రహించినను, కర్తవ్యమేమి? అని ఆలోచించసాగింది. అదే సమయంలో ఒక రకమైన ఆహారం వ్యానులో ఎవరో అందించారు. అది కేవలము 50 మందికి సరిపోతుంది. అకలితో 400 మంది మిగిలి ఉన్నారు. అమెరికా నుండి విచ్చేసిన మిషనరీలు 100 మందికిపైగా ఉన్నారు. వారితో మాట్లాడి ఐడా "అయ్యలారా, మీరే ఈ ఆహారాన్ని పంచండి" అని అర్థించింది.



వారిలో చాలామంది ఐడా కాన్ఫరెన్సులో బోధించుట విన్నారుగానీ, వారిమధ్య జరుగుచున్న అద్భుతాల గూర్చి ఏమీ అవగాహన లేదు. ఈ తతంగమంతా అమెరికా అతిథులు చూడడం అంతగా ఇష్టపడలేదు గానీ ఐడా దృక్పథంతో కేవలము ఈ అద్భుతాలన్నీ స్వయంగా వారు చూచి యేసును ఘనపరచాలని ఆ అద్భుతానికి సాక్షులు కావాలని ఆశించింది. రొట్టెలు చాలా ఉన్నాయి, వాటిలో స్వల్పంగా ఉన్న (స్పాగట్టీ) కలిపి అందరికీ వడ్డించారు. ఆ స్థలములో నిలచిన ప్రతి ఒక్కరూ తిని ఆనందించునట్లు ఆహారం సరిగ్గా సరిపోయింది.

మరొక సుందమైన అద్భుతమేమనగా స్థానికంగా నిలిచిన మిషనరీలు ఆకలితో ఉన్న నూతన క్రైస్తవులకు ఇంటిలో ఉన్న వారికి తీసికొని వారిని తృప్తిపర్చునంతగా ఆహారము సరిపోవుట అందరినీ ఆశ్చర్యపరిచింది. దేవుడు "నేను  సమస్తము సరిగా చేయగలను" ఆయన మాట నమ్మితే తప్పక అది జరిగితీరుతుంది. దేవుడే స్తుతికిపాత్రుడు హల్లెలూయా!

## ఒక ఈస్టరు కథ: ఫ్రాన్సిస్ అనే యవ్వనుడు మరణంనుండి జీవము పొందిన అద్భుతము

ఐడా పరిచర్యలో చాలా ప్రీతి పాత్రమైన కథలలో దేవుని దయను గూర్చిన అద్భుత అనుభవాలలో పాస్టరు ఫ్రాన్సిస్‌గారు ఒకరు. కొన్ని సంవత్సరాల క్రితము దక్షణ ఆఫ్రికాలో రీజయన్ కాన్ఫరెన్స్‌లో అమెరికా దేశంలోవలె కాక ఆఫ్రికాలో చర్చి ఆరుబయట మురికిలో రాత్రివేళ పండుకొనుట జరిగేది. అది నాలుగు గంటల సమయము. పాస్టరు ఫ్రాన్సిస్ బయట గేటువరకు వచ్చి అల్లరిగా ఉన్నవారిని ఆపుటకు వచ్చారు.

క్రైస్తవ మత విరోధులు అతనిపైబడి తీవ్రంగా గాయపరచి చివరకు చావగొట్టి పడవేసారు. ఆ స్థానిక పాస్టరుగారు సర్‌ప్రైసా పోలీసువారిని పిలిచాడు. పోలీసువారు ఆ ప్రాంతం రావాలంటే భయపడ్డారు. పోనీ ఆస్పత్రి బృందము వారు సహాయపడగలరేమోనని వారికి ఫోను చేయగా "మేము అంబులెన్స్ పంపము. ఆ ప్రాంతమునకు రాము" అని తిరస్కరించారు.

చివరకు ఒక స్నేహితుని కారు అప్పు తీసికొని ఆ శవాన్ని ఆస్పత్రికి

తరలించారు. ఒక గంట వరకు మరణించిన శరీరాన్ని ఆస్పత్రి చేర్చుటకు కారును అనేకులు త్రోయవలసి వచ్చింది. అందరూ శ్రద్ధతో ప్రార్థించసాగారు. చివరకు అర్థరాత్రి 12:15 లకు సంఘమంతా ఏకముగా ప్రార్థించుచుండగా పాస్టరు ఫ్రాన్సిస్‌గారికి ప్రాణము తిరిగి వచ్చింది. శరీరమంతా ఉబ్బిపోయి ఉంది. వస్త్రాలన్నీ బిగిసిపోయాయి. విపరీతమైన వంటినొప్పితో బాధపడసాగారు.

నొప్పి తగ్గుటకు మత్తుమందు చికిత్స ద్వారా డాక్టర్లు నొప్పిని నివారింపజూచారు మందువల్ల నిద్రలోకి వెళ్ళక ముందుగా ఒక్క మాట ఫ్రాన్సిస్‌గారు పలికారు "వారిని క్షమించు." పాస్టరు సర్‌ప్రెసాగారు ఉదయం ఆరు గంటలకు ఆస్పత్రికి వెళ్ళి ఫ్రాన్సిస్‌గారిని దర్శించదలచారు. తీరా ఫ్రాన్సిస్‌గారి శరీరము పెదవులన్నీ తీవ్రంగా వాచిపోయి మాట్లాడుటకు వీలు లేకుండా ఉన్నాయి. సూటిగా చూచుటకు చేతకాలేదు. ఇక మామూలు మనిషిగా మారుటకు చాలాకాలము పట్టవచ్చని అనిపించింది.

చర్చి సభ్యులంతా బాధించిన గ్యాంగు వారిని ఏమిచేయాలని ప్రార్థించసాగారు. ఫ్రాన్సిస్‌గారు చెప్పిన ఒక్క మాటను బట్టి అందరూ బాధితులను క్షమించగలిగారు. ఆ తర్వాత ఉదయాన్నే ఫ్రాన్సిస్ పాస్టరుగారిని చంపిన వారిలో ఒకరిని పోలీసులు గాలించి పట్టుకున్నారు. వారు సంఘ సభ్యులను పిలిచి హంతకులను గూర్చి సాక్షం చెప్పమన్నారు. కాని సర్‌ప్రెసా పాస్టరుగారు "ఇది కొంచెము సమస్యా పూరితము. ఎందుకనగా చంబడిన ఫ్రాన్సిస్‌గారు బ్రతికారు. క్రీస్తు అనుచరులుగా మేము వ్యతిరేకంగా సాక్షమిచ్చి శిక్షించలేమని" తెలిపారు. పోలీసువారు చాలా ఉగ్రులయ్యారు. హంతకులకు శిక్షపడనిచో మరింతగా హింసకు పాల్పడగలరని భయపడ్డారు. 18 నెలలు కనీసం శిక్షింపబడినచో మంచిదని తలంచారు. చివరకు చర్చివారి అనుమతితో హంతకుని వదిలేసారు. ఎప్పుడైతే హంతకుడైన కుర్రవానిని క్షమించి వదిలివేసారో అప్పుడే ఫ్రాన్సిస్ పాస్టరుగారికి సంపూర్ణ స్వస్థత దొరికింది. ఆస్పత్రివారు ఫ్రాన్సిస్‌గారికి పూర్తి స్వస్థత కలిగినందున ఇంటికి పంపేసారు.

"కనికరము గలవారు ధన్యులు, వారు కనికరము పొందుదురు" (మత్తయి 5:7). ఈ వాక్యానుసారంగా కనికరంగల పాస్టరు ఫ్రాన్సిస్ స్వయంగా ఆస్పత్రికి వెళ్ళి హంతకుని దర్శించాడు. అతని క్షమ, దయను గ్రహించిన హంతకుని



హృదయం స్పందించింది క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాడు. విడుదలైన తర్వాత పాస్టరు సోర్సునందు చేరి నేడు పాస్టరుగా తీర్పీదు పొందుచున్నాడు. ఆ సంవత్సరము ఈస్టరు పండుగనాడు వేదికనలంకరించిన పాస్టరు ఫ్రాన్సిస్‌గారిని చూచిన సంఘస్తులంతా చనిపోయి పునరుద్ధాన దినాన సజీవంగా నిలిచిన అతని ప్రసంగము అవసరము లేదు "అతని జీవితమే ప్రసంగము" అని అరిచారు హల్లెలూయా. అదేరోజు రోలాండ్ అనే అమ్మాయితో అతని వివాహం జరిగింది.

ఇదే రీతిగా బందిపోటుల దాడికి గురైన మరొక వ్యక్తి లూయిస్‌గారు అతనిని కాల్చి రోడ్డుపై పడవేశారు. అతని వస్తువులు, ఇల్లు కూడా తగలబెట్టారు. అతని సంపదంతా ఒక అట్టపెట్టె మాత్రమే. అతి కౄరంగా అతనిని పెట్రోలుపోసి కాల్చినందుకు చాలా కోపోద్రేకంతో బాధపడ్డాడు. అతను విశ్వాసి కాడు, దయలేనివాడు. దొంగతనాలు చేస్తూ మనుష్యులను హింసించేవాడు. ఈ శ్రమ తర్వాత చాలా వినయంతో గర్వమంతా అణిగిపోగా, ఐడా అతనిని చేరి ఆదరించి క్రీస్తు ప్రేమ చూపింది. అతను మంచి స్నేహితుడయ్యాడు. ఐడా నిర్వహించే అనాధ ఆశ్రమములో 18 సంవత్సరాలకుపైగా ఉన్న వారికి స్థానం లేదు. కానీ అన్ని నియమాలు ఉల్లంఘించి, ఆశ్రమములో చేర్చుకున్నారు.

ఐడా సువార్త బోధించింది. క్రీస్తు పరలోకాన్ని వదలి ఆధిక్యతలన్నిటికి దూరమై పేదబాలుడుగా జన్మించి, వీధులలో కాలినడకపై తిరుగుతూ అనేకులకు ఆదరణ స్వస్థతనిచ్చిన గొప్ప దేవుడని చెప్పింది. క్రీస్తు కనికరం, ప్రేమ వర్ణింపలేనిదని సవివరంగా తెలిపింది. లూయిస్ పట్ల పరిస్థితులన్నీ తక్షణ ం సరికాలేదుగానీ చాలా క్లిష్టంగా ఉన్న పరిస్థితులు క్రమంగా ఐడా ప్రేమగల కార్యాలద్వారా క్రీస్తుకు దగ్గరయ్యాడు. క్రొత్తబట్టలు క్రొత్త ఇల్లు ఐడా లూయిస్‌కి బహూకరించింది. లూయిస్ క్రీస్తు బిడ్డగా మారి "అమ్మా ఐడా, నేను కూడా నీతో వీధుల్లో క్రీస్తు దేవుడని సాక్షమిస్తాను" "క్రీస్తువలె నన్ను కాల్చిన శత్రువులను పూర్తిగా క్షమించానని తెలియజేస్తాను" అన్నాడు. లూయిస్ చెప్పినట్లుగా గొప్ప రీతిగా గొప్పసాక్షిగా ఉండి క్రీస్తును ఘనపర్చాడు.

## క్రీస్తు సువాసనా ప్రభావము కృంగి, మరణాన్ని సమీపించిన వారిపై ఉంటుంది

ఐడా కొన్నిసార్లు మీటింగు జిరిపే స్థానాలు వెదకడంలో ప్రత్యేక స్థలాలు ఎన్నుకుంటుంది. వ్యభిచారులు నివసించే స్థలంలో కలిస్తే అక్కడ పాపంలో జీవించువారికి కనువిప్పు కలిగించాలని ఆపేక్ష దేవుని ఆరాధిస్తూ, ప్రార్థిస్తూ నమ్మకమైన ప్రేమ అందిస్తూ ఆ స్థానిక బాలికలను ఉద్దరించాలని ఐడా ఆశయం. పాతుకుపోయిన పాపం నుండి పరుగెత్తే పద్ధతి వారిలో లేదు. పాత అలవాట్లలోనే నిలచిపోతున్నారు. ఐడా వీరిని వారి పాపం నుండి మరలించాలంటే స్వల్ప కృషి చాలదని ఉపవాసం మాత్రమే శక్తినిస్తుందని 40 రోజులు ఉపవాసం ఉండదలచింది. ఐడాకు పాపం చాలా ఆకలిగా ఉండేది "ప్రభూ, నీవే ఏదోరీతిగా సహాయం చేయాలి. వీరి శరీరాన్ని అమ్ముకోనిరీతిగా వీరిని రక్షించండి. వారి హృదయ తలంపులు మార్చండి." అని ప్రార్థించింది.

అతి దయనీయ స్థితిలో పిన్నవయస్సులో 10,11,12 సంవత్సరాల వయస్సులో వీధిలోవారి శరీరాన్ని అమ్ముకొనుట చాలా బాధాకరమైన స్థితి. కనీసం కోకోకోలా బాటిల్ కొరకు కూడా శరీరాన్ని అమ్ముకొనుట ఐడాను బాధించేది. ఒకసారి ఆ ప్రాంతంలో మీటింగు జరిపి తిరిగివస్తున్న ఐడాను వెంబడించిన కొందరు బాలికలు "అమ్మా, ఇక మా శరీరాలను అమ్ముకొనుట మానివేస్తాము. ఇప్పుడు పడువు వృత్తిని పూర్తిగా అసహ్యించుకుంటున్నాము" అంటూ దుఃఖంతో తెలిపారు. ఐడా ఈ మాటలతో ఏడ్చుట ఆరంభించింది. పడుపువృత్తి చేసికొనే వారంతా మోకాళ్ళపైనుండి దేవునిని ఘనపరుస్తూ ఆరాధించారు. ఐడా ప్రార్థించసాగింది. "ప్రభువా, వీరిపట్ల నా బాధ్యత ఏమి? ఆ తర్వాత ఏమి చేయగలను?"

ఈ ఆడవారందరినీ మగపిల్లలతో ఒకే హాస్టలులో ఉంచుట క్షేమకరం కాదు. వీరందరికీ ఒక సంఘం సిద్ధపరిచి ఒక పాస్టరుగారిని నియమించి, క్రీస్తువలె పవిత్ర హృదయంతో సహకరించి సేవచేయుటకు ఏర్పాట్లు చేయాలని ఐడా సంకల్పించింది.



## ఊహించని రీతిలో పరిచయమైన యువకుడు

ఒకరోజు ఐడా ప్రార్థించిన తరువాత ముందుగా ఉన్న ప్రాంతాన్ని చూడాలని పించింది. తీరా అటు చూసేసరికి ఒక వ్యక్తి మురికిలో మోకరించి ప్రార్థన, ఆరాధన చేయుటలో లీనమయ్యాడు. అదెవరో అని గమనించగా ఇటీవల మారుమనస్సు పొంది సేవలో సహకరిస్తున్న లూయిస్‌గా ఐడా గ్రహించింది.

పాస్టరు కోర్సులో చేరి నేర్చుకోవాలని లూయిస్‌కి ఆశ ఉంది, ఐతే చదువుట వ్రాయుటకు తెలియనివాడైనందున అసంపూర్తిగా వదిలి వెనక్కు తిరిగి వచ్చేసాడు. కాని కనికరము ప్రేమగల క్రీస్తు అనుచరుడు. అతి దీనంగా ప్రార్థిస్తున్న భక్తిగల యవ్వనుడైన లూయిస్‌తో ఐడా మాట్లాడింది, "బాబూ, నీవు వ్యభిచారవృత్తిని వదిలిపెట్టిన ఈ బాలికలకు సంరక్షకునిగా పాస్టరుగా నీవు ఉంటావా?" ఈ అభ్యర్థన మోకాళ్ళపై ప్రార్థన చేసిన భంగిమలోనే ఐడా అడిగింది. ఒక్కసారిగా ఏడ్చుట ఆరంభించిన లూయిస్, గొంతు విప్పి చెప్పసాగాడు "ఇంత అద్భుతమైన సౌందర్యవంతమైన బాధ్యతను దేవుడు నాకివ్వనైయున్నాడా? ఇంత గొప్పగా నన్ను గౌరవించుటకు నా దేవుడు ఆశిస్తున్నాడా? నావంటి అనామకునికి ఇంతటి గొప్ప ప్రేమను చూపుటకు నేనేమాత్రపువాడిని" అంటూ ఐడా వైపు దీనంగా చూచాడు. లూయిస్‌లో కొట్టొచ్చిన మార్పు కనిపించింది. వింతైన వినయము అపార ప్రేమ పొంగిపొర్లాయి. పాస్టరుగా అంగీకరించాడు. తప్పక పడుపు వృత్తిగల భద్రతలేని స్త్రీలకు రక్షణ కాపరి తప్పక అవసరము లూయిస్‌కి గత పాపాల ఫలితంగా ఎయిడ్స్ వ్యాధి ఉండేది. దానివల్ల అతడు క్రీస్తును నమ్మిన తర్వాత చనిపోయినందున పరలోక వారసుడయ్యాడు. అతను లేని లోటు మరికొందరు విశ్వాసులు పూరించారు. ఆ వ్యభిచారం నుండి విడుదల పొందిన బాలికలకు కాపరిగా నూతన విశ్వాసులు ముందుకు వచ్చారు.

## హెలీనా జీవితగాథ

ఐడా జీవితంలో కనికరం గూర్చి నేర్పిన ప్రముఖ వ్యక్తి హెలీనా. ఆమెకు ఒక్క కాలు మాత్రమే ఉంది. హెలీనా జీవితం చాలా ఆశ్చర్యకరమైనది. ధన్యతలను గూర్చి అవగాహనలో జీవితాన్ని జీవించింది. ఒకరోజు ఐడా బృందము మాపుటో అనే ప్రాంతంలో వీధిలో కూర్చొనియున్నారు. అకస్మాత్తుగా తుపాకీ గుండ్లు

మోత వినిపించింది. దొంగతనము చేస్తున్న బాలురపై కాల్పులు జరిపే పోలీసు వారి నుండి తుపాకీ కాల్చిన చప్పుడు వినిపించింది. "అమ్మా ఐడా, నేను కారు దొంగిలించానండి, అందుకే నన్ను చంపేస్తున్నారు. రక్షించండి" అని అరిచాడు.

ఐడా వెంటనే జవాబిచ్చింది "బాబూ, నేను నిన్ను రక్షిస్తాను." వెంటనే ఐడా చేతుల్లో ముఖం దాచుకున్నాడు. భయంతో కంపిస్తున్నాడు. ఐడా వెంటనే "ప్రభువా నన్ను సంరక్షించు అతనిని మరణింపనీయకు" అని ప్రార్థించింది. ఐడా చేతుల్లో ఉండగానే పోలీస్ కాల్పుల్లో గాయపడి రక్తం కారుచుండగా ఐడా ఆస్పత్రికి తరలించింది. ఇదంతా ఒక బాలిక హెలీనా చూస్తూ, ఐడాను సమీపించింది. కన్నీళ్ళతో ఆమె చెక్కిళ్ళు తడిచి ఉన్నాయి. ఐడాను చేరి కూలబడింది. ఐడా మాట్లాడడానికి హెలీనాను కోరింది. ఆమె కూడా వీధిలో తిరిగే అల్లరిపిల్ల ఆమెకు ఒక్క కాలు మాత్రమే ఉంది.

ఐడాకు కుడి ప్రక్కగా గాయపడిన అబ్బాయి ఎడమ ప్రక్క ఒక్క కాలున్న హెలీనా కూలబడ్డారు. హెలీనా ఐడా మీద చూపిన కనికరం ఆమెను ఏడ పించింది. గతంలో కాల్పులలో హెలీనాకు కాలు పోయింది. స్వంతవారే తనను దూరం చేసికున్నారు. అమ్మమ్మకు ఈ అవిటి కాలితో హెలీనా భారమైపోతుందని హెలీనా అన్నలకు ఆమెను చంపెయ్యమని ఆజ్ఞలిచ్చింది. హెలీనా అన్నలు ఆమెను అడవిలోకి తీసికొనివెళ్ళి రాళ్ళతో కొట్టారు ఆ అడవిలో ఒంటరిగా వదలి ఎటో వెళ్ళిపోగా, హెలీనా ఒంటరిగా మిగిలిపోయింది. హెలీనా ఈ భయంకర నిరాదరణకై కోపోద్రిక్తురాలయింది.

హెలీనా చేసేది తోచక నేలపైబడి దొర్లిదొర్లి ఏడ్చింది. వారి ఇంటివారందరూ చావాలని శపించింది. అదే సమయంలో మంచి సమరయుడిగా ఒక దైవజనుడు అడవిలో ఆమెను కలిసాడు. ఆమెపై జాలిపడి, తీసికొనివచ్చి ఒక ఆస్పత్రిలో చేర్పించాడు. ఆమె కోలుకొనుటకు 9 నెలలు పట్టింది.

ఆస్పత్రి సిబ్బంది హెలీనాకు భోజనమిచ్చి పోషించుట కుదరదని చెప్పారు. తనవారెవరైనా భోజన సదుపాయం చేయాలని హెచ్చరించారు. హెలీనా అనాథ గనుక స్వల్ప భోజనంతోనే 9 నెలలు గడిపింది. ఆ నిస్సహాయ స్థితిలో భోజనానికి



తన శరీరాన్ని అమ్ముకోవడానికి తెగించింది. ఇది న్యాయమా? ఇది దేవుని ప్రేమ కాదు. ఇదెలా జరుగుతుంది? ఐడాకు ఇదొక అవకాశంగా భావించి, "అమ్మా, హెలీనా, నీపట్ల కనికరం కలిగి దయతో చూచే కన్నులుగల ఒక వ్యక్తి ఉన్నారు. ఆయనే యేసుక్రీస్తు రక్షకుడు" అని తెలిపింది. వెంటనే హెలీనా క్రీస్తును రక్షకునిగా ఆ రోడ్డుపైన ఆ క్షణంలో అంగీకరించింది. ఐడా నిర్వహించే అనాథాశ్రయంలో హెలీనాను చేర్చుకుంది.

క్రీస్తు ఎంత పాపినైనా చేర్చుకుంటాడు. ఆయన కళ్ళకు అందరూ సుందరంగా కనిపించగలరన్న ఐడా మాటలు హెలీనా నమ్మింది.

## ఎవరు ఎక్కువ క్షమను పొందుతారో వారు ఎక్కువ ప్రేమించగలరు

హెలీనా క్రీస్తు ప్రేమను గ్రహించేకొలది తనలో కరడుగట్టిన పగ, కక్ష తన స్వకీయులు చేసిన అన్యాయంపట్ల భావంలో మార్పు కలిగింది. కనికరం క్షమ చోటుచేసుకున్నాయి. ఆమెలో కలిగిన గొప్ప మార్పు చూచి ఐడా ఆశ్చర్యపడింది. ఐడా ఆస్పత్రి వారితో సంప్రదించి కృత్రిమ చెక్క కాలు ఏర్పాటు చేయించింది. కొంత కాలమయ్యాక ఆమె తన స్వకీయులను చేరి అమ్మమ్మకు, అన్నయ్యలకు క్రీస్తు ప్రేమను గూర్చి చెప్పాలని ఆశించి సెలవు కోరింది.

లూకా 7:47 విస్తారమైన పాపాలు చేసిన స్త్రీ పాపాలు క్షమించబడుటకు ఆధారంగా హెలీనా పాపాలు దేవుడు క్షమించాడు. ఆమె స్వకీయులంతా కఠినులు, వీరిని క్షమించదలించిన హెలీనా ప్రేమ గొప్పది. హెలీనా మెల్లగా ఆమె సహోదరుని రక్షణలోనికి తెచ్చింది. వారి అమ్మమ్మ భూతవైద్యం చేయు మాంత్రికురాలు ఆమె ప్రక్కనే చిన్న ఇంటిలో చేరి ఆమె ప్రేమతో అమ్మమ్మను క్రీస్తు ప్రేమలోనికి తేవాలని సాక్షిగా ఉంటుంది. ఆమె వ్యభిచార వృత్తి, బాధాకరమై జీవితానికి ముగింపు దొరికింది. ఒక విశ్వాసితో హెలీనాకు పెండ్లి కుదిరింది. ఎందరో అలంకరించిన వివాహపు వస్త్రాలతో ఆమె కడిగిన ముత్యమువలె ముచ్చటగా నిలిచింది.

దేవునికి ఇష్టమైన వ్యక్తిగా జీవిస్తున్న హెలీనా తనను చంపజూచిన అన్నలను క్షమించుటచే గొప్ప ఆశీర్వాదాన్ని పొందింది. నేడు తనదైన ఒక కుటుంబము, అందమైన సంతానంతో విశ్వాస జీవితాన్ని కొనసాగిస్తుంది. ఆమె పొందుచున్న

ప్రేమ, కనికరం ద్వారా అనేకులకు ఆశీర్వాదకరంగా ప్రేమ సుగంధాన్ని వెదజల్లుతుంది.

**ప్రార్థన :**

ప్రభూ, నీ సువాసనను అన్ని ప్రాంతాలలో వ్యాపింపజేయు కృపనీయండి, నా ఆత్మను నీ జీవముగల ఆత్మలో సంపూర్ణంగా ప్రవహింపజేయండి, నీ సన్నిధికాంతి నాపై ప్రసరింపజేసి నా ద్వారా ఆ దివ్యకాంతి ఇతరులకు చేరనీయండి, నా ద్వారా మీరు ప్రకాశించండి. ఎవరిని నేను సంధిస్తానో వారు నీ ప్రకాశాన్నిచూడగలుగు కృపనీయండి. నిన్ను మాత్రమే నాలో చూడాలి. నాతో నిరంతరము నిలిచి ఉండండి. అప్పుడు నీకాంతి అందరూచూచి స్తుతించాలి. నీవు ప్రేమించు రీతిని గ్రహించాలి. నా బోధలుకాక నా క్రియలు నా జీవితాన్ని బట్టి నన్ను ఒక పత్రికగా మార్చు. నీ జీవితమే ఒక ప్రసంగం కావాలి, నీపై నాకుగల నిండైన ప్రేమనుబట్టి అనేకులు ప్రభావితులు కావాలి. నీవే నాలో ఉండి జీవించు, ఆమెన్.



# ఆరు

## హృదయశుద్ధిగలవారు ధన్యులు

దేవుని సంపూర్ణ చిత్తం తెలుసికొంటూ, దేవునిలో సన్నిహితంగా జీవిస్తూ ఆయన స్వరూపంలోకి మారుట ప్రాముఖ్యమైనదని ధ్యానించుచున్నాము. దేవునితో మాట్లాడుచున్నామని భ్రమలో ఉండుట విశ్వాసికి తగదు. దేవునిలో నిలిచి ఫలించాలి. మన జీవిత గమ్యముగానీ, వృత్తిగానీ సుందరంగా రూపొందాలంటే, పరిశుద్ధ హృదయంతో ఇతరుల మేలు గురించి ఆలోచించగలుటయే. ముఖ్యంగా పేదలైన వారికొరకు రోజుకు 24 గంటలు ప్రార్థించుట, ప్రేమించుట, వారికి సహాయ కార్యక్రమాలు చేయుటకు తలపెట్టుటలో జీవితాన్ని గడపటం దేవునికి ఇష్టమైన పని. పేదలను ప్రేమించుటయే రోజూ చేయు కార్యక్రమము కావాలి. అది అపరిమిత ఆనందానందిస్తుంది. అవసరాలు ఎక్కువైనకొలదీ రోజూ సవాళ్ళు ఎక్కువ అవుతాయి. చెయ్యాల్సిన పనులు ఎక్కువ అవుతాయి. ఆకలి గొన్నవారి సంఖ్య పెరుగుతుంది.

ఆఫ్రికాలో పేదవారి మధ్య ఆత్మీయ అగ్నిజ్వాలలు చేలరేగుతున్నాయి. ఐదా దృష్టిలో వారి బృందమంతా బలహీనతలు గలవారైననూ దేవుడు అద్భుతంగా వారిని పేదల సేవలో ఉపయోగించుకొనుచున్నారు. దేవుని దయ కృప ఎన్నడూ తొలగిపోదు. ప్రతి ఉదయము దేవుని కృప నూతనమైనదియే.

> ‘‘అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదై యుండునట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు. ఎటుబోయినను శ్రమపడుచున్నను ఇరికింపబడువారము కాము

అపాయములో నున్నను కేవలము ఉపాయము లేనివారము కాము పడద్రోయబడినను నశించు వారము కాము. యేసు యొక్క జీవము మా శరీరమందు ప్రత్యక్షపరచ బడుటకై యేసుయొక్క మరణానుభవమును మా శరీరమందు ఎల్లప్పుడును వహించుకొనిపోవుచున్నాము" - 2 కొరింథీ 4:7

పౌలు తన స్వీయ సాక్ష్యాన్ని తెలియజేసాడు. హృదయ శుద్ధిగలవారు ధన్యులు అన్న మాటలో ఐడా సేవచేస్తున్న మెజాంబికన్ బాలబాలికలు అట్టివారే.

"ఐడాకు పరమానందాన్నిచ్చే దేవునిలో అతి ప్రాముఖ్యమైనవారు ఈ నిరుపేదలే. ఎందుకనగా వారికి దేవునిపట్ల ఆకలివుంది. వారే ఐడా జీవితానికి రోల్‌మోడల్స్, మార్గదర్శకులు. దేవుని ఆరాధించుటలో అతి సామాన్యులుగా దీనులుగా, పవిత్రులుగా నిలుచుటకు వీరి జీవితాలే ఆధారమని దేవునినుండి దూరము కాకుండా అతిపేదవారిగా జీవించడంలో ఆనందముందని ఐడా భావిస్తుంది. దేవుని రాజ్యాం ఈ చిన్నపిల్లవంటి హృదయం గలవారిదేనని ఐడా గ్రహించింది. దేవుని నుండి అనుదినము తాజా రొట్టె పొందాలని ఐడా ఆశించింది. ఆశగల ప్రాణాన్ని తృప్తిపరిచేది దేవుడే. ఆ స్థానిక పాస్టర్లను, సువార్తికులను అనేక దర్శనాలు, కలల ద్వారా దేవుడే దర్శించసాగాడు.

## క్రిస్పన్ బాలుని గాథ

ఐడా తన పరివారంలోగల భక్తిగల విశ్వాసులతో ఆరాధన ప్రార్థనలలో లీనమయినప్పుడు, ఒక బాలుడు క్రిస్‌పన్ 12 సంవత్సరాల వయస్సు గలవాడు దేవుని ఆరాధిస్తున్న సమయంలో ఒక దర్శనం పొందాడు. అతని హృదయంలో నుండి నల్లటి ఆకారము దూసుకొనివచ్చి బయటకు ఎగిరిపోయినట్లు గమనించాడు. వెంటనే దివ్యమైన తెల్లని కాంతి ఆవరించింది. ఒక మెల్లని స్వరం విన్నాడు. మనమంతా దేవునిలో అత్యధిక విజయాన్ని పొందు విజేతలం. ఆ పసిబాలునికి అర్థం తెలియక ఐడాను చేరి దర్శన అర్థము తెలపమని అర్థించాడు. అతడు పరిశుద్ధాత్మతో ప్రేరేపణ పొందినవాడై కన్నీరు కార్చుట ఆరంభించాడు. ఈ అనుభవం పొందుట వల్ల ఐడా, ఆమె బృందం కాస్త ఊరట చెందారు.



ఎన్నో మూలుగులతో చేసిన ప్రార్థనలు గుండెతో చేసిన రోదన, నిరుత్సాహాలు, నిరాదరణ లతో నిండిన బాధలతో చేవేసిన ప్రార్థనా ఫలితమే. ఈ పరిశుద్ధాత్మ ఉనికి, ఉజ్జీవాన్ని ఆత్మ పరిచర్యను చూడగలిగారు. ఈ గొప్ప ఆత్మీయ పోరాటాల్లో పసిబాలుని విశ్వాసము అందరికి కావాలని ఈ క్రిస్మస్ అనుభవం నేర్పింది.

క్రొత్త ఉజ్జీవము, ఉత్సాహం అంతటా అలముకుంది. శ్రమలు బాధలవైపు చూడక క్రీస్తు ముఖాన్ని చూడాలనే కోరిక కలిగింది. దేవుని గొప్ప సౌందర్యాన్ని సిలువలో చూపిన ప్రేమను తేరిచూడాలని ఆశించారు. క్రీస్తు సువార్త, ఆయన కృప చాలును అని అందరూ భావించారు. ఆ పసి బాలుని ద్వారా దేవుని వర్తమానం సరియైనదేనని నమ్మారు. వారంతా క్రీస్తునందు అత్యధిక విజయాన్ని పొందుటకు ఆధిక్యత గలవారమని కూడా అందరూ క్రిస్‌పన్ చుట్టూ విశ్వసించారు. ఆ మట్టి నేలపై చేరి ప్రార్థించమని ఆ బాలుని ప్రోత్సహించారు. కన్నీరు ప్రవాహమై కారు చుండగా ఆత్మతో ప్రార్థించి ఆరాధించాడు.

ఆ తర్వాత ఆరు నెలలు ఐడా బృందంతో కాలాన్ని గడిపాడు. అతనికి ఏమాత్రం బైబిలు జ్ఞానం తెలియదు. ఆ రోజుల్లో ఐడా సేవా ప్రాంతాన్ని దర్శించాలని అమెరికా నుండి ఒక విజిటర్ వేంచేసాడు. ఐడా స్వంత కార్యాలు చూచుకుంటున్న శారా కోసం ప్రార్థించి ప్రవచన వరం కోసం కనిపెట్టారు. ఆ తర్వాత శారా కూడా ఇంగ్లీషులో ప్రవచించింది. శారా కొరకు నూతన ఆయుధాన్ని అందించుచున్న దేవుని కృపను గూర్చి తెలిపింది. క్రిస్‌పెన్‌కు ఏమాత్రం బైబిలు జ్ఞానం గానీ ఇంగ్లీషుగాని తెలియదు.

శారా చెప్పిన మాటలన్నీ పోర్చుగ్రీసు భాషలో ఆ మట్టిలో కూర్చుని క్రిస్‌పెన్ అందరితో చెప్పు విధానం ఆశ్చర్యపర్చింది. ఇద్దరి వ్యక్తులు, రెండు తరాలవారు, రెండు ఖండాల నుండి వచ్చినవారు, రెండు విభిన్న భాషలు మాట్లాడువారు, వారికి పరిశుద్ధాత్మ భాష తెలిసింది, కలిసింది వీరు ప్రేమించేది ఒకే దేవుడిని. క్రీస్తులో ముందుకు కొనసాగుటకు ఈ అనుభవం ఎంతో సహకరించింది. "సముద్రము జలములతో నిండినట్లు భూమి యెహోవా మహత్యమును జ్ఞానముతో నిండి యుండును" (హబక్కూకు 2:14).

నేడు దేవుని అపార ప్రేమ పొంగిపొరలుచు మొజాంబిక్ ప్రాంతంలో ఉన్న

పేదను అనాథలగు విధవరాళ్ళపై ప్రవహిస్తుంది. గనుక అనేకులు తరలివచ్చి క్రీస్తును స్వీయ రక్షకునిగా స్వీకరిస్తున్నారు. పవిత్ర హృదయంలోనున్న పేదవారు శుద్ధహృదయంతో ప్రభువుని ప్రేమిస్తున్నందున క్రీస్తు ఆహ్వానించే వివాహ విందుకు చేరవలసింది ఇట్టివారే. పసిపిల్లల వంటివారిదే పరలోక రాజ్యమని ప్రభువు పలికారు. వీరి అనుభవాన్నిబట్టి ఐడా బృందము క్రీస్తు హృదయాన్ని గట్టిగా హత్తుకొనియుండి ఆయనతో తీయని అనుభూతిని చవిచూడగలుగుతున్నామని సాక్షమిస్తున్నారు.

మనకు ఆశ్రయమైన క్రీస్తులో విశ్రాంతి లభిస్తుంది. అదే స్థలంలో పరుండగా క్రీస్తు సందేశమిచ్చువరకు వేచియుండి ఆ పిదప లేచి నిలబడగలము. దేవుని ప్రసన్నత అనుభవించి లేచినప్పుడే జనములు పరిగెత్తి మన చెంతకు వచ్చి, క్రీస్తు సువార్త గ్రహిస్తారు.

## పవిత్ర హృదయమే పసిపిల్లల తాళంచెవి

భవిష్యత్తులో మనము దేవునినెట్లు ఎదుర్కోగలమో వివరించారు. ఆయన కనిపించినపుడు ఆయనను పోలియుందుము.

దేవుడు మనలని శుద్ధీకరించాలంటే పరలోకం చేరేవరకు కనిపెట్టనవసరము లేదు. మనము శ్రద్ధగా ప్రార్థించి పొందగలము. మనలో దాగిన పాపాలను గూర్చి, కుళ్ళిపోయిన ఆశయాలు అబద్ధపు ఊహలన్నిటినుండి విడుదల పొందా లంటే ప్రార్థన అవసరము. ఐడా అనుభవంలో ఒకే వాంఛ ఉంది. తన హృదయము ప్రేమతో పవిత్రీకరించుకోవాలని ఆ ప్రేమ జ్వాల ద్వారా తన హృదయంలో దాగిన ఆశయాలన్నీ దహించబడాలి. ఎందుకంటే దహించబడి పరిశుద్ధపరచబడిన హృదయంలో దేవుని ముఖాన్ని అతి స్పష్టంగా చూడగలమని ఐడా భావం.

అంతేకాదు, పరిశుద్ధాత్మతో పూర్తిగా నింపబడి, దేవుని నీడలో దాగి ఉండాలనే ఐడా వాంఛ. ప్రతి వ్యక్తి దేవుని హృదయమనే దాగిన చోటులో మహిమగల స్థలములో ఆయన స్వరూపంలో ఆయన గుణలక్షణాలతో దేవుని కుమార్తెలు కుమారులుగా తీర్చబడాలని ఐడా కోరిక. ఆయనలో చరిస్తూ, జీవిస్తూ, ఊపిరి కలిగియుండి, క్రీస్తువలె జీవించుట దేవుని చిత్తము. స్పష్టముగా



పవిత్రమైన హృదయాలతో ముఖాముఖిగా అప్పుడు క్రీస్తును చూగలము. క్రీస్తు కళ్ళలో గల ప్రేమ, కాంతి గల జ్వాలను ఏ నదీజలాలు ఆర్పలేవు. ఐడా పరలోక దర్శనంలో తరచుగా దేవుని కండ్లను చూస్తుంది. దేవుని హృదయం వైపు మన దృష్టి నిలపాలి. దేవుని ముఖంపై దృష్టి సారించి కళ్ళలో కళ్ళుపెట్టి చూడగలిగితే మన హృదయాన్ని ఆయన శుద్ధిచేస్తాడు.

## అగ్ని జ్వాలలవంటి కండ్లు గలవాడు క్రీస్తు

"ప్రేమ మరణమంత బలవంతమైనది, ఈర్ష్య పాతాళమంత కఠోర మైనది. దాని జ్వాలలు అగ్నిజ్వాలా సమములు. అది యెహోవా పుట్టించు జ్వాల, నీ హృదయము మీద నన్ను నామాక్షరముగా ఉంచుము. నీ భుజమునకు నామాక్షరముగా నన్నుంచుము. అగాధసముద్ర జలము ప్రేమను ఆర్పజాలదు. నదీప్రవాహములు దాని ముంచివేయజాలవు. ప్రేమకై యొకడు తన స్వాస్థ్యమంత ఇచ్చినను తిరస్కారముతో అతడు త్రోసివేయబడును" – పరమ 8:6–7

ఎందుకంటే, ప్రేమకు మరణానికి ఉన్నంత బలం ఉంది. ఈర్ష్యవల్ల కలిగే రోషం మృత్యులోకంతో సమమైన తీవ్రత గలది. అది ప్రజ్వలిస్తుంది. అది అగ్ని జ్వాలల్లాగా మండుతుంది. అందుకే మనకళ్ళు దేవుని వైపు చూడాలి. మన కళ్ళలోకి చూస్తున్న వారికి క్రీస్తు కళ్ళు కనిపించేంతటి పవిత్రత మనలో నిలవాలి. ఆయన కళ్ళు, ఆయన చెవులు కలిగినవారమైతే ఈ లోకంలో నశించు ఆత్మలను గుర్తించి గ్రహించగలము. ఐడాకు ఒక దర్శనం కలిగింది. ఇద్దరు దేవదూతలు కనిపించారు. భూలోకంలో దేశాలన్నీ చెరొక వైపునుండి చూపించుచూ పైకి ఎగురుచుండుట చూచింది. బంగారు నూనెను దూతలు ఐడాకు అందించారు.

ఎన్నో వేలమంది వ్యాధులలో కృంగినవారిగా మరణానికి సిద్ధమయినవారు కనిపించారు. ఆ నూనెను తేనెవలె ప్రజలపై జల్లుటకు ఐడాను ఆదేశించారు. ఎవరెవరిపై ఆ నూనె పడిందో వారంతా ఈ స్వస్థత పొందారు. దేవుడు లోకాన్నంతటినీ ప్రేమించే పెద్ద హృదయం గలవాడని స్పష్టంగా ఆ జనాలను చూచి ఐడా గ్రహించింది.

## ఆర్సెనియో

మొజాంబిక్ ప్రాంతంలో ఐడా అతిగా ప్రేమించిన వ్యక్తులలో ఆర్సెనియో అనే కుప్పతొట్టిపై పడిన అనాథ ఒకడు. వీనిని ఐడా చేతిపైకి లేవనెత్తింది. అతని కళ్ళలో క్రీస్తు ప్రేమగల కళ్ళను చూచింది.

అతనిని బట్టి మన హృదయాలను దేవుడెలా శుద్ధిచేయగలడో ఐడా పూర్తిగా గ్రహించింది. ప్రపంచంలో అతి పేద ప్రాంతపు చెత్తలో దొరికిన ఆణిముత్యమే ఈ బాలుడు. అతనికి దయ్యాల శక్తి ఉంది. అనేక పాస్టర్లను ఒక త్రోపుతో తోసేసేవాడు. వాడిని చేతుల్లోకి తీసికొని అతని హృదయాన్ని మార్చమని మెల్లగా ఐడా ప్రార్థించేది. క్రమంగా అతనికి దయ్యాల నుండి విడుదల కలిగింది. ఐడా దృష్టిలో దేవునికి అతనిపట్ల ప్రత్యేక ప్రణాళిక ఉందని తెలిసింది.

ఒకరోజు ఆరాధనా సమయంలో ఐడా ఆమె బృందము జింపెటోలో ప్రార్థిస్తున్నారు. చిన్న బాలుడైన ఆర్సేనియో సాస్టాంగ ప్రమాణం చేస్తున్నట్లు ఇసుకపై తల ఆనించి, దుఃఖంతో ఆరాధిస్తూ కనిపించాడు. ఏడుస్తూ సన్నగా వణుకుతున్నాడు. చుట్టూ చేరిన విశ్వాసులంతా గంటల తరబడి గమనిస్తూనే ఉన్నారు. అసలు లేవడానికి ఇష్టపడినట్లుగా కాక అదే స్థితిలో ఉన్న బాలుని గూర్చి ఐడా ప్రసంగిస్తుండగా విషయం తెలిపారు “ఇప్పుడేమి చేయాలి?”

ఐడా కూడా గతంలో ఇదే అనుభవాన్ని పొందింది. కనుక ఈ అనుభవం తప్పక పరిశుద్ధాత్మ ప్రత్యక్షతగా భావించి “అతనిని అట్లే ఆరాధించనీయండి. పిల్లలందరిలో ఈ చిన్నవానిని దేవుడు దర్శించాడంటే అతనిలో విరిగి నలిగిన హృదయము, ఆత్మ విషయమై ఆకలి, దేవుని తెలిసికోవాలన్న తపన దేవునిపై ప్రేమ అతని హృదయం నిండుగా, చాలా అధికంగా కలుగుతాయి. ఆర్సెనియో అతని తల్లిదండ్రులను పూర్తిగా క్షమించాడు. వారు అతనిని పోషించలేక చెత్తకుండీ దగ్గర వదిలివేసారు.

తండ్రి ప్రేమకై నోచుకోనివాడై పరలోకపు తండ్రిని మరింత ప్రేమించసాగాడు. సర్వసృష్టిని సృజించిన గొప్ప దేవుడు పేద చిన్నారిని దర్శించాడు. అందుకై నేలపైపడి ఆరాధిస్తున్నాడు. ఆ సాయంత్రం ఐడా మెల్లగా అతనిని చేరి కదిపింది.



కదలలేదు. వెంటనే కొందరు కలిసి తన గది వరకు మోసారు. అతని పరుపుపై పరుండజేసారు దుప్పటి కప్పారు. అతనిపైగా వంగి బుగ్గపై ముద్దుపెట్టుకొని “రేపు వచ్చి చూస్తానులే” అని ఐడా చెప్పి వెళ్ళిపోయింది. ఆ ఉదయానే పిల్లలందరితో ఆడుతూ కనపడిన ఐడాను చూచి ఆర్సెనియో పరుగెత్తివచ్చి ఆమె కౌగిలిలో చేరాడు.

ఐడా వెంటనే అతనిని చూచి నీ ముఖం చాలా ప్రకాశిస్తుంది అని తెలిపింది. అతను వెంటనే “అమ్మా, నేను యేసును చూచాను” అన్నాడు. “నీవు దేవుని చూస్తే ఆనందించాలి కదా! ఎందుకు ఏడుస్తున్నావు?” అని ఐడా అడిగింది. ఆ ప్రశ్నకు జవాబు ఎజ్రా ప్రార్థించిన అనుభవాన్ని జ్ఞప్తికి తెస్తుంది. “అమ్మా నేను మొజాంబిక్ ప్రజలందరి పాపాల కొరకు క్షమాపణ ప్రార్థన చేసానండి” అని వినయంగా చెబుతూ, “యేసు నాకు జవాబిచ్చారండి. నా దగ్గరకు వచ్చిన వారినందరినీ నేను క్షమించగలను” అన్నాడు ఎంత గొప్ప జవాబు!

## “నేను యేసును చూశాను”

నేడు ఆ బాలుడు పెద్దవాడయి పేదవారికి ట్రక్ నడుపుతూ పొదల మధ్య జీవిస్తున్నాడు. అతని జీవితము ముఖము వెలుగుతో ప్రకాశిస్తూ ఉంటుంది. ఎన్నో వేలమంది మధ్య నిలిచి నిర్భయంగా సాక్షమివ్వగలడు. అతని హృదయము ఎల్లపుడు తనను చెత్తతొట్టి వద్ద వదిలిపెట్టి వెళ్ళిపోయిన తల్లిదండ్రుల కొరకు ఆక్రోశిస్తుంది. అతనికి దేవుడు ప్రత్యక్షమైనప్పటినుండి అతనొక అనాధను కాదనే నిబ్బరం ఏర్పడింది. అద్భుతాలు, ఆశ్చర్య కార్యాలు, సూచక క్రియలు కేవలము భక్తి పరులకే పరిమితం కాదని అతను గ్రహించాడు.

అతను వేదిక ఎక్కి ప్రసంగిస్తున్నపుడు పరలోకపు తండ్రి పరవశుడై వింటూ శ్రోతలను పరవశులను చేస్తున్నాడనిపిస్తుంది. శ్రావ్యంగా పాడుతూ ఘనంగా దేవుని ఆరాధిస్తాడు. అతనిపై శత్రువులు రాళ్ళు కూడా రువ్వుతాడు. అతను ఏమాత్రము లక్ష్యపెట్టడు. అతను చేతులుంచి రోగుల కొరకు ప్రార్థిస్తే తక్షణ స్వస్థతలు జరుగుచున్నాయి. హల్లెలూయా. ఎంతటి పేదబాలునిపై గొప్ప దేవుని కృప ఎంత అపారమో ప్రతి విశ్వాసి గ్రహించాలి.

"గుండె చెదరినవారిని బాగు చేయువాడనీ, దేవునికి స్తోత్రగానము చేయుటయే మంచిది. మనమందరము స్తుతిగానము చేయుటయే మంచిది."

బురదగల ఊబినుండి నన్ను పైకిలేవనెత్తెను, నాశనకరమగు గుంటలో నుండి చెత్తకుప్ప నుండి లేవనెత్తి, దీనులను సింహాసనముపై నిలువబెట్టుటకు నలిగిన వారిని దృఢపరుచుటకు బూడిదను ప్రతిగా పూదండనిచ్చుటకు దేవుని సంకల్పం స్పష్టంగా బీదలైన ఆఫ్రికా ప్రజల మధ్య ఐడా స్పష్టంగా నెరవేర్పు చూచి సాక్షము వ్రాసింది. ఆర్సెనియో స్వకీయులచే నిరాకరించబడినను దేవుడు తన బిడ్డ ఐడా ద్వారా తన కౌగిలిలో చేర్చుకొని దర్శనమిచ్చి దేవుని ప్రేమగ్ని జ్వాలచే ప్రకాశిస్తున్నాడు. బాధాకరమైన అనుభవాల్లో దేవుని కృపతో స్థిరంగా నిలబడు చున్నాడు.

మాంసపు హృదయమిచ్చారు (యెహెజ్కేలు 36:26). ఈ అనామకుని గూర్చి చాలామందికి తెలియకపోవచ్చు సృష్టికర్త సర్వాంతర్యామికి చిన్న ప్రాణి పట్ల గొప్ప ఆసక్తి ఉందని తెలుస్తుంది. అతని గొప్ప దర్శనముతో క్రీస్తును ముఖాముఖీగా చూచాడు. అతని దేశం గూర్చి ప్రార్థించి దేవుని చేరిన వారిని క్షమించగలడనే వాగ్దానం పొందాడు.

## ఆరాధనలో గల జీవాత్మ

అందుకతడు - కుమారుడా, నీవెల్లప్పుడును నాతోకూడ ఉన్నావు నావన్నియు నీవి" -
లూకా 15:31

ఐడా సేవ చేస్తున్న ప్రాంతాలలో అనాధ ఆశ్రమాలు అని పేరు పెట్టుటకు ఇష్టపడదు. వారికి ఎన్నటికీ అనాధలు కారు. పరలోకపు తండ్రి వారి పోషకుడు. అందుచే "ఆనంద గ్రామము" అని పేరు పెట్టింది. ఐడా కెనడాలో ఉన్నపుడు దేవుని దర్శనం పొందిన రోజుల్లో 7 రాత్రిళ్ళు, 7 పగళ్ళు నేలపై పడిఉంది. ఆమె భర్త రోలెండ్‌గారు ఎఫిసీ పత్రిక చదివి వినిపించేవారు. చనిపోతున్న పసివారైన ఆఫ్రికా బిడ్డల సంరక్షణా భారం దేవుడు ఆమెపై ఉంచాడు.



ఎన్నో వేలమంది అతిపేదలైన పసిపిల్లల బాధ్యతను స్వీకరించుటలో పరలోకపు తండ్రికి మానవాళిపై గల అపార ప్రేమను, అనంతమైన కృపను స్పష్టంగా గ్రహించు నేర్పు ఐడాకి ఇచ్చారు. దేవుడే స్వయంగా మాట్లాడాడు. "అమ్మా ఐడా, దత్తపుత్రాత్మ నీకు ఇస్తున్నాను బిడ్డలందరినీ నీవే పోషించాలి, వారికి అండగా ఉండాలి. మరణావస్థలో ఉన్న పసివారిని నీకు అప్పగిస్తున్నాననే బాధ్యత సంపూర్ణ విధేయతతో భక్తితో ఐడా అంగీకరించి కొనసాగిస్తుంది.

తప్పిపోయిన కుమారుని చేర్చుకున్న తండ్రి హృదయ ప్రేమను పూర్తిగా ఐడా గ్రహించింది. ప్రతి విశ్వాసి గ్రహించాలనే క్రీస్తు ఆ ఉపమానాన్ని తెలియ జేసాడు. జగత్తు పునాది వేయబడకముందే మనలను ఏర్పాటుచేసుకున్నాడు. తన ప్రియునియందు ఉచితముగా ఆయా దయా సంకల్పము చొప్పున ఏర్పరచు కొన్నాడు. క్రీస్తు సిలువలో పూర్తిచేసిన సంపూర్ణ యాగము చొప్పున పరలోక ఆశీర్వాదాలన్నీ పొందుటకు అర్హులుగా చేసాడు. విశ్వాసము ద్వారా పరలోక ధన్యత పొందుటకు అర్హులమని ధైర్యంగా జీవించవలసినవారము.

## దేవుని ఫ్రిజ్‌పై ప్రతి ఒక్కరి ఫొటో నిలిచియుంటుంది

అనాధ పేదబాలుడైన ఆర్సినియో హృదయశుద్ధి గలవాడగుటవల్ల దేవుని చూచు ధన్యత పొందుటయే కాదు, అతని పసిపిల్లవాడి విశ్వాసము అంచంచల దీక్షగల ప్రేమ తపన అతనిని దేవుడు ఉపయోగించుటకు సహాయపడ్డాయి. పరలోకపు తండ్రి తనను ఏమాత్రం నిరాకరించరనే నమ్మకంతో, పరిశుద్ధాత్మచే ముద్రించబడి విశ్వాసముతో దేవుని గృపాసనానికి ధైర్యంగా ఏ సమయమైన ఏ స్థితికైనా యేసును సమీపించుటకు ధైర్యంగా నిలుస్తున్నాడు.

ఐడా మొజాంబిక్ బాలబాలికలను అనాధలుగా ఉన్నపుడు స్వీకరించి వారికి ఏర్పరచబడిన ఇంటికి చేర్చినపుడు వారెంతో దీనస్థితిలో, మురికితో, కంపుకొట్టువారై తలనిండా పేలతో, ముట్టుకొనుటకు అసహ్యపడేవారిగా ఉండేవారు. ప్రప్రథమంగా బిడియంగా, పిరికిగా, బిక్కుబిక్కుమంటూ గడిపేవారు. దేవుని తొడపై ధైర్యంగా కూర్చొనుటకు అర్హులమని అప్పట్లో వారికి తెలియదు అందుకై ఐడా చక్కని ప్రణాళికలో పాత బాలురులను క్రొత్త వారితో కలిపి ప్రతి 8 మందితో పాటు 8 మంది కలసి ఒక గదిలో నివసించుటకు ఏర్పాటు

చేసింది. పాలు, రొట్టె, భోజనము వారికై ఉన్నాయని గ్రహించుటకు క్రొత్తవారికి కాలం పట్టేది. గతంలో వారు దొంగతనం చేసినపుడు ఆహారం దొరికేది, లేదా కూలిపనిచేసి సంపాదిస్తే రొట్టె కొనే అర్హత కలిగేది. కానీ ఈ క్రొత్త సమృద్ధి సదుపాయం వారిని ఆనంద భరితులను చేసేది. వీరంతా తాము దేవునిచే పిలువబడిన, ఏర్పరచబడిన జనాంగమని అర్థం చేసుకోలేక పోయేవారు. ఇది పరిశుద్ధాత్మ వరం ద్వారా అందుకున్న గొప్ప అనుభవంగా వ్గ్గా గ్రహించేవారు.

దేవునిచే ఎన్నుకొనబడిన కొందరు వ్యక్తులు పరలోక తండ్రికి వారసులమని గ్రహించగలరు. ఐడాకు స్వంతబిడ్డలు ఇద్దరున్నారు ఎలిషా, క్రిస్టరిన్. వీరు దేవుడు ఆమెకిచ్చిన బహుమానాలు. “ఎందుకిలా పుట్టారు? అని ఆమె ప్రశ్నించదు. దేవుడిచ్చాడు అంతే. తన శరీరంలో నుండి ఉద్భవించినవారు. వారేమి చేసినా ఆమెకు ఇష్టమే. ఆమె హృదయాన్ని రంజింపజేస్తారు. ఇక పెంచుకున్న బిడ్డలను మనమే ఎన్నుకుంటాము. అదొక విభిన్న అనుభవము. ఇలా పెంచుకొన్న పిల్లలను గూర్చి ఐడా గత 14 సంవత్సరాలు స్టడీ చేసింది.

దేవుని అత్యంత కృపతో ఆత్మీయంగా అనాథలుగా ఉన్న పేదవారిని వెదకి చేర్చుకొని పరలోక వారసులను చేయుటయే ప్రతి విశ్వాసి కర్తవ్యము. మీరున్న స్థితిలో ఇది చిన్న విషయంగా తోచవచ్చుగానీ, మీ చుట్టుప్రక్కలనున్న దిక్కులేని వారంతా దేవుని దృష్టిలో అతి విలువైన ప్రజలు. మనము లోకంలో పేదవారికి చేసే సేవాకార్యక్రమాలు ఒక చిన్న పిల్లవాడు కాగితంపై పటాలు గీచి, రంగులు వేస్తూ పిచ్చి గీతలుగా కనిపించవచ్చు. ఆ పరలోకనాథుడు పటాలని చూస్తూ “అహో అద్భుతంగా గీసావు, అది అత్యంత సుందరంగా ఉంది” అంటాడు.

నేను నా ఫ్రిడ్జ్‌మీద దాచుకుని చూచి ఆనందిస్తాను అని ప్రశంసిస్తారు. ఇదే ప్రభువు సేవలో ఆనందం. దీన స్థితిలో ఉన్న హృదయాల పరివర్తననుబట్టి క్రమంగా వారు పరలోక రాజ్యాన్ని గూర్చి గ్రహించక దొంగలైనవారు. నేడు గొప్ప క్రైస్తవ లీడర్లుగా గ్రామాలలో సేవచేయుట ఆశ్చర్యపరుస్తుంది. పోలీసులకు మనుష్యులకు భయపడి దాక్కొను గతి పోయింది. ధైర్యంగా పవిత్ర హృదయాలతో పదిమంది ముందు నిలిచి ప్రార్థించి ఆరాధిస్తూ సువార్త చాటగల విశ్వాసులుగా నిలబడుతున్నారు.



## సేవకుని నుండి స్వకీయునిగా అనాథ స్థితినుండి అర్హతగల వారసులుగా మార్చగలరు

## రామ్‌దాన్ గాథ

మొజాంబిక్ పిల్లలలో ఒకడైన రామ్‌దాన్ మూర్ఖునిగా ప్రవర్తించేవాడు. కనబడిన వారిని కొరికి కొట్టి హించేవాడు. అతనికి బాల్యంలో చాలా బాధాకరమైన అనుభవాలెన్నో ఉండేవి. ప్రేమ అంటే ఏమిటో అతనికి తెలియదు. ఎవ్వరూ ప్రేమ పంచలేదు. అతనొక మహమ్మదీయ కుటుంబంలో జన్మించాడు. అతనికి తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోయారు. చాలా సిగ్గుతో బిడియంగా జీవించేవాడు. ఎవరి కళ్ళల్లోకి ధైర్యంగా చూచేవాడు కాదు.

ఐడా కుటుంబంలో ప్రేమబంధం ఏర్పడుతుందని, అంత ప్రముఖుల పరిచయం లభ్యం కాగలదని కలలో కూడా ఊహించలేదు. రామ్‌దాన్ ఏనాడు కోకో కోలా త్రాగలేదు, అంతేకాదు ఫ్రిడ్జ్ అంటే ఏమిటో, దానిలో ఏముందో తెలియదు. ఐడా అతని చేతితో పట్టుకొని ఫ్రిడ్జ్ వద్దకు తెచ్చి “బాబూ కోకోకోలా ఉండేది దీనిలోనే. ఎప్పుడేది అవసరమైతే అది తీసికోవచ్చు. నీకు ధైర్యం కొరకు నీ కళ్ళల్లోకి చూచి మట్లాడగలను. నేను నిన్ను ప్రేమిస్తున్నాను నీ కొరకొక పాట పాడనా” అంది ఐడా.

మెల్లగా దేవుడతని చిన్ని హృదయాన్ని కదిలించసాగాడు. చాలాసార్లు దేవుని విషయాల్లో ఆ పసిపిల్లవానివలె భావిస్తాము. నేను నిజంగా ఆ ఫ్రిడ్జ్ ముట్టుకోడానికి అనుమతి పొందానా? తలుపు తీసికొని క్రీస్తు రక్తాన్ని త్రాగుటకు సిద్ధమేనా? దేవుడు నిజంగా నన్ను ప్రేమిస్తున్నాడా? ఈ రీతిగా ఉన్న న్యూనతా భావాలని దేవుడే సరిచేసి మార్చగల ధైర్యంగల హృదయాన్ని ప్రసాదిస్తాడు. అనాథలమని మర్చిపోగలము. ఒకరోజు రామదాన్ ధైర్యంతో ఫ్రిడ్జ్‌లో వస్తువులన్నీ ఉపయోగించ సాగాడు. ఆతనిలో ఎంతో ఆనందం వెల్లివిరిసింది. ఇదే రీతిగా దేవుని ఇంటిలో కుమార్తెలుగా, కుమారులుగా మనకు హక్కు ఉంది.

## స్వగృహానికి స్వాగతం

ఆయన శాంతితో సంతోషంలో, ఆయన ఓర్పులో, దీర్ఘశాంతంతో ఆయన

స్వస్థతలో ఆయన సమృద్ధితో భాగస్వామ్యముంది. దేవునితో సన్నిహితంగా మెలగుచూ ఆయన రహస్య స్వస్థతల్లో చనువుగా చలించే ఆధిక్యత కలిగి ఉన్నామని నమ్మాలి. ఇంటికి ఆహ్వానం నిజంగా మన మనవులన్నీ దేవుడు ఆలకిస్తాడా లేదు అని అపనమ్మకం ఉండరాదు. "ప్రేమలో భయము ఉండదు. పరిపూర్ణ ప్రేమ భయాన్ని పోగొడుతుంది. భయమువల్ల శిక్షకు ప్రభావితం కాగలము. ప్రేమలో పరిపూర్ణులుగా ఉండాలంటే భయముండరాదు అని యోహాను 4:18 చెబుతున్నది.

ఒక్కొక్కసారి అనాధ భావాలతో దేవుడు ఫ్రిడ్జ్ ముట్టుకుంటే తంతారని భయంగా ఆత్మన్యూనతా భావంతో ఉంటారు. ఈ భావాలు కలవారు సణుగుచూ ఉంటారు. దేవుడు వారందరినీ ఎక్కువ ప్రేమిస్తున్నాడు, అంటూ ఇతరులతో పోల్చుకొని బాధపడుట పరిపాటి. దేవుని పరిపూర్ణ ప్రేమలో నింపబడినవారు ఇతరులను తమకంటే యోగ్యులుగా ఎంచుకొని ప్రేమిస్తారు. దేవుని ఇంటిలో సమృద్ధి ఎక్కువ అని నమ్ముతారు. క్రీస్తు ప్రేమను బట్టి అన్నీ పొందుకోగలరు. అందుకే దేవుడు విందుకు ఇంటికి ఆహ్వానిస్తున్నాడు. దేవునికి ప్రియ కుమార్తెలు, కుమారులనే భావాన్ని మనలో కలిగించి చూపు భావాన్నీ తొలగిస్తారు. తప్పిపోయిన కుమారుని కథలో "కుమారుడా, నావన్నీ నీవే, అనుభవించు" అంటూ ఆహ్వానించి ఆదరిస్తాడు దేవుడు అందరినీ ప్రేమించు గొప్పవాడు.

## అమెరికా వంటి అగ్రదేశాలలో అనాధల మనస్సు కనిపిస్తుంది

మన హృదయాలన్నీ పరిశుద్ధంగా ఉంచుకోవాలి. దేవుని చూడాలి. ఒంటరిగా జీవించగలమనే ధీమా, కొంటెకోరికల తత్వము, అనాధ తత్వము చాలామందిలో పాతుకొని పోయివుంటుంది. అనాధ తత్వమంటే, దేవుడు మనకంటె ఎదుటివారినే ఎక్కువ ప్రేమిస్తున్నారనే ఆత్మ నూనతా భావాలు కల్గియుండుట. మనము చేస్తున్న పనులను బట్టియే ప్రతిఫలం దొరుకుతుందనియు, ఇతరుల ప్రగతి పట్ల, పగ, అసూయ, పోటీతత్వం మనస్సులో మెదలుతాయి. పోరాటాలు మొదలవుతాయి.

ఐడా స్వంత బిడ్డలైన ఎలీషా, క్రిస్టరిస్ ఇద్దరూ విభిన్న మనస్సు తత్వాలని



కలిగియుంటారు. ఇద్దరికీ తల్లి దండ్రులు ఒక్కరేనా అనే ప్రశ్నవస్తుంది. వారి తలాంతలు వేర్వేరుగా ఉన్నాయి. ఇద్దరూ పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగివుందన్నారు. ఇద్దరూ తల్లిదండ్రులను చాలా సంతోషపెట్టేవారై ఉంటారు. వారు ఎట్లున్నారో అదే రీతిగా ప్రేమిస్తాముగానీ, నీవు ఒకరి కంటే ఎక్కువ లేదా తక్కువ అని చెప్పలేము దేవుని రక్తంతో దాచబడిన విశ్వాసులంతా సుందరమైన వ్యక్తులే. అందరూ క్రీస్తు స్వరూపంలో రూపొందించబడినవారే.

ఐడా ఇద్దరు బిడ్డలు అమెరికాలోనే ఉండి చదువుకుంటున్నారు. వారిని చేరుటకు 3 రోజులు ప్రయాణం చేసివారిని హత్తుకొని ముద్దులివ్వడానికి ప్రయాస పడతారు. వారు ఐడాకు భక్తులు అమూల్య సంపద వారిని చూచుట అత్యంత పరమానందం కలిగించు అనుభవం ఐడా, ఆమె భర్తకు సమస్తమూ వారి బిడ్డలే. క్రీస్తు ఎన్నడూ ఇలా చెప్పడు "నీవు 32 రోజులు ఉపవసించావు. 38వ రోజు నీకు పరలోక దర్శనం దొరుకుతుంది. నా స్వరూపంలోకి నీవు వస్తేనే నేను నిన్ను ప్రేమిస్తాను" అనే షరతులేమీ క్రీస్తు మనకు పెట్టడు.

దేవుడు ప్రేమించడం మాత్రమే కాదు ఇష్టపడతాడు కూడా. ఉపవాసం చేస్తే దేవుని అనుగ్రహం పొందగలమనేది సత్యం కాదు. ఉపవాసముంటే మనము ఎక్కువ ఆకలి గలవారమై దేవుని చేతిని కదిలించగలము. ఐడా పిల్లలు ఆమెతో చనువుగా ఉంటారు. ఆమె చేతుల్లోకి ఒదిగిపోయి వంటగదిలో కూడా స్వేచ్ఛగా మెలగుతారు. మొజాంబిక్ పిల్లలు కూడా ఐడా పట్ల అట్లే ప్రవరిస్తు ఫ్రిజ్‌లో ఉన్నవన్నీ స్వేచ్ఛగా తీసికొని తినగలరు. ఇదే పద్ధతి దేవుని ఇంటిలో కూడా జరుగుతుంది. దేవుడు మనలను ఎన్నుకున్నాడు, ముందుగానే ఏర్పరచుకున్నాడు. ఆయన స్వరూపంలోకి మార్చాడు. తన చిత్తములో నడిపించుటకు ప్రణాళిక కలిగి ఉన్నాడు. ఘనమైన పనులకై ప్రత్యేకించబడ్డాము. ఆయనను మహిమ పరుచుట మన కర్తవ్యము.

క్రీస్తుకు మనం పాత్రులమైయుండగా మనలని ప్రేమించారు. ఆయన ప్రేమను సంపాదించలేము, పోగొట్టుకోనులేము. ఆయన ప్రేమాభిమానాలను పూర్తిగా పొందగలము. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని గ్రహించిన తర్వాత ప్రపంచ మెట్లున్ననూ, ఏమి జరుగుచున్ననూ పట్టించుకోలేము గానీ ఆయన

మనలను పరిశుద్ధపర్చగలడు. దేవుని ఎంత ఎక్కువగా చూస్తామో లోకము మనపై ప్రభావం కలిగించలేదు. క్రీస్తు చేయు పనులన్నీ తండ్రికి తెలుసు. మన బిడ్డలు ఏమి చేస్తున్నారో మనకు తెలుస్తుంది. క్రీస్తు చెప్పినట్లు పరిశుద్ధాత్మ శక్తిలో ఆయన కంటే గొప్ప కార్యాలు చేస్తారని తెల్పాడు. దేవుడు మనకు గర్వకారణమైన తండ్రిగా నిలచి యుంటాడు. ఆయన ఆప్యాయంగా తన ఇంటికి అందరినీ ఆహ్వానిస్తున్నాడు. పరలోకపు తండ్రినైన నేను చెప్పేది "నాకున్నవన్నీ నీవే" నేను పరలోకపు తండ్రిని అని ప్రతివ్యక్తికి చెపుతున్నాడు.

### పరలోక ధ్యానంలో జీవించాలి

క్రీస్తు సిలువలో కార్చిన రక్తం ద్వారా మనలకు కొన్నారని, అన్ని హక్కులను ఇచ్చారని నమ్మాలి. ఈ లోకంలోనే విందు ఆరగించాలి. నిజమైన ఐశ్వర్యం దేవుని సన్నిధిలో ఉన్నదని గ్రహించాలి. మరింత గొప్ప ఐశ్వర్యము ఏదనగా తృణీకరించబడిన బిడ్డలను చేర్చుకొని పరలోక సత్యాలు తెలుపు పరలోకానికి ఆహ్వానముందని నిశ్చయత కలిగించుటయే. ఉన్నతాసీనుడైన దేవునికి కుమార్తెలు, కుమారులమై ఆ పరలోక విందులో పాల్గొనుట ప్రతి విశ్వాసి కర్తవ్యము.

ఒకసారి మదర్ థెరిస్సాను ఒకరు ప్రశ్నించారు "నీ అవసరాన్ని నీకెలా ప్రతి రోజు సఫలమగుచున్నాయి?" "నేను ఎల్లపుడు ప్రార్థిస్తాను ప్రార్థన ద్వారే దేవునితో ఏకమవుతాను." ప్రార్థన అనగా దేవుని అడుగుటకాదు, మనలని మనము దేవుని చేతుల్లోకి అప్పగించుకోవడం. ఆయన స్వరాన్ని వినుట, ఆ స్వరం గుండెలోతుల్లోకి సూటిగా దూసుకుపోగా మనలని ప్రభావితం చేయగల ప్రసన్నానుభవం ప్రార్థన. ప్రేమించడానికి ప్రార్థించు ప్రార్థన గుండెలను విశాలపరుస్తుంది. దేవుని ఉనికి స్వయంగా బహుమతిగా మన హృదయాల్లో చేరు సమర్థతనిస్తుంది. ఎల్లపుడూ అడుగుడి వెదకుడి నిన్ను నీవు స్వీకరించుకున్నట్లే దేవుని సంపూర్ణంగా నీ హృదయంలో నింపుకొనుట ప్రార్థన.



## ఏడు

## సమాధానపరచువారు ధన్యులు

మనమంతా సేవ చేస్తున్నామని భ్రమలో ఉంటాము. నిజానికి మహా సముద్రంలో నీటి బొట్టువలె మనం చేసేది చాలా అల్పము, స్వల్పము. ఆ ఒక్క నీటి బొట్టు లేనిచో మనం చేసే ఆ స్వల్ప సేవను ఆ మహాసముద్రమునకు లోటుగానే మిగులుతుంది. నీటిబొట్టుతో కలసి సముద్రం నిండైనది. మన అల్ప సేవను మహాశక్తి గల దేవుడు కోరుకుంటాడు. సమాధానపరచుట అనగా ఏమిటి? పాపపు ప్రపంచానికి కనికరము చూపుటయే. దేవుని కనికరాన్ని తోటివారికి కనుపరచుట.

### సంతోషించి ఆనందించుడి

> నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి"
>
> – మత్తయి 5:11-12

1996-97 సంవత్సరంలో ఐడా ఎదుర్కున్న అనుభవాలలో మొజాంబిక్ బాలల గ్రామము శ్రమలను ఎదుర్కొంది. క్రైస్తవ మతాన్ని వ్యతిరేకించువారు ప్రభుత్వానికి ఏడు రకాల అబద్దాల ఫిర్యాదులు చేసారు. దానిలో ఒక్కటి సత్యమైనది. క్రీస్తును నమ్మి రక్షణ పొందినవారికి మురికి నీళ్ళలో బాప్తీస్మమివ్వడం వారికి తప్పలేదు. ఎందుకనగా స్వచ్ఛమైన నీటి ప్రవాహంలేదు గనుక. అమెరికావారిని దక్షణ ఆఫ్రికాలో సభ్యులు వ్యతిరేకించారు. ఐడాసేవ చేస్తున్న ప్రజలు దొంగలు, దోపిడీలు చేయువారు. వారిమధ్య సేవ చేయుటకు బదులు మంచి వ్యక్తుల మధ్య సేవ చేయవచ్చునని తెలిపారు. ఒక్కసారిగా 48 గంట

లలో పిల్లలను ఆ ప్రాంతాన్ని వదిలి పెట్టవలసినదని అకస్మాత్తుగా తనిఖీ చేసి తెలిపారు.

అది అతి భయంకరమైన పరిస్థితిగా ఐడా ఆందోళన పడింది. అప్పటికి 320 మందిని రోజూ పోషించాలంటే చాలా క్లిష్టంగా తోచేది. రోజూ అద్భుతాలకై ఎదురు చూసేవారు. ఐడా ఆ పిల్లలందరినీ ప్రార్థించాలని, క్షమించాలని, ప్రభుత్వంతో సమాధానపడాలని కోరింది. ఐడా బృందానికి చాలా స్వల్పగా వనరులున్నాయి. ఐడాతో పనిచేయువారు కూడా చాలా అలసిపోయి ఉన్నారు. ప్రభుత్వము వారు తరచుగా వచ్చి దాచిన భోజనాన్ని తీసికొనిపోయేవారు. ఈ హింసతో కూడిన పనులవల్ల అందరూ బెదిరిపోయేవారు. ఒకరోజు వారంతా తినుటకు ఏమీ లేదు. తీయని పచ్చడి, టీ ఆకులున్నాయి. పిల్లలు పుల్లలతో ఆ పచ్చడి నోట్లో పెట్టుకుంటే కాస్తయినా ఆకలి తీరగలదని ఆశించారు. ఇక వారంతా ఆరాధించుట ఆరంభించారు. ఇంతలో మిషన్ గన్ శబ్దాలు తీవ్రంగా వినిపించాయి. ఎవరికీ నిద్రలేదు.

ఐడా వెంటనే ఎక్కువ భక్తితో ఆరాధించే కొందరితో కలిసి ప్రార్థించసాగింది. పరిస్థితులెలా ఉన్నా దేవునిపై ఆధారపడ్డారు. ప్రభువుతో మాట్లాడుతూ "ప్రభువా నేను నిన్ను ప్రేమిస్తున్నాను. ప్రతి సహాయం దూరమయింది. నేను సదా స్తుతిస్తూ ఆరాధిస్తునే ఉన్నాను." ఐడా ఆ వంటగది మూసివేసి, ఆహారం లేకుండా నిశ్చింతగా ప్రార్థిస్తూనే గడిపారు. కొంతసేపటికి ఒక పెద్ద ట్రక్కు వారి ముందు నిలిచింది. ఐడా బృందమంతా 27 కి.మీ. దూరంగా సిటికి ప్రత్యేకించి ఉన్నారు. ఈ ట్రక్కు నీటితో నిండి ఉంది.

ఐడా ఆశ్చర్యపడింది. ఇంత దూరము శ్రమతో ట్రక్కు తోలుకొని వచ్చినవారు "ఐడా బాగున్నారా? అని అడిగారు. మీకోసం ఆహార పదార్థాలు తెచ్చామన్నారు. ఆ ట్రక్కు నిండా బియ్యము, బీన్సు, పంచదార మొక్క జొన్న పొత్తులు. ఎవరో తెలియని ప్రాంతం నుండి తెలియని వారినుండి, ఆహారాన్ని ప్రార్థనకు జవాబుగా పంపిన దేవునికి స్తుతులు చెల్లించారు. ఆహారం తెచ్చినవారెవరూ గతంలో పరిచయస్తులు కాదు. వారంతా మొజాంబిక్ ప్రాంతీయులే. వారు తర్వాత ఎన్నడూ కనబడలేదు. దేవుడు తన దూతలకాజ్ఞాపించి ఆహారాన్ని అందించాడు.



దేవుడు సుందరమైన అద్భుతాలను వారికొరకు చేసాడు. ఆహారం అందగానే అందరూ కలసి గొంతెత్తి పాటలు పాడుచూ, నృత్యం చేస్తూ దేవుని ఆరాధించారు. మనం ఎప్పుడయితే హింసించబడతామో అపుడే ఆశీర్వదించబడగలము పరలోక మందు యుద్ధ సమయంలో శాంతిని కోరుకున్నట్లయిన, నీవు తప్పక ఆశీర్వదించ బడగలవు. ఐడా బృందము వారంతా వారిని హింసించిన ప్రభుత్వ సభ్యులను క్షమించినందువల్ల శాంతిని కోరినందున అదే శ్రమలో ఆరాధించినందు దేవుని ప్రేమించినందున లేమిలో ఉన్నపుడు, కష్ట సమయాల్లో ఐడా ఎన్నడూ ఏదీ నష్టపోలేదు. ఒకవేళ మరణమే సంభవించినను క్రీస్తు కొరకు విజేతలమై నిలుస్తాము.

## ప్రాణ భయంతో పారిపోవుట

ఐడా తన జీవితములో భయంతో పారిపోయిన అనుభవం మరచిపోరానిది. శత్రువులు ఆమెను అనుచరులను చంపజూచినపుడు ఆ రాత్రి సమయంలో వారివద్ద ఉన్న రెండు ట్రక్కులతో పట్టనంతమందితో చీకట్లో దూరంగా ఉన్న డౌన్‌టౌన్ లో వారి ఆఫీసు చేరుకున్నారు. అది మధ్యరాత్రి. భర్త రోలాండ్, ఇద్దరు పిల్లలు, కొందరు అనాథ పిల్లలతోపాటు యు.కె. నుండి మిషనరీలు రేచ్‌ల్ మరియు ఆలిసన్, ఆస్ట్రేలియా నుండి వచ్చిన అతిధులు గొప్ప ప్రార్థనా వీరులు వారిలో ఉన్నారు. వారెంతో సహాయపడుటయే కాక చాలా ప్రార్థించి వారి క్షేమము కోరి వారితో కష్టం భరించారు. వారెక్కిన ట్రక్‌కు వారు పెట్టిన పేరు లాజరస్. అది అప్పుడప్పుడు ఆగిపోయి, అందరూ తోస్తే కదులుతుంది. అదొక వింత అనుభవం. ఐడా వినయంతో ప్రార్థించింది. "ప్రభువా మీరే మాకొరకు శ్రద్ధవహించండి. ఏమి చెయ్యాలో తోచదు. ఎక్కడికి వెళ్ళాలో తెలియదు. మమ్ములను హింసించువారిని ప్రేమించుట నేర్పండి, వారికి శాంతినివ్వండి." కొందరు బాల బాలికలు సెంటరులో మిగిలిపోయారు. వారి క్షేమముకై ట్రక్కులో వచ్చినవారు భారంతో ప్రార్థించారు.

ఆ తర్వాత ఉదయాన్నే ప్రభుత్వమువారు వచ్చి పిల్లలను దేవుని ఆరాధించవద్దని బెదిరించారు. వారైతే అందుకు నిరాకరించారు, వారు ఆరాదిస్తూ, పాటలు పాడి నృత్యాలు చేయసాగారు. దేవునికి కృతజ్ఞత తెలుపుచున్నారు. దేవుని ఎరుగని

ప్రభుత్వపు సభ్యులు చాలా కఠినరీతిగా పిల్లలను బాధించారు. రాళ్ళురువ్వారు. వారు అరుస్తూ బాధలో ఉండగా అపహసించారు. “ఇదిగో పిల్లలూ, మీకు ఆహారం కావలసి వస్తే ఇపుడే మీ నోళ్ళు మూయండి. మీరు దేవుని ఆరాధిస్తే ఆకలితో చస్తారు. మేము ఈ సెంటరు స్వాధీనం చేయదలచాము. మీ దేవుడు లేడు మీరు బైబిలు చదివి, ప్రార్థిస్తే మీరు పూర్తిగా చచ్చినవారై యుంటారు. జాగ్రత్త అన్నారు.

## ఎల్లవేళలా కృతజ్ఞతలు చెల్లించండి

ప్రభుత్వ ఉద్యోగులు శ్రమపెట్టు సమయంలో అనాధపిల్లలు వారిని చూస్తూ గట్టిగా పాటలు పాడుట ఆరంభించారు. వారు కోరిందేమీ తెలియకపోయినా ఆ ఇంటిని వారికి అప్పగించేసారు. భోజనములు, చదువు చెప్పిస్తామన్నారు. ఆ భయంకర శోధన సమయంలో ఆ చిన్నపిల్లలు శత్రువులకు వ్యతిరేకంగా ఉన్నా విశ్వాసాన్ని కనపరచారు. వారికి ఆశీర్వచనకరమైన శాంతితో కూడిన ప్రేమ కనపరచారు. ఆ పిల్లలకు నిజ దేవుని ప్రియమైన బిడ్డలని అవగాహన ఉంది. పరలోకపు తండ్రి వారిని రక్షిస్తాడని దృఢ విశ్వాసం కూడా ఉంది.

వారంతా 27 కిమీ మట్టిరోడ్డుపై వట్టికాళ్ళతో నడుస్తూ ఐడా బృందము ట్రక్కులలో ఆఫీసు చేరారు. వారంతా ఆనందంగా వారి భాషలో షంగాన్ భాషలో స్తుతిగానాలు చేసారు. వారిలో ఎవరికీ ఏమి చేయాలో తోచలేదు. వారందరికీ రెండే రెండు మరుగు దొడ్లున్నాయి, వసతులు లేవు. వారందరికి కాళ్ళు గాయాలై రక్తం కారుతున్నాయి. వారి హృదయాలు ఉత్సాహంతో ఎగిరిపడుతున్నాయి. అసలైన సమాధానపర్చువారు ఈ పని పిల్లలేనని ఐడా గ్రహించింది. దేవుడే వారి తండ్రిగా నమ్మారు. వారు ప్రేమతో శత్రువులను జయించారు. అపజయం లేదు. వారు ప్రాణాలు అర్పించవలసివచ్చినా వారు ఆరాధించుట మానేవారు కారు. వారు ప్రముఖ స్థానిక సంఘనాయకులు ఏమాత్రము కాదు.

కాళ్ళకు చెప్పులు కూడా లేని పేదవారు. సువార్తను వదులుకోవడానికి సిద్ధంగా లేని నిర్మలహృదయం గల గొప్ప విశ్వాస వీరులు. వీరిని హింసించినవారంతా వీధిలో తిరిగే అనామకులని, తెలివి లేనివారని, విలువలేని వారని, ప్రపంచ



జ్ఞానము, నిరీక్షణ లేనివారని నిందించారు. వారు శత్రువులందరినీ ఎదుర్కొని సాహసంతో ప్రేమతో శాంతితో బెదిరింపులన్నీ ఎదుర్కుని విజేతలయ్యారు. చెడును ఎదుర్కొను సమయంలో కనికరాన్ని ఆ పసిపిల్లలు కనపరచారు. అసహ్యించుకొను వారి మధ్య దయను కనపరచారు. హింస జరుగు స్థలాలలో వారు ఎదురు తిరుగక శాంతి దూతలుగా నిలిచారు. అట్టివారే దేవుని నిజమైన కుమార్తెలు కుమారులగుదురు.

## ప్రేమ చాలును

ఐడాకు బిడ్డల స్థితి చూచాక కొంచెం కోపము వచ్చింది. దేవునికి తెలియదా? 320 మంది దిక్కులేని పిల్లలును భయంకరంగా రక్తాలు కారునట్లు కొట్టినపుడు ఇల్లు లేకుండా నిరాధారులను చేయునపుడు దేవునికి చింతలేదా? తత్వజ్ఞానంతో ఆలోచిస్తే తండ్రియైన దేవుడు అందరినీ ప్రేమించేవాడు. ఐడాకు వ్యక్తిగతంగా శాంతి దూతలుగా ఉండి పద్ధతి ఏమీ తెలియదు కాని ఆ పసిపిల్లల ముఖాలను ఒక్కొక్కరిని చూస్తూ ఉండగా వారికి నిరీక్షణ లభించిన రీతి గ్రహిస్తే, ప్రప్రథమంగా ఐడా వీధిలో అసహాయ స్థితిలో ఉన్న ఒక్కొకరినీ ఆశ్రమములో చేర్చుకున్న రోజుల్లో ఆమె బోధించిన వాక్యాలు జ్ఞాపకమొచ్చాయి. “బాబూ మనము అవధులు లేని రీతిగా ప్రేమించాలి. ప్రేమించేందుకు అంతముండరాదు. ఐడాకు ఒక స్నేహితురాలు (మనెస్సా) అనే వ్యక్తి యుద్ధరంగంలో సైనికురాలిగా పనిచేసేది.

ఒకసారి 20 డాలర్లకు ఐడా జీవితం సవాలు చేయబడిన క్లిష్ట పరిస్థితి కలిగింది. అంతలో అతను “నీవేమీ అధైర్యపడవద్దు ఐడా గారూ, నా కొక ప్రణాళిక తెలుసు. నేను నిన్ను సంరక్షించగలను. నా తలక్రింద తుపాకీ ఉంది ఎ.కె–47–తో పాటు గ్రెనేడ్ పరుపు క్రింద దాచానని తెలిపాడు. నేను వెళ్ళి నీ శత్రువులను చంపమంటావా?” అని అడిగాడు. “మనెస్సా, మేమీ ప్రాంతంలో సేవచేస్తున్నది కేవలము ప్రేమకోసం, శాంతికోసం మాత్రమే. నా జవాబు చంపమని చెప్తే అతను ఆనందపడేవాడు.

ఆ తర్వాత ఐడా తిరిగి సెంటరుకే వెళ్ళాలని నిర్ణయించుకుంది. అది ప్రమాదకరమైన అనుభవమని తెలుసు అక్కడ గ్రామస్తులకు క్రీస్తుని ప్రేమను గూర్చి చెప్పాలనుకుంది. మమ్ములను చంపదలచిన వారిని ప్రేమించాలని

తలస్తున్నాను. అంతములేని ప్రేమ అవధులు లేని ప్రేమతో శాంతి నెలకొల్పాలని నా ఆశయం అని తెలిపింది. ఈ సందేశంలో మార్పులేదు ఎప్పటికీ అదే భావాలు ఉంటాయి. ఇది ప్రేమకే ఒక పరీక్ష.

ఐడా ఒక్కొక్కసారి ఈ బాధలన్నీ నాకెందుకు? అమెరికా తిరిగి వెళ్ళిపోయి సుఖంగా ఉండవచ్చుకదా! అని భావించేది అంతర్జాతీయంగా ఆఫీసులకి వెళ్ళి న్యాయం కోసం పోరాడాలనిపించేది. ప్రతిసారి క్రీస్తు చెప్పిన సందేశం ప్రేమ, క్షమ గుర్తుకు వచ్చేది. ఆమె భర్త రోలాండ్ బైబిలు వాగ్దానాలన్నీ గోడపై తగిలించాడు. కొన్నిసార్లు నిద్ర, భోజనము లేకుండా నిర్లిప్తంగా గడిపేది. గుండె పగిలిపోయిన బాధ కలిగేది. ఆత్మీయంగా కృంగిన వేళల్లో ఏదో ఒక అద్భుతం పరలోకం నుండి పొందాలనే కనిపెట్టేది. అదే సమయంలో అమెరికా, టెక్సాస్ నుండి ఒక స్త్రీ మిషనరీగా వచ్చి అన్నం కూర అందించింది. ఐడా భర్త ఇద్దరి బిడ్డలకు అదే ఆహారమునకు సరిపడా తెచ్చి పెట్టింది. తీరా చూస్తే వందకు పైగా అనాధబిడ్డలను చూచి భయపడింది. ఇంతమందికి ఎలా సరిపోతుంది!

“సరే, ప్రార్థన చేద్దాం” అని ఐడా చెప్పింది. “ప్రభువా ఈ ఆహారాన్ని దీవించండి ఆమెన్” ఈ ప్రార్థన చాలా అనుమానంతో చేసింది. ఊహించనిరీతిగా అతి ధైర్యంతో, నిబ్బరంతో గడ్డిలో రాత్రి భోజనానికి కూర్చోండి అని పిల్లలకు తెలిపింది. వారంతా దేవుని ఆరాధించసాగారు. ఐదు రొట్టెలు, 2 చిన్న చేపలను ఆశీర్వదించినట్లు ఆహారాన్ని పెట్టే ప్లేటులను కూడా దీవించి అందరూ సరిపోయే రీతిగా దేవుని దీవెన, అద్భుతాన్ని చూచి టెక్సాస్ నుండి వచ్చిన స్త్రీ ఆశ్చర్యపడింది. అత్యవసర పరిస్థితుల్లో దేవుడు అద్భుతం ద్వారా అందరినీ పోషించాడు.

## దేవుని బిడ్డలకు అసాధ్యమేమి లేదు

ఐడా ఈ హింసలను భరిస్తూ దేవునికి ప్రార్థించేవారు. దేవుడు మా ప్రార్థనలను ఆలకించాడు. ఆ తర్వాత మూడు ప్రాథమిక పాఠశాలలను ఆరంభించారు. కొన్ని సంవత్సరాల తర్వాత ప్రభుత్వమువారు బిడ్డల ప్రగతిని గమనించి అభినందించుటకు ఆఫీసుకు వచ్చారు. కన్నీళ్ళతో వారంతా క్షమాపణ లు తెలిపారు. బిడ్డలు నివసించు బిల్డింగును చెదరగొట్టాలని బెదిరించినందుకు



విచారం వెలిబుచ్చారు. పసిపిల్లలు వారి విశ్వాసం ద్వారా శాంతి పావురాలవలె ప్రభుత్వపు వారి హృదయాలని కదిలించారు.

ఐడా దృక్పథంలో ఈ పసిపిల్లలు పరలోకంలో నిధి వంటివారు. ఏ బిడ్డను నిర్లక్ష్యం చేయాలనుకోలేదు. ఐడా చూపిన శ్రద్ధవల్ల పూర్తిగా సమర్పించుకున్నవారి జీవితాలు చివరకు సమర్థులైన నాయకులయ్యారు. ఇటీవల ఐడా గొప్పవార్త వినింది. మొజాంబిక్‌లో కొన్ని విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. 12 వేల అప్లికేషన్లు వచ్చాయి. కేవలము రెండే రెండు ఖాళీలున్నాయని ఐరిష్ మొజాంబిక్ సభ్యులకే చెందినవి. దీనిని బట్టి ప్రేమించి శ్రమించగల శాంతి దూతలైనవారు సమర్థులైన నాయకులే దేవుని మహిమపర్చగలరని తెలిసింది. ప్రేమించలేని వారిని ప్రేమించుట, బాధపూరితమైన పరిస్థితులలో ప్రేమ చూపుట, చెడున్న చోట క్షమించుట, గాయపడిన గుండెలున్నవారిని ఆదరించుట, యుద్ధ సమయాల్లో శాంతిని ప్రదర్శించుట ఇదియే కదా! దేవుని హృదయవాంఛ!

## వ్యతిరేక ఆత్మకు ప్రతిస్పందన

ఈ జీవిత గమనంలో, దేవుని చిత్తానికి వ్యతిరేక దిశలో పనిచేస్తున్న ప్రపంచ పోకడలో, మనము చూపించు ప్రేమకు అపజయం లేదు. ప్రేమలో నిలిచియున్నచో, నీవు ఎప్పటికైనా జయించగలవు. మొజాంబిక్ ప్రాంతములో ఆత్మీయమైన వాతావరణాన్ని పూర్తిగా నెలకొల్పాలని ఐడా ప్రయత్నిస్తూనే ఉంది. ఈ యుద్ధ రంగంలో ప్రయోగించే ఆయుధాలు ఆత్మీయ ఫలాలే. దేవుని చేతిపని ఎన్నడూ అతి శ్రేష్టమైనదని ఐడా భర్త తెలుపుతూ ఉంటారు. ప్రపంచంలో ఎలా మహిమ పర్చాలో, భద్రత కలిగి ఉండాలో దేవుని ఉనికిని గుర్తించేలా చేయాలో దేవునికే బాగా తెలుసు. ఆయన చేతిపనులు ప్రశంసనీయాలు, ఆనందదాయకాలు, ప్రగతిని అధిగమించలేనిదే. ఆయన రాజ్యము నీతికి నిలయము. అంతేకాదు, పరిపూర్ణ మైనది.

దేవుని చిత్తము భూలోకంలో తప్పక నెరవేరుతుంది. దేవుని సంఘము అభివృద్ధి పథంలో సాగుట చూచి దేవుడు ఆహ్లాదంగా ఆనందించువాడు. ఈ లోక మాలిన్యము, చెత్త అడుగంటు పాపాలేమి ఆయనను కించపరచలేవు. దేవుడు ఏ

లోటునుబట్టి నిరుత్సాహపడలేదు. మనపట్ల శక్తివంతంగా పనిచేస్తున్న దేవుడు. గొప్ప పనులను చేయలేనివి చేయాలని శాసించాడు. మనలను శాంతి దూతలుగా రూపొందిస్తారు. నీతిని రాజ్యంగా స్థాపిస్తారు. శాంతి, ఆనందం పరిశుద్ధాత్మ అందించేది ఆ ప్రభువే.

## భూమిపైఉన్న కుమారులు, కుమార్తెలారా, ఆనందించండి

క్రొవ్విన మాంసం భక్షించుడి. మధురమైన పానం చేయండి. ఇదివరకు తమకొరకు ఏమియు సిద్ధము చేసికొననివారికి వంతులు పంపుడి. ఏలయనగా ఈ దినము మన ప్రభువునకు ప్రతిష్ఠమగును. మీరు దుఃఖపడకుడి. యెహోవాయందు ఆనందించుట వలన మీరు బలము పొందెదరు. దేవుని యందు ఆనందము మనకు బలము.

– నెహెమ్యా

8:10

ఐడా సేవలో చేదు అనుభవాలు చవిచూచింది. గత 18 నెలలో కొందరు పసిపిల్లలు మరణించారు. కొందరు వ్యాధిగ్రస్తులయ్యారు. వరద బాధితుల బాధ బాధించింది. మానసిక ఒత్తిడి, డబ్బు లోటుగా ఉండుట, భయము, బెదిరింపులు ద్రోహాలు, అపనిందలు ఇవన్నీ ఐడాను దేవునివైపు స్థిరంగా చూచుటకు దోహదం చేసాయి. చివరకు అందుకునే బహుమానాలన్నీ క్రీస్తు నుండి పొందుకోగలనని ఐడా నమ్మకము.

ఈ శ్రమలు బాధల మధ్య శత్రువు ఎప్పుడూ సమస్యలపై మనము కేంద్రీకరించాలని తప్పుత్రోవ పట్టిస్తాడు. వీటిని లక్ష్యపెట్టక యేసువైపు దృష్టి ఉంచవలసియున్నాము. పరిశుద్ధ హృదయంతో దేవుని ఆరాధించే వ్యక్తులుగా దేవుని చేరుటకు సిద్ధపడాలి. దీనికి మన ఆయుధాలు కేవలము దృఢ విశ్వాసము, సాత్వీకము శాంతి, ఓర్పు మరియు ప్రేమ. దానిని ఎవరము వ్యతిరేకించలేము. దీనిలో మనము దేవుని నుండి నష్టాన్ని పొందము. అంతిమ విజయం లాభము క్రీస్తులోనే వుంది. ఇరుకు మార్గము ఎన్నుకున్న విశ్వాసులు విజేతలే. ఈ పోరాట ాలన్నీ ప్రేమతో అసహ్యతలన్నీ క్షమలో, కీడుకు ప్రతిగా మేలు చేయుట మనకు



శ్రేయస్కరము.

క్రీస్తు సిలువ దారికి మనము ఒక్కొక్కమెట్టుగా ఎక్కితే, దుఃఖపడుట, సాత్వీకమైన మనస్సుతో కనికరము గలిగి వినయముగల ఆకలి దాహంతో వెళ్ళువారిగా శాంతి దూతలుగా ఉండు దారి ఆశీర్వాదకరమైనది. ప్రతి పరిస్థితిని క్రీస్తు చక్కబెట్టు సమర్థుడు. 'సమాధాన పర్చువారు దేవునికుమారులనబడుదురు' అంటారు. దేవుని ఆత్మద్వారా ఐక్యపర్చపడతాము. మన విశ్వాసానికి దేవుడు ఇచ్చే ప్రతిఫలముంది. 1997లో బృందము పోగొట్టుకున్న దానికి 7 రెట్లు దేవుడు వారికి అందించారు. గతంలో బాధించిన ప్రభుత్వ ఉద్యోగాలు ఐడా వారి సేవలను ప్రశంసిస్తూ వారి ఉనికిని బట్టి చాలా ఆనందించారు.

## అతి శ్రేష్టమైన క్రిస్మస్ బహుమతి

ఒక క్రిస్మస్ రోజున ఐడా చాపమీద కూర్చుని సమీపంలో గల వందలాది పసివారిని చూస్తుంది. ప్రభువు ఐడాతో చెప్పిన మాట "ఐడా, నీకివ్వబడిన బిడ్డలను ఒక్కొక్కరిగా కళ్ళల్లోకి చూచి ప్రేమించు." రోడ్డుపై ఉన్న అనాథ బిడ్డలను ఐడా ఆహ్వానించింది. ఆ క్రిస్మస్ రోజు ఐడా ఆహ్వానించినవారంతా శరీరాన్ని అమ్ముకున్న వారు, దొంగలు, గ్రామస్తులు, తప్పిపోయివారు, నిరాకరింపబడినవారు ఒంటరి వారు. ఐడా అమితానందంతో వారందరినీ చేర్చుకొని బహుమతులిచ్చింది. కొందరు యువత మత్తుపానీయాలు త్రాగివచ్చారు. కొందరు బాలికలకు సరియైన వస్త్రధారణ లేదు. ఐడా వారందరినీ అక్కున చేర్చుకొని ప్రేమించింది. అందరూ అయన యామా ఐడా అనేవారు అమ్మా ఐడా అని అర్థము. అమెరికా నుండి వచ్చిన అతిథి మానసిక శాస్త్రవేత్త, డైరెక్టరు. ఆమె ఐడా ఆలోచనలను గమనించి ఈమె ఆలోచనలు సరియైనవేనా? పిచ్చిదానిలా ప్రవర్తిస్తుంది కొన్ని బహుమతులు చాలా మందికి ఇవ్వగలదా? కనపడ్డా వారినందరినీ పిలిచిందేమి? అని తలంచారు.

ప్రప్రథమంగా విచ్చేసిన అభాగ్యులలో ఎన్నడూ బహుమతి పొందనివారికి బహుమతి ఇవ్వవలసినదని ఐడా కోరింది. ముందుగా క్రొత్తగా విచ్చేసిన వారికి బహుమతులు అందుచుండగా స్థానికంగా ఉన్న పేద బాలిబాలికలు వారిని

వీక్షిస్తూ కాలం గడిపారు. చివరిగా మిగిలినవి జంతువుల బొమ్మలు మాత్రమే. హోస్టలు పిల్లలను ఐడా ప్రశ్నించింది "అమ్మా, మీకేమి కావాలి?" "పూసలు" అని జవాబిచ్చారు. పూసలు లేవు గానీ జంతువుల బొమ్మలు ఉన్నాయన్నారు.

"అమెరికా అతిథిని ఐడా కోరినది ఏమనగా జంతువుల బొమ్మలతోపాటు పూసలున్నాయేమో చూడండి" సరిగ్గా చూచేసరికి పూసలు కనిపించాయి. ఆమె గట్టిగా అరిచింది. అక్కడున్న ఆడపిల్లలందరికీ అందమైన పూసలు దొరికాయి. అది క్రిస్మస్ బహుమతిగా ఆనందించారు. అర్జెంటీనా వాలంటీర్లు క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు వారంతా ఆనందంతో కేకలు వేసారు. దేవుడు నిజంగా మంచివాడు. బహుమతులిచ్చే క్రిస్మస్ తాతకన్నా మంచివాడు. యేసు నీటిని ద్రాక్షరసముగా మార్చాడు. చిన్న అనాథ పిల్లలను వారి హృదయాలను రాజైన క్రీస్తు బిడ్డలుగా మారుస్తున్నారు. పరిశుద్ధాత్మ పెంపకం ద్వారా మారుస్తున్నారు. అమెరికా నుండి విచ్చేసిన వాలంటీర్లు, అర్జెంటీనా వాలంటీర్లు పేదవారి స్థితి గతులు చూచి వారికి సేవచేసి తిరిగి వెళ్ళిపోయారు. రోడ్డుమీద నుండి ఆహ్వానించినవారు, స్థానిక పేద బాలురు క్రిస్మస్ ఆనందంతో ఉత్తేజితులయ్యారు. పరిశుద్ధ ఫ్రాన్సిస్ అస్సాసి మాటలు ఐడా జ్ఞాపకం తెచ్చుకుంది. "నన్ను శాంతితో నింపు ప్రభూ" ఎక్కడ అసహ్యత ఉందో అక్కడ ప్రేమను అందించండి.

ఎక్కడయితే తప్పు జరిగిన స్థలంలో క్షమనివ్వండి. విభేదాలున్న భాగాల్లో ఐక్యతనిచ్చు కృపనీయండి. అసత్య స్థలాల్లో సత్యాన్ని నిలువనీయండి. సంశమయాన్ని చోటు విశ్వాసాన్నివ్వండి. నిరాశ స్థలంలో నిరీక్షణ ఇవ్వండి. నీలినీడలున్న చోట వెలుగునివ్వండి. ఆదరింపబడుటకు బదులుగా ప్రభువా, ఆదరించుటను అర్థము చేసికోలేని వారిమధ్య అర్థం చేసికొను కృపను ఇవ్వండి. ప్రేమించలేనివారి మధ్య ప్రేమించు ధన్యతనివ్వండి. నన్ను నేను మర్చిపోయి పొందుకొనేరీతిగా దీవించండి. ఇతరులను క్షమించుట ద్వారా క్షమను పొందునట్లు చివరకు మరణించుటద్వారా నిత్యజీవాన్ని పొందటానికి కృపనీయండి.

దేవుని పేర మనము చేయు పని ఏదనగా క్రీస్తు పట్ల మనకున్న ప్రేమను స్పష్టంగా ఇతరులకు అందించుటయే. నేను క్రీస్తు కొరకు వెదకనవసరం లేదుగానీ, యేసే మనలని వెదకుతాడు. వెంటబడి ఆదరిస్తాడు. క్రీస్తులో సంపూర్ణంగా గడుపు



విరామకాలము క్రీస్తును నింపుకొని ఉండు కాలమే. ఆయనతోనే జీవించే జీవితము శ్రేష్ఠమైనది. ఆయన అందించు ప్రేమలోనే నేను ప్రేమించగలను. ఆ ఆనందమే నేను పూర్తిగా పంచుకోవాలని కోరుకుంటున్నాను. ఆయనిచ్చే శాంతి నేను విత్తాలని ఆశిస్తున్నాను. క్రీస్తే నా సర్వస్వము. ఆయన లేకుండా నేనేమీ చేయలేను.

# ఎనిమిది

## నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు

నీవు గొప్ప విజేతవు కావాలని దేవుడు కోరుకోడుగానీ, నమ్మకంగా ఉన్నావో లేదో గమనిస్తాడు. దేవుని ఎదుర్కోవాలంటే ఫలితాలు ప్రాయముఖ్యం కాదుగానీ నమ్మకత్వమే చాలా ప్రాముఖ్యమైనది. ఈ ప్రపంచంలో సమృద్ధిగల జీవితం ధనవంతమైనది. ఆశీర్వాదం వలె కనిపిస్తుంది. బైబిలు వాక్యపరంగా ఆత్మీయాభివృద్ధి కలగాలంటే, ఆనందభరితంగా నిలవాలంటే నీతికొరకు హింస అనుభవించుటలోనే ఉంది.

గొప్ప శ్రమలో బాధలో క్రీస్తు మన నిరీక్షణ కావాలి. "మీయందున్న క్రీస్తు మహిమ నిరీక్షణయైయున్నాడను సంగతి దేవుడు తన పరిశుద్ధులకు తెలియపరచగోరి ఇప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను (కొలస్సీ 1:27). పరిస్థితులెట్లున్ననూ మనము హింసలలో ప్రార్థించగలితే, శ్రమపెట్టిన వారికై ప్రార్థించగలితే, క్రీస్తును గూర్చిన సరియైన అవగాహన కలిగియున్నచో బాధల సహవాసాన్ని కోరినచో అపుడే ఆశీర్వాదకరమైన ప్రజలమై దేవుని ఇష్టులమవుతాము.

పాశ్చాత్యా దేశాల సంఘాలలో చైనా, ఆఫ్రికా, ఆసియా, దక్షణ అమెరికా వారి దృక్పథాలు వేరు. మూడు భాగాలలో రెండు భాగాలవారు పేదరికంలో ఉన్నారు. చాలా క్లిష్టపరిస్థితుల్లో కష్టాలపాలవుతున్నారు.

### ఈ శ్రమలమధ్య ఆశీర్వాదాన్ని పొందుట ఎట్లు?

మనలో కొందరికి మన విశ్వాసానికి తగిన విలువ పొందుటలేదు. ఇతరులు విపరీతమైన శ్రమలకు కష్టాల పాలవుతున్నారు. సువార్త కోసం వారి జీవితాలను అప్పగిస్తున్నారు.

దేవుని వాగ్దానం ఎంతో గొప్ప నిరీక్షణ మనకిచ్చారు. ఆయన వారికన్నుల



ప్రతిబాష్పబిందువును తుడిచివేయును. మరణము ఇక ఉండదు. దుఃఖమైనను ఏడుపు అయినను వేదనయైనను ఇక ఉండదు. విశ్వాసం కొరకు చిత్రహింసపడు అనుభవం గూర్చి చాలామందికి తెలియదు. ఈ బాధలన్నీను దేవుని దృష్టిలో వాస్తవాలు మన తలవెంట్రుకలు లెక్కించిన దేవుడు ప్రశంసనీయుడు (మత్తయి 10:30). దూషించువారి మధ్య దేవుని ప్రేమను ఎలా చూపగలము, ఏమీ నిరీక్షణ లేనిచోట సంతోషంగా ఎట్లుండగలము? నిశ్చయముగా మన రోగములను భరించారు. మన కొరకై శ్రమపడిన క్రీస్తును అపార్థం చేసికొనేవారున్నారు (యెషయా 53:3-4). క్రీస్తు స్వకీయులే నిరాకరించారు. మాటిమాటికి క్రీస్తును తృణీకరించిన వారికి ప్రేమ చూపిన విధము ప్రశంసనీయము. సాధారణంగా హింస అనగా రాళ్ళతో కొట్టబడుట, జైలు పాలగుట, క్రీస్తుకొరకు శ్రమపడుట అని తలుస్తాము (యోహాను 1:11).

అంతకన్నా బాధాకరమైన అనుభవమేమనగా ప్రేమించినవారు నిరాకరించుట. క్రీస్తు తన ముందున్న వారిని అంతంలేని ప్రేమతో, ఆగని ఆరని ప్రేమతో ప్రేమించారు. ఆయన బహు హీనస్థితిలో తృణీకరించబడి ప్రేమించగలుతున్నారు. గనుక మన బాధలన్నీ గ్రహించగలరు.

> "ఆకాశమండలముగుండ వెళ్లిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధాన యాజకుడు మనకు ఉన్నాడు గనుక మనము ఒప్పుకొనినదానిని గట్టిగా చేపట్టుదము. మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలో మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము"
>
> -హెబ్రీ 4:14-16

### క్రీస్తు కొరకు జీవించుట

ప్రతి క్షణము దేవుని కొరకు జీవించడానికి దేవుడు ఎన్నో అవకాశాలిస్తాడు. మనము ఒక్కోసారి ఓర్పును కోల్పోతాము. ప్రేమ స్థానంలో నిలచి ఆశీర్వాదాన్ని పొందాలంటే జాప్యం చేస్తాము. ఏ క్లిష్ట పరిస్థితుల్లోనైనా ఆనందంగా

ఉండగలమా? ప్రభుత్వము మనలను బాధిస్తే ఆనందంగా ఉండగలమా? మనమీద అబద్ధ సాక్షము చెప్పి నిందించిన స్థితిలో దానిని తప్పించుకొనమా? క్షణము ఆత్మీయాభివృద్ధి నివ్వడానికి ఆనందకరమైన స్థలంలో నిలువుటకు దేవుని చిత్తమయింది.

ఏది మనఃశాంతిని దొంగిలించినను దేవుని ప్రేమ నుండి మనలను ఎవరూ వేరుచేయలేరు. మన స్వంత నిర్ణయాల్లో ఉన్నపుడు ఆనందంగా ఉండగలమా? బయట పరిస్థితులు ఆశీర్వాదాన్నివ్వగలవా? దేవుని వలననే అన్నీ పొందగలమా, ప్రతిదినము మనం దేవుని కొరకు లోకదృష్టితో ఆశలకు చనిపోవాలి. ఎందుకంటే మనవారు దేవునిలో బ్రతకాలి. ఒక చెంపపై కొట్టినవారికి రెండవ చెంప త్రిప్పాలి. అందరూ మనలో క్రీస్తును చూడాలి.

## మెక్సికో పట్టణయాత్ర

ఒకసారి దేవుడు మనలని సంధిస్తే తిరిగి వెనక్కు తిరిగే పనిలేదు. ఐడా క్రీస్తు కళ్ళలోఉన్న కాంతి, ప్రేమను చూచింది. ఆచూపు మరల్చుకోలేదు. మనం బ్రతికితే క్రీస్తు కొరకే చనిపోయినా ఆయన కొరకే. ఐడా తన 16వ యేట వీధుల్లో సేవ ఆరంబించింది. విశ్వాసంతో క్రీస్తు మాటను దర్శనాన్నిబట్టి విమానాశ్రయంలో గంటలకొలది కనిపెట్టసాగింది. ఒక్కొక్కసారి విమానంలో వెళ్ళు చారిటీ డబ్బులు చివరి క్షణం వరకు దొరికేవి కాదు. స్నేహితుల ఇంట్లో కనిపెట్టు సమయంలో టిక్కెట్టు డబ్బులు దేవుడే సమకూర్చేవాడు. కొన్నిసార్లు యవ్వన ప్రాయంలో ఉన్న ఐడా టీనేజ్‌గర్ల్‌గా పేదలు నివసించే ప్రాంతాల్లో సేవచేసేది. కొన్నిసార్లు మిషనరీల ప్రణాళికకు అతీతంగా సేవ చేయవలసి వచ్చేది. కాలిఫోర్నియాలో వాన్‌గార్డ్ విశ్వవిద్యాలయము నుండి మెక్సికో ప్రాంతాన్ని దర్శించి సేవ చేయడానికి ఐడా ఆమె బృందంతో తరలివెళ్ళింది. వీధిలో సువార్త చెబుతూ చిన్న నాటికల ద్వారా క్రీస్తును గూర్చి ప్రచారం చేయు సమయాల్లో పోలీసులు పట్టుకున్నారు. వారంతా అరచి చాలా గోలచేసారు. వారు ఐడా బృందాన్ని పోలీసు కష్టడీలో ఉంచారు.

పౌలు సీలలు అనుభవాలు గుర్తుకు వచ్చాయి. దేవుని స్తుతిస్తూ కృతజ్ఞత చెల్లించసాగాము. దేవుడు మాతో ఉన్నాడని తలంచాము. పోలీసులు నోటితో పచ్చిబూతులు తిట్టుట ఆరంభించారు. క్షణంలో గొప్ప మార్పు కనిపించింది. ఐడా



స్నేహితుల్లో ఒకరు 6 అడుగులు 4 అంగులాలు ఏత్తులో ఉన్న వ్యక్తి చేతులపై నడవసాగాడు. జైలు కాపాలా వాళ్ళంతా చాలా నవ్వారు. ఐడా బృందంపై కనికరపడి వారందరినీ జైలునుండి వదిలిపెట్టారు. మన ప్రతి చర్య కనికరంతో, సాత్వీకంతో కూడినదైతే తప్పక ఆశీర్వాదకరంగా ఉన్నామని నమ్మలేనపుడు కూడా ఆశీర్వాదం వరిస్తుంది.

ఐడా బృందము చూపిన ప్రేమ విధేయతగల ప్రవర్తన ఈ గొప్ప విడుదల కలిగించి. కొంచెమైనా చిరాకు కలిగించి ఉంటే ఈ గొప్ప దీవెన ఉండేది కాదు. ఎట్టిపరిస్థితుల్లోనైనా ప్రతిసారి క్రీస్తు పక్షపు వారమని ఎరిగి అట్లు ప్రవర్తిస్తేనే గొప్ప గొప్ప అనుభవాన్ని పొందగలరు. ఐడా తనున్న మెక్సికో జైలులో దేవుని యందలి ఆనందమే గొప్ప బలముగా గ్రహించారు. ఆనందాన్ని కోరుకోవడంలో దేవుని రాజ్యం అననుకూల పరిస్థితుల్లో వెల్లివిరుస్తుంది. మనము విజేతలం కాగలము. ప్రేమకు అపజయం లేదు. శ్రమకు వ్యతిరేకంగా ప్రేమను కోరుకోవడం శ్రేష్టం.

ప్రేమ వివరణ పౌలు సవివరంగా వ్రాసారు. ప్రేమ అన్నిటిని సహిస్తుంది. మత్సరపడదు, ఉప్పొంగదు. ప్రేమకు శక్తి గొప్పది. ప్రేమ దీర్ఘకాలం సహిస్తుంది. ప్రేమించడానికి ఒక వేళ మనము నిరాకరించిననూ, దాని విలువ గణన చేయలేకపోయినా, సువార్త మాత్రం సవివరంగా ప్రకటించబడుట సత్యము (1 కొరింథీ 13).

## ఎంతో వ్యతిరేకత, హింస జరుగు సందర్భాల్లో క్రీస్తును అంగీకరించినవారు ఉన్నారు

ఐడా జీవితంలో తన సువార్త గ్రామాల్లో వీధుల్లో మద్యపానం సేవించు వారిమధ్య, మానసిక బలహీనులమధ్య పేదలమధ్య నిరాకరింపబడిన వారిమధ్య క్రీస్తు ప్రేమను ప్రకటించులో ఐడా చాలా ఆనందించేది. చాలామంది గుండెల్లో బోలెడు బాధలవల్ల ఉగ్రులై యుంటారు. వారిని సముదాయించుట క్లిష్టమైన పని. ఒకసారి ఐడా లండను వీధులలో సువార్త ప్రకటించుచుండగా ఒక యవ్వన స్త్రీ కలిసింది. ఆమె పేరు జేన్. ఆమె చాలా కోపంగా ఉండేది. అందరినీ అసహ్యించుకొనేది. మన వారిపై చాలా ద్వేషంగా ఉండేది. కనీసం 16 ఏళ్ళ

వయసులో గ్యాంగ్‌రేప్ చేయబడింది.

కనీసం ఒక సంవత్సరము ఆస్పత్రిలో చికిత్స కావలసి వచ్చింది. తన తుంటి భాగమంతా పగిలి బాధించేది. తనకెవరూ కుటుంబికులుగానీ స్వంతవారు, స్నేహితులెవ్వరూ లేరు. అందరిచే ఆసహ్యించబడి ద్వేషింపబడి దయ్యాల పాలయ్యింది. ఐడాకు జేన్ అంటే ప్రత్యేక ప్రేమ ఉంది. జేన్ వీధుల్లో తిరుగుచుండగా ఐడా గుర్తించింది. ఆమె వయస్సు 30 సంవత్సరాలలోపు. పొట్టి జుట్టుతో ఉండేది. ఆమె మగవారి సూటులు వేసికొనేది ఆమె స్త్రీగా గుర్తించుటకు వ్యవధి కావలసివచ్చింది. ఆ డ్రసులన్నీ ఆమె సైజుకాదు. ఒక్క నిమిషము కూడా స్థిమితంగా నిలబడలేకపోయేది. కళ్ళలో పగ ప్రజ్వరిల్లేది. ఐడాకు మరొక స్నేహితుడుండేవాడు. అతని పేరు పీటర్. కొన్ని సంవత్సరాలుగా ప్రతిరోజు ఆహారం తీసికొని పీటర్‌కిచ్చేది. అతను కూడా జేన్‌వలె చాలా ఉగ్రుడై ఎవరినీ చేరనిచ్చేవాడుకాదు. ఐడా భోజనం తీసికొని వెళ్ళి అందించినపుడు "పో, నా దగ్గరకు రాకు" అని అరిచేవాడు. ఐడాను చూచి కోపంగా తిట్టుచూ శపించేవాడు. ఈ రీతిగా రెండున్నర సంవత్సరాలుగా చేస్తూ వచ్చాడు. అతనిని సామాన్య మనిషిగా చేయాలంటే ఎంతో ప్రేమ కావాలి. ఎంతో కనికరం కావాలి ఎంతో దయ కావాలి. ఐడా పీటర్ దగ్గరకు బంగాళ దుంపలు, చిరుతిండి తెచ్చిపెట్టేది. ఎంత విసుగ్గా ఉన్ననూ తప్పక అన్నీ తెచ్చిపెట్టేది. యేసు ప్రేమ కూడా అట్టిదే. విడువక కృప చూపువాడే మన దేవుడు.

ఒక్కొక్కసారి ఐడా పెట్టిన భోజనాన్ని తీసికొనేవాడు మరొసారి ఉమ్మిఊసి త్రోసి పడవేసేవాడు ఐడా క్రీస్తుకు కలిగిన ఈమనస్సు ప్రేమగల మనస్సుతో" చూడు పీటర్, నేను నిన్ను ప్రేమిస్తున్నాను. యేసు కూడా నిన్ను ప్రేమిస్తున్నారు. క్రీస్తు అచంచల ప్రేమ ఎంతటి కఠిన హృదయులనైనా కరిగించి విరిగించి నిండించి రూపునిచ్చుటకు ఎల్లపుడూ సంసిద్ధంగా ఉంటుంది. ఒకరోజు జేన్ చాలా కోపంగా ఉంది. ఐడాను తిరిగి గట్టిగా కొట్టాలని తీవ్రంగా ప్రయత్నించింది. ఐడా నన్ను చావగొట్టుచున్నదా? అన్నట్లు భయపడింది.

"ఇదిగో ఐడా నేనునిన్ను పగిలిన గ్లాసుతో గొంతులో గ్రుచ్చి, చంపేసి థేమ్స్ నదిలో విసిరిపారవేయగలను జాగ్రత్త" అంటూ కేకలు పెట్టింది. ఆమె అరుస్తున్నంతసేపు బాధ శ్రమపడినట్లు ఆమె హృదయాన్ని గ్రహించింది. దేవుని



హృదయాన్ని కలిగి ఆ సమయాల్లో ఐడా స్పందించింది. "ప్రియమైన జేన్, దేవుడు నీ యెడల ప్రేమ కలిగియున్నాడు. నీవెంతో విలువైన వ్యక్తివి. నీపట్ల దేవుని ప్రేమను నీవు గ్రహించాలని కోరుచున్నాడమ్మా" అంది. జేన్ చివరకు ఐడా మాట లు వింటూ మరింత కోపంతో ఊగిపోయింది.

జేన్, ఐడాను బాధిస్తున్న రీతిని పీటర్ స్పష్టంగా చూచి చాలా బాధపడ్డాడు. పోలీసు వారిని పిలిచి జేన్‌ను జైలులో పెట్టతలపెట్టాడు "పీటర్, దయతో అలా పోలీసు వారిని పిలిచి జెన్‌ను బాధించవద్దు. ఇప్పటికి చాలాసార్లు జైలులో శ్రమను అనుభవించింది. మరొక్కసారి బాధపడుట న్యాయం కాదు. దేవుని ప్రేమ నా ద్వారా ఆమె గ్రహించాలి. నాకు జెన్‌పై కోపం లేదు. క్రీస్తు ప్రేమతో ప్రేమించగలను" అని జవాబిచ్చింది. మరొకసారి పీటర్ కేకలువేసి శపించాడు. ఐడా అసహాయంగా జేన్‌ను చూచింది. పగిలిన గాజు పెంకులతో ముఖం చీరుటకు సిద్ధంగా ఉంది వెంటనే ఐడా ప్రార్థించింది.

"ప్రభువా, ఏది చేయదలచుకున్నను, నీ ప్రేమను నీవేకనపరచు. నీవే నీ సన్నిధి కనపరచు" అంది. సరే, జెన్, నీవు చంపదలస్తే నన్ను చంపు. నేను కాస్త కూర్చోవాలి" అనిచెప్పి ఐడా మెల్లగా కూర్చుంది. వెంటనే పీటర్ దగ్గరగా వచ్చి ఐడాను రక్షించాడు. గట్టిగా జేన్ చేతుల నుండి ఐడాను బలంగా లాగాడు. పీటర్‌లో మెల్లగా చలనం కలిగింది. ప్రభువు ప్రేమ అతని కఠిన హృదయాన్ని తాకింది. మెల్లగా ఏడుస్తూ ఐడాతో చెప్పాడు "అమ్మా ఐడా, గత రెండు సంవత్సరాలుగా నీవు నాకు యేసు ప్రేమను గూర్చి తెలుపుచున్నావు. నేడు నీలో ఆ దేవుని ప్రేమను స్వయంగా చూచాను. నీలో అంతటి సహనము ప్రేమనిచ్చిన ఆ దేవుడు నాకు కూడా కావాలి. ప్రేమగూర్చి నాకెంతో చెప్పావు కానీ ఆ ప్రేమ ఎట్టిదో నేను స్వయంగా చూచానమ్మా" అని గాఢంగా కౌగలించుకొని బిగ్గరగా ఏడ్చాడు. ఐడా కూడా దేవుని ప్రేమ ఫలితాన్ని చూచి స్తుతించింది. సరిగ్గా ప్రతి క్రైస్తవ విశ్వాసి క్రీస్తు అనుచరుడు చేయు సేవ ఇదే! ఐడావలె అనర్హులను క్రీస్తు ప్రేమించిన ప్రేమతో ప్రేమించాలి.

వెంటనే పీటర్ ఐడా దగ్గరగా మోకరించి క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించాడు. త్రాగుబోతుగా ఉన్న పీటర్‌ను ఆలింగనం చేసికొని ఐడా "బాబూ

పీటర్, నీవు నా జీవితాన్ని కాపాడావు. నీవు చూపిన దయగల ప్రేమకై వందనాలు" అని తెలిపింది. ఐడా ఆ యిద్దరి వ్యక్తులపై చూపిన ప్రేమ కేవలము వట్టిమాటలు కాదుగానీ క్రియారూపంగా ప్రేమ చూపింది. యాకోబు పత్రికలో తెలిపిన సత్యమిదే.

"విశ్వాసము క్రియలులేనిదైతే అది ఒంటరిగా ఉండి మృతమైనదగును ప్రేమ సత్యమై ఉండి అనుభవంలోకి రావాలి" (యాకోబు 2:17). ఆ తర్వాత వారంలో జేన్ ఒక డజను అందమైన గులాబీలు తీసికొని "అమ్మా ఐడా, నన్ను దయతో క్షమించు. నిన్నునేను చంపాలని ప్రయత్నించాను. నీవు యేసును ప్రేమతో నాకోసం ప్రార్థించావు."

## ఐడా చూపిన ప్రేమ కల్వరి ప్రేమ ఆయన రక్తధారలో క్షమ ఉంది

ప్రతి వ్యక్తిని క్రీస్తు రక్తధాల ద్వారా చూడాలి. చాలామంది ఎదుటి వ్యక్తులలో లోపాలని చూస్తారుగానీ క్రీస్తు స్వరూపాన్ని చూడరు. నిరీక్షణ అనేది ఇతరులను చూచేచూపుకు రంగునిస్తుంది. కృప అనేది భూతద్దంవలె ఇతరులను చూచు ధన్యతనిస్తుంది. ఇతరులను చూచినపుడు వారిలో గతంలో ఉన్న చెడుగును అధిగమించి దానిని ఉపేక్షించి క్రొత్త కోణంలో ప్రేమతో చూచే కృపనిస్తుంది.ప్రతి ఇతర హృదయాన్ని రక్తంద్వారా చూడాలని దేవుని వాంఛ. దేవుని కన్నులగుండా మనము ఇతరులను చూడాలి. క్రీస్తు ప్రేమయై యున్నారు. కనికరము విడనాడకుండా దయతోనే ఉంటాడు.

నన్ను ప్రేమించి నా ఆజ్ఞలను గైకొనువారి విషయంలో వేయి తరముల వరకు కరుణించువాడనైయున్నాను (ద్వితీ 5:10). ప్రేమ అన్నిటిని తాళుకొనును, అన్నిటిని నమ్మును. అన్నిటిని నిరీక్షించును. అన్నిటిని ఓర్చును. క్రీస్తు రక్తంలో అధిక శక్తి ఉంది. క్షమ ఉంది, దయ ఉంది (1 కొరింథీ 13:7). ఆ లక్షణాలన్నీ మనలోకి రావాలి.

## ఇటీవల ఎదుర్కొన్న శోధన

ప్రతి వ్యతిరేకతను సరిచేయగలవాడు, ఆయన మహిమార్థమై మార్చగలవాడు యేసుక్రీస్తే. ఐడా సేవ చేస్తున్న బెంబా నుండి వారి స్వాస్థాన్ని సమస్తాన్ని



పెళ్ళగించాలని ఆశించి ప్రభుత్వం చాలా త్వరపెట్టారు. ఎన్ని వ్యతిరేకంగా మాట్లాడారు. చెడ్డమాటలని పలికారు. వార్తా పత్రికలో ప్రథమ పేజీలలో చాలా చెడు ప్రచార వార్తలు చాటారు. టెలివిజన్ ద్వారా ఐడా బృందము ప్రభుత్వ వ్యతిరేకులని చాటారు.

ఇవన్నీ ఈరీతిగా ఉన్నపుడు ఐడా ఆమె బృందము పూర్తిగా దేవునిపై ఆధారపడి నమ్మకంతో దేవుని వెంబడించి స్థిరులుగా ఉన్నారు. అవమానించబడి హింసించబడినపుడు దేవునిలో విజేతలమేనని ఐడా నమ్మింది. ఈ పరిస్థితులలో గీతాలు ఆలపిస్తు ఆరాధిస్తు దేవుని ఘనపరుస్తూ సాగిపోయారు. చివరకుదేవుని మహిమనిండే వరకు అది కొనసాగించారు. ఆ తర్వాత రోజు అదే ఆఫీసుకు ఐడా వెళ్ళింది. మరలా ప్రభుత్వోద్యోగులు బెదిరించి ఆసమయంలో పాస్టరుగారిని ఐడా పిలిపించింది. జాతీయ నాయకులను కూడా పిలువనంపిరి.

వారంతా ఉధృతంగా ప్రార్థించగా అన్యభాషలతో ప్రార్థన చేయగలిగారు. ఐడా "ఇక మనం వెళ్దాం" అని తెలిపింది. దేవుడు వెళ్ళమని చెప్పాడంది. జోష్ పాస్టరుగారు ప్రార్థన చేయుట ఆపలేదు. అంతా కలసి ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైతే వారిపై వ్యతిరేక ప్రచారం చేసారో వారిని కలసికోవాలని ఆశించారు.

ఐడా, పాస్టర్లు కలసి దేవుని ప్రసన్నత లభించువరకు ఎడతెగక ప్రార్థించాలని తీర్మానించుకున్నారు. 40 నిమిషాలు కనిపెట్టాక ఒక వ్యక్తి వచ్చి మాట్లాడడానికి సిద్ధపడ్డాడు. ఐడా తన అభిప్రాయాన్ని వారికి స్పష్టంగా చెప్పింది "అయ్యా మేము ప్రభుత్వానికి వ్యతిరేకులము కాము. ఆశీర్వాదకరంగా ఉన్నవారమే' అని తెలిపింది. అంతేకాదు, "నేను ఒక సామాన్య స్త్రీని, నా హృదయము ఎవరినీ గాయపర్చుటకు సిద్ధంగా లేదు. నేను సామాన్య ప్రజలు, దేవుని ప్రేమించేవారి మధ్య జీవిస్తున్నాను" అని ఐడా తెలిపింది. ఐడా ఈ దేశాన్ని ప్రేమించి దానికై మొజాంబిక్ కొరకు ప్రాణాన్ని అర్పించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపింది. ఐడా ప్రభువు ఆత్మతో నింపబడి పౌలు అధికారులతో ధైర్యంగా సాక్షమిచ్చిన రీతిగా నిర్భయంగా తన హృదయంలో మాటలన్నీ విన్న తర్వాత ఒక గంట నడిచాక ఆ ప్రభుత్వ అధికారి, "అమ్మా, నీ గూర్చి నా హృదయం కలవరంగా ఉంది. నా ప్రభుత్వం పట్ల నీకు ఏ అభిప్రాయముందో తెలిసింది. నేను మరొక వ్యాసాన్ని వ్రాసి

గతంలో దురభిప్రాయం పోగొట్టు ప్రయత్నంగా ప్రెసిడెంట్ గారితో మాట్లాడగలను. ఈ రోజు సుందరమైన దినము. అని మంచిగా మాట్లాడాడు.

దేవునికి ఐడా, ఆమె బృందము చేసిన ప్రార్థనల ఫలితంగా ఆయన మహిమార్థం సమస్తము తారుమారుచేసి ఐడాకు అనుకూలమగు జవాబిచ్చారు. ఆ తర్వాత ఒక సందర్భంలో క్రీస్తు రక్తంలో విమోచింపబడిన బాలబాలికలంతా ప్రెసిడెంట్‌గారి సమక్షంలో దేవుని మహిమార్థము సాంస్కృతిక కార్యక్రమంగా అందమైన నృత్యాన్ని అభినయం చేయగా అందరూ ఆనందించారు.

## పరలోకమందున్నరీతిగా భూలోకంలో జరుగుగాక

స్థానిక ప్రజలు మొజాంబిక్ వారంతా ప్రభువు ప్రేమతో నింపబడినవారై నందున, ఇంటికి తాళాలు అవసరంలేక పోవుట జైళ్ళు ఆస్పత్రులు ఖాళీ కావాలని ఐడా ప్రయత్నం. ఐరిష్ మిషనరీలు, ఐడా బృందాన్ని క్రీస్తు ప్రేమతో జరిగే అద్భుతాలను, జీవితంలో జరిగే మార్పులను గ్రహించి వీడియో తీయాలని ఉజ్జీవమునకు ఆరంభమునుండి అంతము వరకు రికార్డు చేయాలని వీడియో కంపెనీవారు రెండుసార్లు అనుమతిని కోరారు. ఎంతో కాలంగా దేవుని సేవ చేసిన ఐడా దృక్పథముతో దేవుని ప్రేమలో విమోచింపబడిన ప్రజలుగా దేవుని ప్రేమచే ప్రభావితం చేయబడి పాపము యొక్క ఉనికికి తావులేని స్థానం కావాలని ఆశించింది.

క్రీస్తు మరణం ద్వారా మనకేమి కావలెనో అది పొందుటకు అర్హత పొందాము. అందువలననే ఐడా గ్రామాలలోకి ప్రవేశించి చెవిటివారిని పిలువనంపించేది. విశ్వాసంతో ముందడుగు వేసేది. చెవిటి వారిపై చేతులుంచినపుడు వాళ్ళు స్వస్థత పొంది వినగలిగేవారు. ఐడా ప్రవేశించిన గ్రామాలలో స్వస్థత పొందిన రీతినిబట్టి అనేకులు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. దేవుని రాజ్యాన్నిగూర్చి, వాటి నియమాలను గూర్చి తెలిసికొనుట ఆరంభించారు. దేవుడు చేయగలడా? అనే ఆశ్చర్యం లేదుగాని నిశ్చయతను పొందారు.

“దేవుడా నాకు అద్భుతాలు చేయి” అని ఐడా ప్రాధేయపడేది కాదు. దేవుని కుమారులుగా, కుమార్తెలుగా నిశ్చయమైన విశ్వాసంతో సాగిపోయేది. క్రీస్తుతో పాలివారమని స్థిరంగా ఐడా నమ్మింది. క్రీస్తుకున్న హక్కులన్నీ



ఆయన అనుచరులుగా, స్నేహితులుగా అందరం పొందగలమని నమ్మింది. క్రీస్తులో ఎంతటి ఆధిక్యతలను అధిగమించినపుడు క్రీస్తుతో కూడా శ్రమలు పడుట ఆనందంగా ఎంచుకోవాలని ఐడా అభిప్రాయం క్రీస్తుకై శ్రమపడుటకు ఎంతమాత్రము భయపడ రాదనేది ఐడా నమ్మకము.

క్రీస్తు మనకై సమస్తం సిద్ధంచేసి ఉంచారు. “ఏ విధము చేతనైనను మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని, ఆయన మరణవిషయములో సమానానుభవముగలవాడినై, ఆయనను ఆయన పునరుత్థానబలము ఎరుగు నిమిత్తమును, ఆయన శ్రమలలో పాలివాడనగుట యెట్టిదో ఎరుగు నిమిత్తము సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను (ఫిలిప్పీ 3:10-11). ఐడా తన అనుచరులతో సహా జైలుపాలయినపుడు, దేవుడు ఎన్నడు విడనాడలేదు. దేవుడు సంపూర్ణంగా సంరక్షిస్తాడని పూర్తిగా నమ్మింది. ఐడా వస్తువులన్నీ దొంగిలింపబడినపుడు దేవుడే ఆయన కౌగిలిలో యిమిడియున్న భావం ఐడా భావంలో పోగొట్టుకున్న వస్తువులన్నీ దేవుడే తిరిగి అందించగలడని నమ్మింది. వ్యాధిబాధలు బాధించగా దేవుడే స్వస్థతనిస్తాడనియు, అన్ని సమయాలలో దేవుడు మంచి వాడని ఐడా దేవుని ఆశ్రయించింది.

## శ్రమకు తగిన ప్రతిఫలము పంటనందుకొనుట

ఐడా జీవితంలో హింసానుభవము పొందినను ఒక దేశాన్ని ప్రేమించుట కై దేవుడు ఎన్నుకున్నాడని గ్రహించింది. ఐడా దేవుని ముఖాన్ని చూచింది మొదలు ఆ దేశం దేవుని సమీపిస్తుందని ఐడా గ్రహించింది. కోత కోయుటకు పనివారిని సిద్ధపరిచినట్లు పనివారంతా యజమాని పిలుపువిని పని చేయుటకు సంసిద్ధులయ్యారు. మనము మన దేవుని మహిమను కనికరాన్ని, సౌందర్యాన్ని, ఆయన ప్రేమను చూడటానికి సంసిద్ధులమవ్వాలి. క్రీస్తు సన్నిధిని పేదవారి మధ్య, అనామకుల మధ్య చూడగలగాలి. 12 సంవత్సరాల క్రితము ఐడా ఆమె బృందము 4 సంఘాలు స్థాపించింది. ఎంతో అభివృద్ధి పథంలో సాగాయి 10 సంవత్సరాల తర్వాత గొప్ప శ్రమలు ఎదుర్కొంది. ఆ తర్వాత ఆఫ్రికా ప్రాంతమంతా ప్రేమజ్వాల రగిలింది. వేలాది సంఘాలు స్థాపించబడి ఉజ్జీవ జ్వాలలతో రమ్యంగా విరజిల్లు

దేవుని కృపయే. మనకేది కావాలో అదంతా దేవుని నుండి పొందగలము. అయితే ఉజ్జీవము రావాలంటే దేవుడే తన శక్తితో దానిని అందించే ఆధిపత్యం వహిస్తాడు.

ఎన్ని అవరోధాలున్నా హింసలు ఎదురైనా వెనుదిరిగి విశ్వాసహీనులగు ప్రసక్తే లేదు. పౌలు భావమే ఐడాలో నిలచి ఉంది. మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ ఎదుట ఇప్పటికాలపు శ్రమలు ఎన్నదగినవి కావు అని ఎంచుచున్నాను (రోమా 8:18).

## ఉజ్జీవపు పంట

"కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు. గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను" – మత్తయి 9:37–38

ఉజ్జీవానికి బ్లూప్రింట్ కోత విస్తారమేగానీ పనివారు కొద్దిమందిగా ఉన్నారు. గనుక తన కోతకు పంపువారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను. ఉజ్జీవానికి కావలసిన ఆవశ్యతలు ధన్యతలు కొండమీది ప్రసంగ సారాంశము. వరుడైన క్రీస్తును అంగీకరిస్తే, నశించి మరణిస్తున్న అనేక ప్రజలకు క్రీస్తుతో పాటు శరీరంలో భాగముగా ఉంటాము. ఆయనే మనకు మాదిరి ఆయనే మనకు పరిపూర్ణ వేదాంతసారము. క్రీస్తు గురించి మనము ధ్యానిస్తే అనుకరిస్తే మనలను చూచినపుడు క్రీస్తును చూచినట్లు వారంతా భావించగలరు.

దేవుడు తన కుమారుని మనలను రక్షించడానికి పంపినపుడు ఒక ప్రత్యేక పరిచర్య సేవను మనస్సులో ఉంచుకున్నారు. నేడు కోత విస్తారంగా పంటకు వచ్చింది. వీధులలో ఉన్న అందరినీ అనర్హులను అనామకులను పెండ్లి విందుకు క్రీస్తు ఆహ్వానిస్తున్నాడు. అంటరాని వారిని, దీనులను, హీనులను రమ్మని పిలుస్తున్నాడు. ప్రతి తరంలో క్రీస్తు ఆయనను ప్రేమించువారిని ఆహ్వానిస్తున్నారు. ఆయన నడిచిన త్రోవల్లో నడవడానికే పిలుస్తున్నాడు. క్రైస్తవ నడక ఎట్లు



ఉంటుందో నేర్పించుటకు క్రీస్తు పిలుస్తున్నాడు. ప్రతి వ్యక్తిలో క్రీస్తు స్వరూపం చూడగలుగుటయే ఉజ్జీవము. ఆయన మహిమ ఇతరులమధ్య అందించాలని, మనము ఉపేక్షించుకొని తగ్గింపులో క్రీస్తును, మనమన్ని దేశాలలో బహిరంగ పర్చి ఘనపరచుట మన విధి. ఈ రకంగా మనము దేవుని మహిమపర్చుట నేర్చుకోగల్గితే దుఃఖపడువారు, బాధితులు, హింసపడువారు భూలోకాన్ని నిజంగా స్వతంత్రించుకోగలరు. ధన్యతలు పండి పరిపక్వమై సిద్ధంగా ఉన్నాయి. క్రీస్తును గూర్చిన పూర్తి వర్ణన అవియే. ఆయన త్రోవల్లో నడుస్తూ ఆయనను పోలి జీవిస్తే నిజంగా ధన్యులము.

## ధ్యానము

క్రీస్తు దాహము తీర్చు పాత్రనే నేను. ఆ పాత్రను మలిచింది దేవుడే. క్రీస్తు మనపట్ల భావాలు ఈ రీతిగా తెలుపుతున్నారు. "ప్రియమైన కుమారుడా, కుమార్తె నీ గురించి సంపూర్ణంగా నాకు తెలుసు. నీ తలవెంట్రుకలు నా లెక్కలో ఉన్నాయి. ఎన్నో సంవత్సరాలుగా నిన్ను వెంబడించాను. నిన్ను ఎల్లపుడూ ప్రేమిస్తూనే ఉన్నాను. నీవు నన్ను వదలి తిరుగుచున్న సమయాల్లో కూడా నేను నీతో ఉన్నాను. నీ సమస్యలన్నీ నాకు తెలుసు నీ అవసరాలు, నీ బెంగలు విచారాలన్నీ నాకు తెలుసు. నీ పాపములన్నీ నాకు తెలుసు. మరలా చెప్పుచున్నాను నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నీవు యేమి చేసావు, ఏమి చెయ్యలేదని కాదు, నిన్ను షరతులు లేనిరీతిగా ప్రేమిస్తున్నాను. నీ కొరకే నిన్ను ప్రేమిస్తున్నాను. దేవుడే నిన్ను తన సుందర స్వరూపంలో గాంభీర్యతలో నిన్ను నిన్నుగా రూపొందించాడు.

దేవుడిచ్చిన గంభీర వ్యక్తిత్వాన్ని నీవు చాలాసార్లు మర్చిపోతున్నావు. పాపం ద్వారా నీ స్వరూపం మారింది. నేను నిన్నుగా నేను ప్రేమిస్తున్నాను. తిరిగి నీ చెంతకు నిన్ను చేర్చుకొనుటకు మరలా నేను నా రక్తమును కార్చవలసి వచ్చింది. నన్ను నీవు విశ్వాసంతో అడిగితే నీ అన్ని అవసరతల కొరకు నా కృప

నిన్ను స్పందిస్తుంది. నేను నిన్ను పాపం నుండి విడిపించగల శక్తిని నేనిస్తాను. వినాశపరిచే విపరీత పరిస్థితులను జయించు బలాన్నిచ్చి విజేతగా నిన్ను నిలుపగలను. నిన్ను ఆశ్రయించాలని నా ఆకాంక్ష.

నీ హృదయంలో ఏముందో నాకు తెలుసు. నీ ఒంటరితనము, నీ గాయాలు నాకు తెలుసు. నిన్ను లోకం నిరాకరించిన రీతి, నీ పట్ల తీర్పులు, నిన్ను యితరులు హీనపరిచిన పద్ధతులన్నీ నాకు తెలుసు. అవన్నీ నీ ముందే భరించాను. ఇవన్నీ నీ కొరకే మోస్తున్నాను. నా శక్తిని నా విజయాన్ని నీవు ఇతరులతో పంచుకోవాలి. నీవు ప్రేమకై తపిస్తున్నావని నాకు తెలుసు. నా ప్రేమను ఇతరుల ప్రేమను ఎంతగా ఆశిస్తున్నావో గ్రహించగలను. చాలాసార్లు లోకాశలతో, తపనతో ఎండమావుల వైపు తిరిగి సరియైన ప్రేమ పొందలేక ఖాళీ హృదయంలో బాధతో ఒంటరిగా మిగిలిపోయావని నాకు తెలుసు.

నీవు ప్రేమకై తపిస్తున్నావా? యోహాను 7:31 "దప్పిగొన్నవారలారా ఆయన యొద్దకు రండి" ఇదే ప్రేమగలదేవుని ఆహ్వానం. దేవుడే నిన్ను తృప్తి పరచి నింపుతానన్నాడు. నీవు నిలిచి యుండాలంటే దేవునికొరకు తృష్ణతో ఉన్నావా? నీవు మంచి జీవితంజీవించాలని నేను సిలువ శ్రమలన్నీ భరించి నీకొరకై మరణించాను. నీ కొరకై నేను దప్పిగొనుచున్నాను. అదొక్కటే నా ప్రేమను నీతో పంచుకొను అకాశము. నీ కొరకు ప్రేమ అనే దప్పిక కలిగి ఉండి నీతో ప్రేమించబడాలనే దప్పికతో ఉన్నాను. దీనివలన నీవు ఎంతో విలువైన వ్యక్తిగా నాకున్నావు.

నేను నీ హృదయాన్ని స్పందించి నీ గాయాలన్నీ బాగుచేస్తాను. నీవు ఈ లోకంలో చాలా ప్రాముఖ్యతలేని వ్యక్తిగా ఉండవచ్చు అది నాకు అంత ముఖ్యం కాదు గానీ నేను నీ కొరకు దప్పిక కలిగియున్నాను. నాకు దగ్గరగా రా... నీ జీవితాన్ని నాకిమ్ము. నేను నీకు స్పష్టంగా తెలియజేయునదేమనగా నీవు నాకు చాలా ప్రాముఖ్యమైన వ్యక్తివి. నా హృదయంలో చాలా ప్రాముఖ్య స్థానం నీ కొరకు ఉంది. నీవెంతదూరమైనా నీవు వెళ్ళవచ్చునుగానీ, నీవు ఎన్నిసార్లు నన్ను మర్చిపోయావో గ్రహించు. ఎన్ని సిలువలు నీవు భరించావో తెలియదుగానీ ఒకటి మాత్రం ఎల్లప్పుడు గుర్తుంచుకో, నేను నీకొరకు తపిస్తున్నాను.



నీ ప్రేమను కోరుకుంటున్నాను ప్రతిక్షణము నేను నిన్ను వెదకుచున్నాను. నీ హృదయ ద్వారం వద్ద నిలిచి తట్టుచున్నాను. నీకిది నమ్ముటకు సాధ్యముగా నున్నదా? నా హృదయం నీ కొరకు గాయమయింది. అదిచూడు నా సిలువ నీకింకా అర్థం కాలేదా? "నేను నీ కొరకు దప్పిగొనుచున్నాను" నేను ప్రేమకై కనిపెట్టుచున్నాను, నాకెవరూ దొరకలేదు" నీ జీవితమంతటిలో నన్ను ప్రేమిస్తావని ఎదురుచుస్తున్నాను. సంతోషం లభించాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నావని తెలుసు.

నీ హృదయాన్ని నాకోసం ఇవ్వడానికి ఎందుకివ్వలేవు? నా నోటితో నా హృదయంతో ఆత్మీయ స్వరంతో చెప్పేదేమనగా నీ కొరకు నీవేమి చేసినను నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నీ బాధలో నీ పాపంలో నీవు నా దగ్గరకురా. నీ శ్రమల్లో నీ అవసరాల్లో నా ప్రేమకై తపించు. నీ హృదయంతో నాకు దగ్గరగా రా... నీ హృదయాన్ని మెల్లగా తట్టుచున్నాను. నీ హృదయము తలుపులని తీయి. నన్ను చేర్చుకో నీతో సహవాసం చేయాలని ఎంతగానో ఆశిస్తున్నాను.

# ముగింపు

"క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమి మీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను"

– ఫిలిప్పీ 2:5–11

ఆయన తగ్గించుకొని సిలువ మరణాన్ని పొందారు. ప్రతి నాలుక క్రీస్తే దేవుడని ఒప్పుకోవాలి. ఐడా జీవితంలో ఒకసారి దర్శనంలో ఒక తెల్లని వెలుగు ఆవరించింది. అది ఆమెకు 16 సంవత్సరంలో స్పష్టమైన స్వరంతో దేవుడు సూటిగా మాట్లాడాడు "నీవు నాకు వివాహితవు" అని చెప్పి నూనె ఆమె చేతిపై ప్రవహించుట చూచింది. క్రీస్తు సున్నితంగా ఎడమచేయి ఉంగరపు వ్రేలిని ముద్దాడాడు.

"అమ్మా ఐడా, నీవు ఒక స్వచ్ఛంద సేవకురాలివి. నా సేవ చేస్తావు. ఆఫ్రికా, ఆసియా, ఇంగ్లాండు ప్రాంతాలకు నిన్ను సేవ చేయుటకై పిలిచాను." ఈ భారమైన అనుభవం పూర్తయిన వెంటనే ఒంటరిగా మిగిలింది నా చేతులు రెండు అప్రయత్నంగా పైకి లేచి స్తుతిస్తూ, ఆరాధిస్తూ నిలిచిపోగా, కదలని శిల్పంవలె మూడు గంటలు అదే స్థితిలో కాలం గడిపింది. ఐడా జీవితాన్ని సంపూర్ణంగా పేదవారికి ఇవ్వాలని క్రీస్తు కోరాడు.

ఐడా తన జీవితాన్ని క్రీస్తుకు అతి సన్నిహితంగా గడపాలని క్రీస్తు కోరాడు. అసమాన ఆనందాభిషేకంలో ఉత్తేజితురాలైంది. ఆ మరుసటి దినం నుండి వీధులలో ప్రసంగించుటకు ఆరంభించింది. ఇండియాలో ఆమెరికా ఫీల్డ్ సర్వీసు విద్యార్థిగా కొంత కాలం గడిపింది. అప్పటినుండి ప్రతిదేశానికి క్రీస్తు అనుచరిగా ప్రతీ ప్రాంతాల్లో సువార్త చాటించే మిషనెరీగా నిలచింది. క్రీస్తు కూడా దేవుని సేవకై పంపబడినవాడే. దేవుడే పరలోక వైభవాన్ని వదలి ప్రేమతో ఈ లోకానికి మార్గదర్శిగా నిలిచాడు.

## ప్రేమ బందీలు

క్రీస్తు వలె మనకు కూడా ఒకే గమ్యము, ఒకే లక్ష్యముండాలి. అదే ప్రేమించుట. మన సేవాదృక్పథము తపన కనికరంతో కూడిన సేవ. మనము దేవుని ప్రేమించాలి. ఇరుగు పొరుగువారిని ప్రేమించాలి. క్రీస్తు ఈ లోకానికి విచ్చేసి ప్రేమ నిండిన జీవితాన్ని జీవిస్తూ కుష్టురోగులను కౌగలించుకొని మరణము చేరు వ్యక్తులను చేరి ఆదరించి బ్రతికించిన గొప్ప ప్రేమామయి. వ్యభిచారిగా ఉన్న సమరయ స్త్రీతో సంప్రదించి ప్రేమను చుపారు.



మత్తయి కాపరి లేని గొర్రెలుగానున్న వారిపట్ల జాలి కనపర్చాడు. కోత విస్తారము. పనివారు కొద్దిమందియే. ఐడాకు ప్రయాసతో కూడిన ప్రేమగల పరిచర్య ఇది. కనికరము తపనతో కూడినది కానిచో నశిస్తుంది. క్రీస్తు మనతో జీవించే మంచి మాదిరిగల విశ్వాసి. ప్రేమయై భూమిపై నడిచింది. మన కనుదృష్టి అంతా ఆయనవైపే. క్రీస్తు కొండపై ప్రసంగం చేయుటకు ముందుగా ఏం చేసారు? క్రీస్తు రోగులను బాగుచేయుట బాధలో ఉన్నవారిని, దయ్యాలు పట్టినవారిని బాగుచేసి సువార్తను బోధించారు.

## ప్రేమించడం నేర్చుకో

పరలోకం వెళ్ళాక మనలను దేవుడు ఒక ప్రశ్నతో పరామర్శిస్తారట, "నీవు ప్రేమించుట నేర్చుకున్నావా?" మదర్ థెరిస్సా భావంలో "ప్రేమ ఇతరులుతో పంచుకోలేకపోతే అది వ్యర్థము. ప్రేమ క్రియారూపంగా చూపించాలి. ప్రతి ఫలం కోరకుండా ప్రేమించాలి. ప్రేమకోసం ఏదో ఒకటి చేయాలి. ఏదో పొందాలని ఆశించరాదు. క్రియారూపంలో చూపిన ప్రేమలో కృప దాగి ఉంది. గొప్ప కార్యాలు చేయడానికే మనము సృజింపబడ్డాము. ప్రేమించడానికి ప్రేమించబడుట కే పిలువబడ్డాము. ప్రేమ ప్రేమయై యున్నది. షరతులు లేని ప్రేమ, ప్రతిఫలం కోరని ప్రేమ స్వచ్ఛమైనది. చిన్న చిన్న పనులు గొప్ప ప్రేమతో చేసే అత్యానందం, దివ్యశాంతి సంప్రాప్తమగుతుంది. ప్రేమించితే తప్పక ఏదైనా ఇవ్వాలి, ఇవ్వడం అంటే ఖచ్చితంగా స్వార్థం లేకుండా ప్రేమతో జీవించుట. అవసరములో ఉన్నవారికి ప్రేమ ఇవ్వడం అవసరము ప్రేమకు అవధులు లేవు. దేవుడెన్నడూ పేదవారు మంచివారని, దయ గలవారని కృతజ్ఞత గలవారని చెప్పలేదు. అయితే మనము మాత్రము ప్రేమించాలని చెప్పారు.

## సువార్త యొక్క నిరాడంబరత

ప్రేమించడానికి ఏమీ ఖర్చుపెట్టనవసరతలేదు. క్రీస్తు హృదయ స్పందన ఆయనను వెంబడించడం భూదిగంతములవరకు ఆయన కొరకు సాక్షులుగా ఉంటూ మరణ పర్యంతము ఆయనను సేవించాలి. ఏమీ ఎవరికీ ఇవ్వలేనపుడు దూర ప్రాంతాలు భూదిగంతాలు తిరుగుట ఎందుకు? ప్రతి సంస్కృతిని

స్వస్థపర్చే ఒకే ఒక పెన్నిధి, సొమ్ము ఒక్కటే అదే ఎడతెగక ప్రేమించడం. పగిలిన హృదయాలు కలిగి మరణావస్థలోనున్న వారితో క్రీస్తువలె మాట్లాడాలి, క్రీస్తువలె నడవాలి. క్రీస్తువలె జీవించాలి. సేవచేయుట అనగా సేవకునివలె లోబడియుండి ప్రేమ చూపుట మన పరిచర్య క్రీస్తు సువాసనయై యుండాలి. యేసు సౌందర్యం మనలో ఉండాలి. యేసు క్రీస్తు అభిషేకముతో నింపబడాలి.

## ప్రేమించడం నేర్చుకొనుట

"మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమైయుండ వలెనని వారికొరకు మాత్రము నేను ప్రార్థించుట లేదు వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచువారందరును ఏకమైయుండవలెనని వారికొరకును ప్రార్థించుచున్నాను. మనము ఏకమై యున్నలాగున, వారును ఏకమైయుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికి ఇచ్చితిని. తండ్రీ, నేనెక్కడ ఉందునో అక్కడ నీవు నాకు అనుగ్రహించిన వారును నాతోకూడ ఉండవలెననియు, నీవు నాకు అనుగ్రహించిన నా మహిమను వారు చూడవలెననియు కోరుచున్నాను. జగత్తు పునాది వేయబడకమునుపే నీవు నన్ను ప్రేమించితివి" – యోహాను 17:20–24

సర్వసృష్టికి ముందే దేవుడు తన కుమారుని ప్రేమించాడు. అట్టి ప్రేమ మనమంతా కలిగి ఉండాలని దేవుని వాంఛ లోతైన అనుభవంతో ఉండి సత్సంబంధాలు కలిగియుండాలి. దేవునితో లోతైన సత్సంబంధాలను, ఐక్యతను కలిగి ఉండాలి. క్రీస్తుతో ఐక్యత, సత్సంబంధము ఇదియే క్రైస్తవ్యము. మనకున్నదంతా వదులుకొని దేవునికున్నదంతా అందుకోవాలి.

## దేవునితో ఐక్యత కొరకు ప్రయాసపడాలి

ప్రప్రథమంగా నీ పిలుపు దేవునితో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండాలి. "దేవునితో ప్రేమ కలిగి ఉండకపోతే వదలిపెట్టు" అని ఐడా తెలుపుతుంది.



ఎందుకనగా మనము దేవుని ప్రేమను కనుగొని ఇతరులకు అందించే వరకు సరిచేసికోవాలి. క్రీస్తులో ప్రేమబంధాన్ని కలిగి ఉంటే, నీవు ఆయన కొరకు ప్రకాశిస్తావు. ఎంత ఖాళీలేని జీవితమున్ననూ దేవుని ప్రేమించడానికి సమయము తీసుకోవాలి. మన ప్రథమ ఉత్సాహానందం కేవలము దేవునితో ఐక్యత కలిగి ఉండడమే.

సేవ అనగా దేవుని పాదాలపై నిలిచి సిలువ చెంత చెప్పు మాట ఒకటే. "పరిశుద్ధాత్మతో పూర్తిగా నన్ను నింపండి." దేవుడేమైయున్నాడో అది వెలుగుగా ప్రకాశించాలి. నీ హృదయంలో నిండు ఆనందం నిలవాలి. దేవుని ప్రేమించు, పొరుగువారిని ప్రేమించు ఇదే ఐడా సేవా నినాదం! క్రీస్తు చనిపోయారు ఎందుకనగా పూర్ణ హృదయంతో, పూర్ణ ఆత్మతో, పూర్ణమనసుతో ఆయనను ప్రేమించి ఇతరులను ప్రేమించాలనే దేవుని గమ్యమేమి? ప్రపంచంలో ప్రతి వ్యక్తి క్రీస్తును తెలుసుకోవాలనియే. దేవుని గృహమంతా ఆయన కుమారులు, కుమార్తెలతో నిండిపోవాలి.

పరలోకం అందుకే చాలా విశాలమైనది. ఒక్కరైనా అనాధలుగా మిగలకుండా అందరూ పరలోకం చేరాలి. అదే దేవుని ఆశ.

## ఇతరులకొరకు ఆలోచించాలి, దేవుని ప్రేమించాలి

"కావున క్రీస్తునందు ఏ హెచ్చరికయైనను, ప్రేమ వలన ఆదరణ యైనను, ఆత్మయందు ఏ సహవాసమైనను, ఏ దయారసమైనను, వాత్సల్యమైనను ఉన్నయెడల మీరు ఏకమనస్కులగునట్లుగా ఏకప్రేమ కలిగి, యేకభావము గలవారుగా ఉండి, ఒక్కదానియందే మనస్సుంచుచు నా సంతోషమును సంపూర్ణము చేయుడి. కక్షచేతనైనను వృధాతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సు గలవారై యొకనినొకడు తనకంటే యోగ్యుడని యెంచుచు మీలో ప్రతివాడును తన సొంతకార్యములను మాత్రమేకాక యితరుల కార్యములను కూడ చూడవలెను. క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి" – ఫిలిప్పి 2:1–5

దేవుని సేవకులనేకులు ఐడా వంటి వారు అన్ని సంపదలు సుఖాలు

వదులుకొని విదేశాల్లో శ్రమలు పొంది సేవ చేస్తున్నారు. వధించబడిన గొర్రెల కొరకై దేవుని వెంబడిస్తున్నాము. దేవుని వెంబడిస్తునందున మాకు అవసరాలకు మించి అన్నీ పొందుకోగలుగుతున్నాము.

సేవ అనగా ఎక్కడున్నాము, ఏమి చేస్తున్నాము అని కాదు, దేవుడెక్కడున్నాడు? అని అర్ధము. ఆయన ప్రేమకు అవధులు లేవు క్రీస్తు గొప్ప బహుమతియైయున్నారు. మనలో నుండి దేవుడు పనిచేయాలి. దేవుని హృదయ స్పందన వినాలి. యోహాను వలె క్రీస్తు రొమ్ముపై ఆనుకొని ఆయన హృదయంలో ఏముందో గ్రహించి ఆ ప్రకారము నడుచుకోవాలి. ఏ దేశమేగినా క్రీస్తునుబట్టి క్రొత్తదనం లేదు. కొరియా వెళ్ళగా ఐడా వారిని ప్రేమించి ఆనందించింది. బ్రెజిల్, యు.ఎస్.ఎ. ఎక్కడైన క్రీస్తులో ఆనందమే. అన్నిటికి మించి దేవుడు ఐడాను పంపిన మొజాంబిక్ ప్రాంతము అతి ప్రేమపాత్రమైనది. క్రీస్తు ఎదురుగా ఉండి ఆలింగనం చేసికున్న అనుభవమే. ఐడా ఏ ప్రాంతంలో ఉన్నా ఆనందకరం. ఎక్కడికి వెళ్ళినా తనలో క్రీస్తు ఉంటాడు.

## నీతి, శాంతి పరిశుద్ధాత్మలో ఆనందం

దైవసేవకులు అమితానందభరితులుగా దేవుని సేవలో విలీనం కావాలి. శ్రమలో పోటీ పడుటకాదు. క్రీస్తు కొరకు సమస్తాన్ని నష్టంగా ఎంచుకుంటున్నాను (ఫిలిప్పి 3:4,7). ఐడా జీవితంలో ఐదుసార్లు కొట్టబడింది. జైలుపాలయింది, ఆమెపై అబద్ద సాక్ష్యం చెప్పారు. చంపుతామని ఎన్నోసార్లు బెదిరించారు. బాధ అంటే ఏమిటో ఐడాకు తెలుసు.

ఇవన్నీ దేవునికి సంతోషాన్ని కలిగించవు. అవసరమైనపుడు శ్రమపడుట అవసరము. విధేయత అవసరము, సంపూర్ణ సమర్పణ అవసరము. పరిస్థితులెట్లున్నాసరే దేవుని హత్తుకొనుటయే ప్రాముఖ్యము.

పౌలువలె ఐడా సేవలో ప్రతి విషయంలో ఆనందించుట నేర్చుకొన్నది. ఆనందమనేది అంటువ్యాధి వంటిది. మనలో అట్టి ఆనందము లేకపోతే ఇతరులకు ఇవ్వలేము. చాలాసార్లు ఐడా జీవితంలో బాధ నిరుత్సాహాలు ఎదుర్కొంది. చాలాసార్లు విచారం లేక అలసట చెందేది. సన్యాసులవలె ఏదో ఒక గుహచేరి



ఒంటరిగా జీవించాలని తలంచేది. దేవుడెప్పుడూ ఆశ్చర్యకరుడే. మారుతున్న లోకంలో మనుష్యులు విభిన్నంగా ఉంటారు. దేవుని కృప, మంచితనము గూర్చి ఆలోచిస్తే ఆ ఆనందం తప్పక తిరిగి లభిస్తుంది.

## ఆగని ప్రేమ

ధన్యతలు ఆధారంగా క్రీస్తు బోధలలో శ్రమల్లో బాధల్లో ధన్యతలున్నాయని తెలుస్తుంది. చివరకు మనము తప్పక ఆశీర్వదించబడతాము. పరిశుద్ధాత్మ తీవ్రంగా సేవ అంటు వ్యాధిలా వ్యాపించి అనేకులను పరలోక వారసులను చేస్తుంది. 2005 అక్టోబరులో ఐడా మరణావస్థలో ఆస్పత్రిలో చేరింది. అది వింతైన జబ్బు, శరీరాన్ని తినివేసే వ్యాధి ఐడా తేటగా తెలిపింది. ఈ భయంకర వ్యాధితో చనిపోవుట దేవుని చిత్తము కాదుగానీ ఒక హతసాక్షిగా చనిపోవుట నాకు శ్రేష్టమైన కోరిక అనేది. దేవుని కొరకు చనిపోవుటకన్నా క్రీస్తు కొరకు జీవించుట చాలా క్లిష్టపరిస్థితి.

ఏమీ కష్టం లేకుండా చనిపోవుటకన్నా, దేవుని కోసం కష్టము లేకుండా సంతోషంగా బ్రతకాలని ఉందని ఐడా తెలిపింది. "దేవుడేమైయున్నాడో దానికొరకై నాకున్న సమస్తాన్ని ఇవ్వడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాను." దేవుని ప్రేమించుటలో ఎంత బాధలున్నా బ్రతకాలి. నీకు నిజంగా ప్రేమ వుంటే సువార్త కొరకు శ్రమపడుటలో ఆనందం ఉంటుంది. ఇదంతా ఐడా తరుచుగా తెలిపేది. ఎంత హృదయ వేదన ఎక్కువైతే అంత సన్నిహితంగా దేవుని హృదయానికి హత్తుకోవాలి. క్రీస్తును ముఖాముఖిగా కలిసికోవాలి. అట్టి ప్రేమ నిన్ను తొందరచేస్తుంది. ఐడా అభిప్రాయంలో ధన్యతలన్నీ సత్యాలే. దేవుడు ఎట్టి కఠినమైన సమస్యలకన్నా స్తుతిపాత్రుడు. చివరకు మనము ఆశీర్వదించబడతాము. ఎన్నో శ్రమలు ఎదుర్కొన్నప్పుడు ఐడా ఒక్కొక్కసారి పిచ్చి ఆస్పత్రి పాలయ్యేదాన్నే. కాని దేవుని ప్రేమవల్ల నేను బాగున్నాను. సంతోషంగా ఉన్నానని తెలిపేది. శ్రమ సంభవించే వేళల్లో క్రీస్తు ప్రేమగల కళ్ళలోకి ఐడా చూచినపుడు ఆ ప్రేమ జ్వాలలో ఐడాకు చాలిన దేవుడి ప్రసన్నత కనిపించి తృప్తి పొందేది.

# శ్రమ ఆనందం నిండిన గిన్నె నిండిపోర్లుట

అది 2007 సంవత్సరం. ధన్యతలు గూర్చిన ధనాత్మక భావాలు దరికి చేరినట్లు ఐడా భావిస్తూ అవి శ్రమ ఆనందం నిండిన గిన్నెను ఆస్వాదించానని తెలిపింది. ఆమె సేవ చేసిన ప్రాంతమైన మొజాంబిక్ తరచుగా వరదలు, పెను భీభత్సాన్ని కలిగించే తుఫానులు, సునామీల ప్రభావంతో గొప్ప అలల తాకిడిచే ఆ ప్రాంత ప్రజలు, పెంబా డెల్గాడో ప్రాంతాలు కలరాతో తరుచుగా పీడించబడేవారు. అనేక మంది మరణించేవారు. ఇళ్ళన్నీ నేలమట్టమయ్యేవి. గతంలో ఎన్నడూ అంతఘోర విపత్తు సంభవించలేదు. దేవుడే ఆశీర్వదించి ఆదరించారు. ఐడా ఆ శిధిలాలపై నిలిచి సర్వం కోల్పోయిన స్త్రీలను ఆలింగనం చేసికొని ఆ బాధాపూరిత శ్రమానుభవమైన దుఃఖపూరిత గిన్నెను అందుకుంది.

మార్సిలీనా, ఎడ్వర్డో, కార్వల్‌హో లను ఆలింగంచేయు అనుభవం విషాదన్ని మ్రింగడమే. ఐడా ఆ తర్వాత కైయా ప్రాంతాన్ని దర్శించగా అవన్నీ తుఫాను తర్వాత నిర్మానుష్యప్రాంతాలే. ఆ ప్రభుత్వాధికారితో సూటిగా సంప్రదించింది, శ్రమలో ఉన్నవారి బాధలలో పాల్గొనుట దుఃఖానుభవ గిన్నెలోనిది త్రాగుట యే. ఈ అనుభవాలన్నిటిని బట్టి ఊహించలేనంత రీతిగా ఐడా ఆమె బృందము ఆశీర్వదించబడ్డారని తెలిపింది. దేవుని కృపతో అనేక మందికి ఆశ్రయమిచ్చు ధన్యత ఐడా పొందింది. గొప్ప సేవాకార్యక్రమాలకు ద్వారం తెలువబడింది. ఆనందంతో నిండిన గిన్నెలోనిది త్రాగు అనుభవమేమనగా మొజాంబిక్ ఆత్మీయ బిడ్డ నర్‌బెర్టో, బ్రెజిలియన్‌కు చెందిన హిర్‌బర్టో ఈ కార్యక్రమాలన్నీ దగ్గరుండి. సమర్థవంతంగా నిర్వహించారు. సంతోషం నిండిన గిన్నెతో నీరు త్రాగు మరొక అనుభవమేమనగా, అసహాయులైన నిరాదరణ నొందినవారికి రాజైన క్రీస్తును కలుసుకొనునట్లు సువార్త బోధించుట. సమస్తం కోల్పోయినవారైనను వారి జీవితాలు రక్షింపబడినందుకు ఎంతగానో ఆనందించారు. ఒక్కొక్కసారి మెస్సిల్స్ ధాటికి, గనులు ప్రేలుడు తాకిడికి బలి కావలసిన దేవుని ప్రజలు రక్షింపబడి దేవునికి స్తుతిగానాలు చేస్తూ దేవుని ఘనపర్చి ఆరాధించు రీతినిబట్టి పరలోకం దిగివచ్చిన అనుభూతి ఐడా వర్ణించింది.



అంత భీతి కలిగించు భీభత్స పరిస్థితులలో దేవుని ఘనపర్చి ఆరాధించు వైనం గమనించిన పాస్టరు జోస్‌గారు విపత్తునెదుర్కున్న వారి మధ్య దేవుని ఆరాధించు అనుభవం అపురూపమైనదని సాక్షమిచ్చారు. ఆ ప్రాంతాలను దర్శించిన వివిధ దేశాల మిషనరీ సేవకులు అభాగ్యులకు అండగా నిలుచుటకు దేవుని పేర వారి జీవితాలు వెచ్చించి ప్రభువు మహిమార్థం సేవలు చేసారు. వారంతా ఆనందము నిండిన అనుభవాలు అనే గిన్నెలోనిది ఆస్వాదించినవారే. ఇళ్ళు లేనివారే ప్రాణాలు మాత్రం దక్కినవారికి ఐడావారి సేవా సంస్థల బిల్డింగులో ఆశ్రయ మిచ్చినపుడు కన్నీళ్ళన్నీ ఆనందబాష్పాలుగా మారాయి.

## మన ఆశ్రయ స్థానం

"క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది ఏలాగనగా అందరి కొరకు ఒకడు మృతిపొందెను గనుక అందరును మృతిపొందిరనియు, జీవించువారికమీదట తమకొరకు కాక తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచినవానికొరకే జీవించుటకు ఆయన అందరి కొరకు మృతి పొందెననియు నిశ్చయించుకొనుచున్నాము"

– 2

కొరింథీ 5:14–15

దేవుని ప్రేమ మనలను బలవంతం చేయగా ధన్యతల జీవితానుభవాలన్నీ గ్రహించి ధన్యులమయ్యామని ఐడా తెల్పింది. గొప్ప దేవుడు ఉన్నతాసీనుడైన ప్రభువు భద్రతతో ఆశ్రయ స్థానంలో ఐడా ఆమె బృందం నిలిచియున్నామని చెప్ప శక్యమైన ఆనందంతో దేవుని స్తుతించి ఘనపరిచింది. ఆయన రెక్కల క్రింద వారికి ఆశ్రయం దొరికింది. ఆయన ప్రేమనే రెక్కల నీడలో నెమ్మది, శాంతి లభిస్తుంది. సంపూర్ణ సుఖముంది. కొండమీద ప్రసంగాన్ని ఎన్నుకొని ప్రతి పరిస్థితిలో దైవరాజ్యమును స్థాపించాలి. సమాధానపరచువారిగా ఉండుటకు కోరుకోవాలి. తిరిగి ప్రతిచర్య చేయాలంటే ప్రేమతో, క్షమతో మెలగాలి. దేవుడెన్నటికీ మంచివాడని, తండ్రిగా ఎట్లు సంరక్షిస్తాడో గ్రహించాలి.

దేవుని రాజ్యం భూమిపై జరుగునట్లు క్రొత్త విధమైన నీతి,శాంతి నెలకొల్ప

బడాలని ఆకాంక్షించాలి. మనదేశాలపై శ్రమ కలిగినప్పుడు మన కండ్లు తెరువబడి బాధను చవిచూస్తున్నాము. అట్లే మన చెవి తెరువబడి అభాగ్యుల ఆక్రందనను వినగలుతున్నాము. అదే బాధితుల గిన్నెలోనిది త్రాగుట. మన హృదయాలన్నీ దేవుని కొరకు తెరిచియుంచాము. ఆయనే మన నివాస స్థలము. మనలను ప్రేమిస్తున్నాడు, సంరక్షిస్తున్నాడు. ఆయన తన దూతలకాజ్ఞాపించి మన చుట్టూ ఆదరించి చేయిపట్టి సన్మార్గంలోనికి నడిపిస్తున్నాడు.

ఆయనను పూర్తిగా ప్రేమిస్తూ ఆయన సేవకై అంకితమయ్యాము. ఈ ఆనందము నిండక కప్పులో త్రాగు అనుభవం. సర్వలోకంలో అన్నిదేశాల ప్రజలకు చాలినంత సంతోషం మిగిలిఉంది. ప్రతి రక్తపుచుక్క నేను నిన్ను ప్రేమిస్తున్నాను, రక్తపు ధారలో స్వస్థత ఉందని తెలుపుతున్నాడు. ఊహించనిరీతిగా ఆయన ఆశీర్వదిస్తున్నాడు. ఈ లోకాన్ని తలక్రిందులు చేయగల గొప్పశక్తి దేవుడు ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నాడు. నిజంగా ఆయన ప్రేమ మనలను బలవంతం చేస్తుంది. దేవుని రాజ్యము యుగయుగములకు వచ్చుగాక హల్లెలూయా, ఆమెన్.

దేవుని ప్రేమ నన్ను బలవంత పెట్టుచున్నది అనే ఈ పుస్తకం యేసు చూస్తూ జీవిస్తున్న ప్రజల జీవిత పత్రికలు. చదవండి, కన్నీరు కార్చండి. మీ హృదయాలను మార్పు చెందనివ్వండి.

– జేమ్స్, మైఖేల్, కంపాషన్ యాక్ట్ మినిస్ట్రీస్.

పరిశుద్ధాత్ముడు చేసే మీ "హృదయ పరిశీలన"కు సిద్ధంకండి.

– రాండి క్లార్క్, వ్యవస్థాపక అధ్యక్షులు, గ్లోబల్ అవేకనింగ్ మినిస్ట్రీస్.

ప్రతి విషయానికి దేవునిపై ఆధారపడటమంటే ఏమిటి?

దేవుని ప్రేమ నన్ను బలవంత పెట్టుచున్నది అనే ఈ పుస్తకంలో ధన్యతల ప్రసంగానికొక నూతన ధృక్కోణంలో రచయిత్రి హైడి బేకర్ వివరించారు.

యుద్ధంతో చితికిపోయి, దారిద్ర్యంలో మగ్గుతున్న మొజాంబిక్ దేశంలో హైడి బేకర్ తన భర్త ఆద్భుతంగా పోషించే దేవుని ప్రేమకు చావు బ్రతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న ప్రజలు మార్పుచెందడాన్ని చూచిన ప్రత్యక్ష సాక్షులు. వారి అనుభావాలను చదివి భువిపై దేవుని కార్యాలను అనుభవించండి.

– నిజమైన ప్రేమను అనుభవించాలనే తాపత్రయ పడుతున్న వారికోసం

– ధన్యతల్లో దాగివున్న సత్యాలను గ్రహించాలనే ఆశగల వారికోసం

– జీవితకాలమంతా యేసును వెంబడించడం ఎలాగో తెలుసుకోవాలనుకునే వారికోసం

హైడి బేకర్ తన భర్త రోలాండ్‌తో కలసి ఐరిస్ మినిస్ట్రీస్‌ను స్థాపించారు. ఇండోనేషియా, హాంకాంగ్ దేశాల్లోను లండన్ నగరంలోను మిషనెరీలు పనిచేసి, ప్రస్తుతం దేవుని పిలుపు మేరకు 1995 నుండి మొజాంబిక్ దేశంలో పని చేస్తున్నారు.